



# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ : విశాఖపట్నం - పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర - సంపుటి : 1 - సంచిక : 180 - బుధవారం - 25 ఫిబ్రవరి 2026 - ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు - పేజీలు : 24 - వెల రూ. 7/-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


## ప్రధాని మోదీ కేబినెట్...
## సంచలన నిర్ణయం..!!

**కేరళ పేరును "కేరళం"గా మారుస్తూ ఆమోదం!**


**భాష ఆధారంగా రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి,**

**కేరళకు కేరళం అని పేరు పెట్టాలనే డిమాండ్ ఉంది**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. కేరళ పేరును "కేరళం"గా మార్చడానికి ఆమోదం తెలిపింది. .భాష ఆధారంగా రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి, కేరళకు కేరళం అని పేరు పెట్టాలనే డిమాండ్ ఉంది. ఈ డిమాండ్‌ను కేంద్ర మంత్రి మండలి ఆమోదించిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. కేరళ పేరును "కేరళం"గా మార్చడానికి ఆమోదం తెలిపింది. భాష ఆధారంగా రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి, కేరళకు కేరళం అని

..2వ పేజీలో



## కల్తీ నెయ్యి వ్యవహారం.. దోషులు ఎవరైనా....
# శిక్ష పడాల్సిందే...!!

- కల్తీనెయ్యిలో ఏ రసాయనాలు వాడారో ఆ పెరుమాళ్లకే తెలియాలి
- జంతు సంబంధ రసాయనాలు ఉన్నాయని ఎన్‌డీడీబీ రిపోర్టు చెప్పింది
- అది నెయ్యే కాదని సీబీఐ రిపోర్టు ఇచ్చింది. ఇది ధర్మానికి సంబంధించిన విషయం
- సకల మతాలను గౌరవించడం ఈ దేశ సంస్కృతి : డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్



**అమరావతి:** కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులు ఎవరైనా సరే శిక్ష పడాల్సిందేనని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై శాసనసభలో జరిగిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. "కల్తీనెయ్యిలో ఏ రసాయనాలు వాడారో ఆ పెరుమాళ్లకే తెలియాలి. జంతు సంబంధ రసాయనాలు ఉన్నాయని ఎన్‌డీడీబీ రిపోర్టు చెప్పింది. అది నెయ్యే కాదని సీబీఐ రిపోర్టు ఇచ్చింది. ఇది ధర్మానికి సంబంధించిన విషయం. సకల మతాలను గౌరవించడం ఈ దేశ సంస్కృతి. తితిదే పాత బోర్డును జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారు? అంటే ఆయనకూ భాగం ఉన్నట్టే కదా?" అని పవన్ అన్నారు

తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు
## భారీ గుడ్ న్యూస్..!!

**త్వరలో వెయ్యికిపైగా కొత్త బస్సులు.. ఎక్కడెక్కడంటే..?**

తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త. త్వరలో భారీగా ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి. వెయ్యికిపైగా బస్సులను ప్రవేశపెట్టేందుకు ఆర్టీసీ సిద్ధమవుతోంది. వీటి రాకతో బస్సుల్లో రద్దీ భారీగా తగ్గనుంది. దీని వల్ల సౌకర్యవంతమైన ప్రయాణం చేసే వెసులుబాటు లభిస్తోందని అధికారులు చెబుతున్నారు.

టీజీఎస్‌ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్ న్యూస్. త్వరలో కొత్తగా 1085 ఎలక్ట్రిక్



బస్సులు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. దీంతో రద్దీ తగ్గి కూర్చోని ప్రయాణించడానికి సీట్లు లభించనున్నాయి. దీని వల్ల ఇబ్బంది పడకుండా సౌకర్యవంతమైన ప్రయాణం చేసే సౌకర్యం అందుబాటులోకి

..2వ పేజీలో



## మంత్రి నారా లోకేశ్ పనితీరుపై...
# హైకోర్టు ప్రశంస


- పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేస్తామని మంత్రి ప్రకటన చేశారు
- ప్రజా సమస్యలపై మంత్రి లోకేశ్ వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నారు
- హాస్టల్ విద్యార్థులను ఎలుకలు కరిచిన ఘటనపై వెంటనే స్పందించారు
- అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారంటూ హైకోర్టు అసంతృప్తి వ్యక్తం

**అమరావతి :** ఏపీ మంత్రి నారా లోకేశ్ పని తీరును హైకోర్టు ప్రశంసించింది. కస్తూర్బా పాఠశాలల టీచర్ల జీతం పెంచుతామన్న ప్రకటనను అభినందించింది. పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేస్తామని మంత్రి ప్రకటన చేశారని వ్యాఖ్యానించింది. ప్రజా సమస్యలపై మంత్రి లోకేశ్ వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నారని తెలిపింది. హాస్టల్ విద్యార్థులను ఎలుకలు కరిచిన ఘటనపై వెంటనే స్పందించారని కితాబిచ్చింది. అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారంటూ హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.

2

పోలీసుల ఎదుట లొంగిపోయిన
### మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ

**హైదరాబాద్:** మావోయిస్టు కేంద్ర కమిటీ అప్రకటిత కార్యదర్శి




తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీ మంగళవారం తెలంగాణ డీజీపీ

## కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు...
# తయారు చేశారు..!!

**అమరావతి:** వైకాపా హయాంలో 20 కోట్ల లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని ఆక్షేపించారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై శాసనసభలో నిర్వహించిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'మహాపాపం' పేరిట వైకాపా హయాంలో లడ్డూ కల్తీ జరిగిన

- అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారు..
- "రాజకీయ వివాదం ఉండకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిట్ ఏర్పాటు
- సీబీఐ ఆధ్వర్యంలో విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది
- తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపించింది
- లడ్డూ వ్యవహారంలో కాకుండా అనేక విషయాల్లో తప్పులు చేశారు
- 2019-24 మధ్య 59.71లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగించారు
- రూ.231.51 కోట్ల అక్రమాలు జరిగాయి... ఫుడ్ సేఫ్టీ నిబంధనలను నీరుగార్చారు
- ఒక పద్ధతి ప్రకారం లాలూచీ పడిన లూటీ అని స్పష్టంగా తేలింది
- కల్తీ నెయ్యి అని నిర్ధారణ అయినా రిపోర్టును తొక్కిపెట్టారు...
- లడ్డూలో జంతుకొవ్వు కలిసిందని నేను సొంతంగా ఏమీ చెప్పలేదు
- ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టునే చెప్పా, ఆ భగవంతుడే నాతో చెప్పించాడు
- అవన్నీ ఈవో, ఛైర్మన్‌కు తెలియకుండా జరుగుతాయా?
- రోజుకు 12 టన్నులుగా ఉండాల్సిన వెన్న తయారీ ఎనిమిది టన్నులకు తగ్గించారు
- తప్పుడు రిటర్నులతో బురిడీ కొట్టించారు... ల్యాబ్ నివేదిక ఫోర్జరీ చేశారు..
- ప్రసాదం తీసుకున్న ప్రతి ఒక్కరూ నాణ్యత తగ్గిందని చెప్పారు : ఏపీ సీఎం చంద్రబాబు



2 లో

తీరును పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయన వివరించారు. "రాజకీయ వివాదం ఉండకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిట్ ఏర్పాటు చేశారు. సీబీఐ ఆధ్వర్యంలో విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపించింది. అందుకే ఏకసభ్య కమిటీ వేయాలని నిర్ణయించాం. లడ్డూ వ్యవహారంలో కాకుండా అనేక విషయాల్లో తప్పులు చేశారు. 2019-24 మధ్య 59.71లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగించారు. రూ.231.51 కోట్ల అక్రమాలు జరిగాయి. ఫుడ్



## వెంటనే...
# లొంగిపోవాలి..!!

**అవినాష్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ**

**దర్యాప్తు అధికారి ఎదుట లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది**

**అవినాష్ విజ్ఞప్తిని తోసిపుచ్చిన అత్యున్నత న్యాయస్థానం.. పిటిషన్‌ను డిస్మిస్ చేసింది**

**ఢిల్లీ:** వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో నిందితుడు ముప్పిడి అవినాష్‌రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. దర్యాప్తు అధికారి ఎదుట లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. అవినాష్ విజ్ఞప్తిని తోసిపుచ్చిన అత్యున్నత న్యాయస్థానం.. పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. దర్యాప్తు అధికారి ఎదుట లొంగిపోయిన తర్వాత ట్రయిల్ కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోచ్చని సూచించింది.

# కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారు..!!

**(మొదటిపేజి తరువాయి)** సేఫ్టీ నిబంధనలను నీరుగార్చారు. ఒక పద్ధతి ప్రకారం లాలూచీ పడిన లూటీ అని స్పష్టంగా తేలింది. కల్తీ నెయ్యి అని నిర్ధారణ అయినా రిపోర్టును తొక్కిపెట్టారు. లడ్డూలో జంతుకొవ్వు కలిసిందని నేను సొంతంగా ఏమీ చెప్పలేదు. ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టునే చెప్పా. ఆ భగవంతుడే నాతో చెప్పించాడు" అని చంద్రబాబు అన్నారు.



**అవన్నీ ఈవో, ఛైర్మన్‌కు తెలియకుండా జరుగుతాయా?...** "వారికి అనుగుణంగా నిబంధనలన్నీ సడలించారు. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేయాలన్న నిబంధన తొలగించారు. నెయ్యి ఉత్పత్తిలో అనుభవాన్ని మూడేళ్ల నుంచి ఏడాదికి కుదించారు. రోజుకు 12 టన్నులుగా ఉండాల్సిన వెన్న తయారీ ఎనిమిది టన్నులకు తగ్గించారు. డెయిరీల వార్షిక టర్నోవర్ రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు పరిమితం చేశారు. సాంకేతిక అధ్యయనం, ఫీల్డ్ విజిట్లకు పూర్తిగా మినహాయింపు ఇచ్చారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలను నీరుగార్చారు. పోమిల్ జైన్, విపిన్ జైన్, భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ ప్రధాన సూత్రధారులు. నెయ్యి సరఫరా చేసిన షెల్ కంపెనీలు ఏఆర్ డెయిరీ ఫుడ్స్, శ్రీవైష్ణవి డెయిరీ, మాల్ గంగా మిల్క్ డెయిరీ. భోలే బాబా డెయిరీకి షెల్ కంపెనీలు సహకరించాయి. లంచం డబ్బుతో చిన్నప్పన్న దొరికిపోయారు. కల్తీ నెయ్యి సరఫరాదారులకు చిన్నప్పన్న సహకారం అందించారు. తప్పుడు రిటర్నులతో బురిడీ కొట్టించారు. ల్యాబ్ నివేదిక ఫోర్జరీ చేశారు. ఇన్ని జరిగితే తితిదే బోర్డు ఈవో, ఛైర్మన్‌కు తెలియకుండా జరుగుతాయా? ప్రసాదం తీసుకున్న ప్రతి ఒక్కరూ నాణ్యత తగ్గిందని చెప్పారు" అని సీఎం తెలిపారు.

## తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు...
# భారీ గుడ్ న్యూస్..!!

**(మొదటిపేజి తరువాయి)** రానుంది. త్వరలోనే ఈ కొత్త బస్సులు అందుబాటులోకి రానుండగా.. అనంతరం వివిధ రూట్లలో తిప్పేందుకు ఆర్టీసీ ప్రణాళికలు రచిస్తోంది. ప్రస్తుతం మహాలక్ష్మి పథకం అమలు వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉంది. దీని వల్ల కూర్చోవడానికి సీట్లు దొరకడం లేదు. భారీగా ప్రవేశపెట్టనున్న ఈ కొత్త బస్సులతో రద్దీ కాస్త తగ్గే అవకాశముందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

**ఏసీ, నాన్ ఏసీ బస్సులు...** ఒలెక్ట్రా గ్రీన్ టెక్ లిమిటెడ్ సంస్థ నుంచి 1085 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసేందుకు టీజీఎస్ఆర్టీసీ సిద్దమైంది. ఈ మేరకు ఆ సంస్థకు లెటర్ ఆఫ్ ఇంటెంట్ ఆర్టీసీ అధికారులు జారీ చేశారు. పీఎంఈ డ్రైవ్ పథకంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం ఈవీ వాహనాలను ప్రోత్సహించడంలో భాగంగా ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది. 12 మీటర్ల పొడవు ఉన్న లో ఫ్లోర్ ఎలక్ట్రిక్ బస్సులను ఓలెక్ట్రా సంస్థ ఆర్టీసీకి పంపిణీ చేయనుంది. వీటిల్లో ఎలక్ట్రిక్ ఏసీ బస్సులతో పాటు నాన్ ఏసీ బస్సులు కూడా ఉండనున్నాయి. స్థానిక రోడ్లకు అనుకూలంగా సౌకర్యవంతమైన ప్రయాణం అందించేలా వీటిని డిజైన్ చేస్తున్నారు. ఈ బస్సులకు ఫుల్ ఛార్జ్ అవ్వడానికి 45 నిమిషాలు పడుతుంది. ఇక ఒక్కసారి ఫుల్ ఛార్జ్ చేస్తే 250 కిలోమీటర్ల దూరం ప్రయాణించే సామర్థ్యం కలిగి ఉంటుంది.

**ఫీచర్లు ఇవే..** ఇక ఈ బస్సులో ముందు, వెనుక భాగంలో అత్యాధునిక ఎయిర్ సస్పెన్షన్ వ్యవస్థ ఉంటుంది. ఇక వీల్ చైర్ ప్రయాణికుల కోసం ప్రత్యేక స్థలం ఉంటుంది. ఇక ఆధునిక హంగులతో ఈ బస్సులను తీర్చిదిద్దుతున్నారు. ప్రయాణికులు సౌకర్యవంతమైన ప్రయాణం చేయవచ్చు. కాగా దేశవ్యాప్తంగా 3600 ఎలక్ట్రిక్ బస్సులను ఓలెక్ట్రా సంస్థ ఇప్పటికే సరఫరా చేసింది. ఇక ప్రస్తుతం 10 వేల బస్సులను డెలివరీ చేసేందుకు ఆర్డర్ పొందింది. వీటిల్లో తెలంగాణ ఆర్టీసీకి వెయ్యికిపైగా బస్సులను అందించేందుకు సిద్ధమవుతోంది. త్వరలోనే ఈ బస్సులు తెలంగాణ ఆర్టీసీ చేతికి అందనున్నాయి. ఈ బస్సుల్లో చాలావాటిని హైదరాబాద్‌లోని రద్దీ రూట్లో తిప్పనున్నారు. దీని వల్ల హైదరాబాద్ ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి రానుంది. రానున్న కొన్నేళ్లల్లో పర్యావరణాన్ని రక్షించేందుకు ఎలక్ట్రిక్ బస్సులను పెద్ద మొత్తంలో ప్రవేశపెట్టాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది.

## దేశవ్యాప్తంగా బాలికలకు...
# ఉచితంగా HPV వ్యాక్సిన్

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించే హెచ్‌పీవీ వ్యాక్సిన్ (HPV vaccination)ను దేశవ్యాప్తంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రత్యేక టీకా



కార్యక్రమంలో భాగంగా 14ఏళ్ల వయసు పైబడిన బాలికలకు ఉచితంగా అందించనున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగా గార్డాసిల్ ఇంజెక్షన్‌ను ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇవ్వనున్నట్లు సమాచారం. ఈ వ్యాక్సిన్ నాలుగు రకాల గర్భాశయ క్యాన్సర్‌లను నిరోధిస్తుంది. ఈ క్యాన్సర్‌కు కారణమయ్యే హెచ్‌పీవీ టైప్ 16, 18 తోపాటు టైప్ 6, 11 రకాల నుంచి ఇది రక్షణ కల్పిస్తుందని ఆరోగ్యశాఖ వర్గాలు వెల్లడించాయి. ఒక డోసు వ్యాక్సిన్ అందించడం వల్ల బాలికలకు సంబంధిత వైరస్‌ల నుంచి దీర్ఘకాల రక్షణ కల్పిస్తుందని దేశీయంగా, అంతర్జాతీయంగా జరిపిన శాస్త్రీయ పరిశోధనల్లో తేలింది. జాతీయ కార్యక్రమంలో భాగంగా దీన్ని స్వచ్ఛందంగా, ఉచితంగా అందివ్వనున్నారు. 15ఏళ్ల లోపు బాలికల కోసం ప్రస్తుతం మార్కెట్‌లో అందుబాటులో ఉన్న గార్డాసిల్-4 టీకాను రెండు డోసుల్లో తీసుకోవాల్సి ఉంటుంది. ఒక్కో డోసు ధర. 3,927. అదే 15 ఏళ్ల వయసు పైబడిన బాలికలు మాత్రం మూడు డోసుల్లో తీసుకోవాలి. ఈవ్యాక్సిన్ 2006లో అందుబాటులోకి రాగా.. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు 50 కోట్ల డోసులను పంపిణీ చేశారు. దీంతో అనేక దేశాల్లో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్లు గణనీయంగా తగ్గినట్లు అంచనా. 160 దేశాల్లో ఇప్పటికే ఈ టీకా పంపిణీ కార్యక్రమం అమల్లో ఉండగా.. వీటిలో 90 దేశాలు సింగిల్ డోసులో అందిస్తున్నాయి.


## పోలీసుల ఎదుట లొంగిపోయిన
# మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ

**(మొదటిపేజి తరువాయి)** శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయా రు. ఆయనతో పాటు బడే చొక్కా రావు, మల్లా రాజిరెడ్డి, నూనె న ర్సింహారెడ్డి కూడా లొంగిపోయా రు. ఈ మేరకు డీజీపీ శివధర్‌రెడ్డి విలేకరుల సమావేశంలో వివరాలను ప్రకటించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. "గత రెండేళ్లలో నలుగురు సీసీఎంలు, 16మంది ఎస్ఈఎంలు, 26మంది డివిజన్ కమిటీ సభ్యులు, సెక్రటరీలు.. 85 మంది ఏసీఎస్‌లు, 60 మంది పార్టీ సభ్యులు సహా మొత్తం 591 మంది జన జీవన స్రవంతిలోకి వచ్చారు. తెలంగాణలో పుట్టి, పెరిగిన 11 మంది ఇంకా అజ్ఞాతంలో ఉన్నారు. వాళ్లలో కొంతమంది మాతో చర్చలు జరుపుతున్నారు. త్వరలోనే వారు కూడా బయటకు వస్తారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఎంతో మంది మావోయిస్టులు అజ్ఞాతాన్ని వీడి జన జీవన స్రవంతిలోకి వస్తున్నారు. అలా వచ్చిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రివార్డులు, పునరావాస ప్రయోజనాలు వెంటనే అందిస్తాం" "మావోయిస్టుల లొంగుబాటులో కీలకంగా వ్యవహరించిన స్పెషల్ ఇంటెలిజెన్స్ ఐజీ సుమతి, ఆమె టీమ్‌నకు నా అభినందనలు. ఐడీజీ ఇంటెలిజెన్స్ విజయ్‌కుమార్‌ను కూడా అభినందిస్తున్నా" అని తెలిపారు. ఈ సందర్భంగా దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డిల స్వస్థలం, విద్యాభ్యాసం, మావోయిస్టులుగా వారి ప్రయాణాన్ని డీజీపీ వివరించారు. జన జీవన స్రవంతిలోకి వచ్చిన మావోయిస్టుల హక్కుల కాపాడేందుకు ప్రయత్నిస్తామని అవసరమైతే వారి ప్రాణాలకు తమ ప్రాణాలు అడ్డు వేస్తామని డీజీపీ పునరుద్ఘాటించారు.

# భారీ నష్టాల్లో సూచీలు

### సెన్సెక్స్ 1069 పాయింట్లు డౌన్..

దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, కొత్త ఏఐ టూల్స్ మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ముఖ్యంగా



ఐటీ, ఆటో స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. సెన్సెక్స్ ఓ దశలో 1300 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 25,450 దిగువకు చేరాయి. మదుపర్ల సంపద రూ.3 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.466 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 83,052.54 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,294.66) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,934.73 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1068.74 పాయింట్ల నష్టంతో 82,225.92 వద్ద ముగిసింది. నిఫ్టీ 288.35 పాయింట్ల నష్టంతో 25,424.65 స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.95గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, ఇన్ఫోసిస్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఎన్టీపీసీ, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.38 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5173 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**ప్రధాన కారణాలు ఇవే..** ప్రముఖ ఏఐ స్టార్టప్ ఆంథ్రోపిక్ క్లాడ్ కోడ్ అనే కొత్త టూల్‌ను విడుదల చేసింది. దీనిద్వారా పాతకాలపు ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ అయిన జూదీూ కోడ్‌ను చాలా వేగంగా, తక్కువ ఖర్చుతో ఆధునీకరించవచ్చని ఆ సంస్థ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా బ్యాంకులు, ప్రభుత్వాలు, ఇన్సూరెన్స్ సంస్థలు వాడే ఐబీఎం మెయిన్‌ఫ్రేమ్ కంప్యూటర్లలో అత్యధికంగా ఈ లాంగ్వేజ్‌నే ఉపయోగిస్తారు. ఈ సిస్టమ్స్‌ను అప్‌డేట్ చేయడం ఐబీఎంకు ఒక ప్రధాన ఆదాయ వనరుగా ఉంది. ఆంత్రోపిక్ ప్రకటన వల్ల ఐబీఎం వ్యాపారంపై ప్రభావం పడుతుందన్న ఆందోళన వ్యక్తమైంది. దీంతో ఒక్కరోజే ఆ కంపెనీ షేర్లు 13 శాతానికి పైగా కుంగాయి. 26 ఏళ్లలో ఎన్నడూ లేని స్థాయిలో ఐబీఎం నష్టాన్ని చవిచూసింది. ఐటీ రంగంలో వస్తున్న ఈ మార్పులు భారతీయ ఐటీ కంపెనీలపైనా ప్రభావం పడింది. ఐటీ దిగ్గజాలైన ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. సుంకాల విషయంలో అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అలుసుగా తీసుకుని ఏ దేశమైనా ఆటలాడాలని చూస్తే భారీ టారిఫ్‌లు విధిస్తానని ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీంతో మరోసారి టారిఫ్ భయాలు నెలకొన్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న యుద్ధ భయాలు కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి.

# ప్రధాని మోదీ కేబినెట్ సంచలన నిర్ణయం..!!

పేరు పెట్టాలనే డిమాండ్ ఉంది. ఈ డిమాండ్‌ను కేంద్ర మంత్రి మండలి ఆమోదించిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ సంవత్సరం జరగనున్న కేరళం అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ చర్య తీసు కున్నట్లు ఆయన వెల్లడించారు. మంగళ వారం (ఫిబ్రవరి 24, 2026)న ప్రధాన మంత్రి కార్యాలయం కొత్త భవనం 'సేవా తీర్థ'లో కేంద్ర మంత్రివర్గ తొలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా రాష్ట్ర పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ కేరళ శాసనసభ జూన్ 24, 2024న ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మొదటి ప్రతిపాదనను సమీక్షించి, కొన్ని సాంకేతిక మార్పులను సూచించింది. దీంతో కేరళ శాసనసభ రెండవసారి ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ మేరకు ఇవాళ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో జాబితా చేసిన అన్ని



భాషలలో దక్షిణాది రాష్ట్రం పేరును కేరళ నుండి "కేరళం"గా మార్చాలని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేరళ అసెంబ్లీ ఆగస్టు 2023లో ఇదే విధమైన ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపింది. అయితే హోమ్ మంత్రిత్వ శాఖ కొన్ని సాంకేతిక మార్పులను సూచించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో, భారతీయ జనతా పార్టీ కేరళ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాస్తూ, రాష్ట్ర అధికారిక పేరును "కేరళ" నుండి "కేరళం" గా మార్చాలని డిమాండ్ చేశారు. "కేరళం" అనే పేరు మలయాళ భాషకు, రాష్ట్ర సాంస్కృతిక గుర్తింపుకు లోతుగా అనుసంధానించబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

## అంతఃపురం నుంచి బాహ్య ప్రపంచలోకి
# అడుగు పెట్టిన యువరాణి

**బొబ్బిలి రాజులు అంటే తెలియని వారుండరు. శతాబ్దాల చరిత్ర ఉన్న బొబ్బిలి రాజకుటుంబం పేరు వినగానే అందరికీ ఒక ప్రత్యేక గౌరవం. బొబ్బిలి రాజుల చరిత్రలో 1757లో జరిగిన బొబ్బిలి యుద్ధమే అందరికీ గుర్తొస్తుంది. బొబ్బిలి స్థానం ఆవిర్భావం**



**నుంచి వారి రాజరిక ఆచారాలు, సంప్రదాయాలు, అదే కట్టుదిట్టత నేటికి కొనసాగుతూ వస్తున్నాయి. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతుంటే బొబ్బిలి సంస్థాన మహిళలు మాత్రం బయట ప్రపంచానికి దూరంగా ఇంకా ఘోష విధానంలోనే కొనసాగుతున్నారు.**

ఘోష విధానం అంటే రాజ కుటుంబ మహిళలు బయటకు రావద్దనే సంప్రదాయం. అలాంటి ఘోష పద్ధతి వారి రాజరిక వ్యవస్థకు ప్రతిబింబంగా కొనసాగిస్తూ వస్తున్నారు. ఇప్పటికీ ఆ విధానం పాటించబడుతోంది. గుడికి వెళ్లినా, ఇతర ప్రదేశాలకు వెళ్లినా రాజవంశ సంస్థాన మహిళలు బయటవారికి



కనిపించకుండా చుట్టూ పరదాలు కట్టి తీసుకెళ్లటం అనవాయితీ. ఈ ఆనవాయితీ అందరికీ ఆశ్చర్యానికి గురి చేస్తుంటుంది. అందుకే బొబ్బిలి అంతఃపురంలో ఉండే రాణిలను ఇప్పటి వరకు ప్రజలు ఎవరూ చూడలేదు. ఆమె గురించి విన్నారేమోగాని, ఎలా ఉంటారో మాత్రం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మినహా ఎవరూ చూసిన దాఖలాలు లేవు. కానీ ఈ కట్టుదిట్టమైన సంప్రదాయాలు ఒక్కసారిగా పక్కకు జరిపి అమరావతిలో టీడీపీ యువనేత నారా లోకేష్ ఇచ్చిన విందుకు బొబ్బిలి రాజవంశీయులు, యువరాజాగా పిలవబడే ఎమ్మెల్యే బేబీ నాయన తన సతీమణి శిల్పా ను తీసుకెళ్లడం అందరికీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఎవ్వరికీ ఎప్పుడూ కనిపించని యువరాణి.. రాజమహల్ గోడల మధ్య దాగిన నీడలా ఉన్న ఆమె, ఎన్నడూ అంతఃపురం వెలుపల అడుగు పెట్టని ఆ యువరాణి మొదటిసారి నేరుగా రాజకీయ వేదిక పై కనిపించడం ఆశ్చర్యానికి గురిచేసింది. ఇది రాజకుటుంబం నుంచి రాజకీయాలకు వచ్చే కొత్త సంకేతమా? లేకపోతే లోకేష్‌కు చూపిన కుటుంబ మర్యాద మాత్రమేనా? అన్న చర్చ జోరుగా నడుస్తుంది. అంతఃపురపు వేళ్ల పొదల్లో దాగిన యువరాణి ఒక్కసారిగా వెలుగులోకి రావడం వెనుక ఏదో కథ దాగి ఉందన్న భావన ప్రజల్లో కలుగుతోంది. బొబ్బిలి చరిత్రలో ఎన్నో మలుపులు జరిగినా ఇలాంటి దృశ్యం అరుదనే చెప్పాలి. అందుకే యువరాణి హాజరు ఇప్పుడు విజయనగరం, బొబ్బిలి రాజకీయాల్లో అత్యంత ఆసక్తిగా మారింది. అయితే సడన్ గా రాజకీయ వేదిక పై బేబీనాయన సతీమణి కనిపించడంతో అనేక రకాల ప్రచారాలు జోరందుకున్నాయి. మహిళ రిజర్వేషన్ వైపు వేగంగా అడుగులు పడుతున్న వేళ బొబ్బిలి నియోజకవర్గం మహిళలకు కేటాయిస్తే బేబీనాయన తన సతీమణి శిల్పా ను బరిలోకి దింపే యోచలో ఉన్నట్లు ప్రచారం కూడా బలంగా సాగుతుంది. ఏది ఎలా ఉన్న నాలుగు గోడలు దాటని కోటలోని యువరాణి బయట ప్రపంచంలోకి అడుగు పెట్టడం శుభపరిణామంగా చెప్పవచ్చు.

# 56 లక్షలతో జంప్..

### పుణేలో జల్సాలు.. కట్ చేస్తే.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో..

**హైదరాబాద్ గచ్చిబౌలి పరిధిలో సంచలనం సృష్టించిన ఏటీఎం క్యాష్ వ్యాన్ చోరీ మిస్టరీ వీడింది. నమ్మిన బంటే.. నట్టేట ముంచినట్లు ఏటీఎంలకు నగదు చేరవేసే డ్రైవరే నగదుతో ఉడాయించిన ఘటన కలకలం రేపింది. అనంతపురం నుంచి పుణే నగరాలను చుట్టొచ్చిన వెళ్లిన అజిత్ కుమార్.. చివరికి పోలీసుల సాంకేతిక వలలో ఎలా చిక్కాడు? అసలు ఆ డబ్బుతో ఏం చేశాడు? అనేది తెలుసుకుందాం..**




హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన ఏటీఎం నగదు రవాణా వాహనం చోరీ కేసును గచ్చిబౌలి పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. ఏటీఎంలకు నగదు నింపే వాహనం నుండి రూ.56 లక్షల నగదుతో పరారైన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 12వ తేదీన గోపనపల్లి తండా ప్రాంతంలో సంగెం సెక్యూరిటీ ఏజెన్సీకి చెందిన వాహనం ఏటీఎంలకు నగదు సరఫరా చేస్తోంది. సిబ్బంది ఏటీఎంలో నగదు నింపే పనిలో నిమగ్నమై ఉండగా వాహనం బయట ఉన్న డ్రైవర్ అజిత్ కుమార్ అలియాస్ శివ వాహనంతో సహా ఉడాయించాడు. తోటి సిబ్బందిని మభ్యపెట్టి గద్దర్ చౌరస్తా, నల్లగండ్ల ప్రాంతాలకు వెళ్లి అక్కడ నగదు ఉన్న ట్రంక్ బాక్స్‌ను తీసుకుని వాహనాన్ని వదిలేసి ఆటోలో పారిపోయాడు.

**పోలీసుల వేట.. నిందితుడి పలాయనం...** అదే రోజు రాత్రి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ ప్రాంతంలోని ఒక లాడ్జిలో సాధారణ ప్రయాణికుడిలా బస చేశాడు. అక్కడ యాక్స్ బ్లేడ్‌తో నగదు పెట్టెను తెరిచి, డబ్బును బ్యాగ్‌లో సర్దుకున్నాడు. పోలీసుల నుండి తప్పించుకోవడానికి 13న తన స్వస్థలమైన అనంతపురం జిల్లాకు చేరుకున్నాడు. అక్కడి నుండి బళ్లారి, బెంగళూరు, పుణే వంటి నగరాల్లో తిరుగుతూ కళ్లుగప్పే ప్రయత్నం చేశాడు.

**విమానాశ్రయంలో చిక్కిన దొంగ...** సాంకేతిక ఆధారాలతో నిందితుడి కదలికలను నిరంతరం ట్రాక్ చేసిన గచ్చిబౌలి పోలీసులు.. శంషాబాద్ విమానాశ్రయంలో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి రూ.34,90,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన మొత్తాన్ని నిందితుడు జల్సాల కోసం ఖర్చు చేసినట్లు విచారణలో అంగీకరించాడు. డ్రైవర్ల నియామకంలో కనీస జాగ్రత్తలు పాటించని సంగం సెక్యూరిటీ ఏజెన్సీపై పోలీసులు సీరియస్ అయ్యారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీస్ రెగ్యులేషన్ చట్టం-2005 ప్రకారం సదరు సంస్థపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఈ కేసు దర్యాప్తులో భాగంగా అప్రమత్తంగా వ్యవహరించి నిందితుడి అనుమానాస్పద కదలికలను గమనించి పోలీసులకు సమాచారం అందించిన ఎస్వీఆర్ బస్ ట్రావెల్స్ డ్రైవర్ ఉమాకాంత్‌ను పోలీసులు అభినందించారు.



**సంపాదకీయం**

# మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించాలి!

**రాష్ట్రాల్లో మాదకద్రవ్యాల రవాణా, వినియోగం ఆందోళనకర స్థాయికి చేరుకుంది. అడపాదడపా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు పట్టుబడుతున్నప్పటికీ... అది సమస్య తీవ్రతను తగ్గించలేకపోతుంది. చాపకింద నీరులా ఈ వ్యాపారం విస్తరిస్తూ యువతను బలితీసుకుంటోంది. 2003-2013 మధ్య రూ.40 వేల కోట్ల విలువైన 26 లక్షల కిలోల మాదకద్రవ్యాలు పట్టుబడితే, 2014-2025 మధ్య రూ.1.65 లక్షల కోట్ల విలువైన కోటి కిలోల మాదకద్రవ్యాలు స్వాధీనం కావడం సమస్య విస్తృతిని సూచిస్తోంది. దొరికినవి ఇంతైతే, వినియోగంలో ఉన్న పరిమాణం ఎంత ఉంటుందో ఊహించవచ్చు.**

తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాల విచ్చలవిడి రవాణా, వినియోగం ఆందోళనకర స్థాయికి చేరుకుంది. అడపాదడపా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు పట్టుబడుతున్నా, అది మంచుకొండ కొన మాత్రమేనని తాజా గణాంకాలు హెచ్చరిస్తున్నాయి. 2014 నుండి 2025 మధ్య కాలంలో దేశవ్యాప్తంగా రూ. 1.65 లక్షల కోట్ల విలువైన కోటి కిలోల మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయంటే, ఇక పట్టుబడకుండా సమాజంలోకి ప్రవహిస్తున్న మత్తు ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. అందమైన భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన విద్యార్థులు, యువత ఈ ఊబిలో చిక్కుకుని తమ జీవితాలను బుగ్గి చేసుకుంటున్నారు.

## మృగాలకంటే హీనంగా మారుస్తున్న మత్తు

మత్తు మనిషిలోని విచక్షణను హరించివేస్తోంది. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో బాలికపై జరిగిన హత్యాచార దుర్మార్గం, నెల్లూరులో ప్రజా కళాకారుడు పెంచలయ్య హత్య, నిజామాబాద్‌లో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య బలి.. ఇవన్నీ మత్తు మత్తులో జరిగిన దారుణాలే. గంజాయికి అలవాటు పడ్డ ముఠాలు సామాజిక కట్టుబాట్లను, నాగరిక విలువలను కాలదన్ని మృగాలకంటే హీనంగా ప్రవర్తిస్తున్నాయి. రాజకీయ దన్నుతో విర్రవీగుతున్న ఈ ముఠాలను ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నుంచి వెలివేసినప్పుడే ఈ గంజాయి సామ్రాజ్యం నశించిపోతుంది.

**మాదకద్రవ్యాలు కేవలం ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, మనిషి విచక్షణను కూడా హరించేస్తాయి. మత్తులో జరిగే హత్యలు, అత్యాచారాలు, దాడులు పెరుగుతున్నాయి. కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయి. సమాజంలో భయం పెరుగుతోంది. నేరాల వెనుక మత్తు ప్రభావం ఉన్న అనేక ఉదంతాలు వెలుగులోకి వస్తున్నాయి.**

## ఉపాధి పేరిట విషవలయం

నిరుద్యోగం కూడా ఈ రవాణాకు ఒక కారణంగా మారింది. తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే ఆశతో యువత ఈ ఉచ్చులో దిగుతున్నారు. ముఖ్యంగా నైజీరియన్లు వీసా గడువు ముగిసినా ఇక్కడే తిష్టవేసి మత్తు వ్యాపారం సాగిస్తుండటం గమనార్హం. వీరిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత నిఘా వర్గాలపై ఉంది. స్కూలు స్థాయి నుంచే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని, కాలేజీల్లో నిఘా పెంచాలని నిపుణులు సూచిస్తున్నారు.

## ప్రభుత్వాలకు సవాల్.. కార్యాచరణే పరిష్కారం:

కేవలం జైల్లో వేయడం వల్లనో, నిందితులు ఆత్మహత్యలు చేసుకోవడం వల్లనో ఈ సమస్య పరిష్కారం కాదు. మాదకద్రవ్యాల రవాణాను కూకటివేళ్లతో సహా పెకలించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 'ఆపరేషన్' చేపట్టాలి. తెలుగు రాష్ట్రాల్లో ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఒక ఖచ్చితమైన కార్యాచరణను రూపొందించాలి. యువతను కాపాడుకోవడానికి ఎంత కఠినమైన నిర్ణయాలకైనా వెనకాడకూడదు. మత్తు బానిసలను బయటకు తెచ్చే వైద్యానికే దేశంలో ఏటా రూ. 15 వేల కోట్లు ఖర్చవుతున్న ఈ తరుణంలో, నివారణే ప్రథమ చికిత్సగా భావించి మాదకద్రవ్యాలపై సంపూర్ణ యుద్ధం ప్రకటించాలి.



**కంచర్ల అచ్యుత రావు**
ఎడిటర్, మనసులో మాట,
తెలుగు దినపత్రిక

# అమెరికాలో సుంకాల విధింపు నిలిపివేత

- సుప్రీం తీర్పుతో దిగొచ్చిన ట్రంప్ సర్కార్!
- మంగళవారం నుంచి వసూళ్లు బంద్
- కస్టమ్స్ శాఖ అధికారిక ప్రకటన



**వాషింగ్టన్, ఫిబ్రవరి 23:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అంతర్జాతీయ సుంకాల విధింపునకు బ్రేక్ పడింది. ఆర్థిక ఎమర్జెన్సీ పేరిట విదేశీ వస్తువులపై విధిస్తున్న సుంకాలు చెల్లవంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు తలొగ్గిన ప్రభుత్వం, మంగళవారం నుంచి వాటిని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్స్ ప్రొటెక్షన్ (సీబీపీ) శాఖ తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం అర్ధరాత్రి 12.01 గంటల నుంచి ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనమిక్ పవర్స్ (ఐఈఈపీ) చట్టం కింద సుంకాల వసూళ్లను నిలిపివేస్తున్నట్లు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పుతో పాత పద్ధతిలో సుంకాలు నిలిచిపోయినప్పటికీ, ట్రంప్ తన మొండి వైఖరిని మాత్రం వీడలేదు. గతంలో ప్రకటించిన 10 శాతం గ్లోబల్ టారిఫ్‌ను ఏకంగా 15 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఐఈఈపీఏ చట్టం స్థానంలో 'వాణిజ్య చట్టం-1974'లోని సెక్షన్ 122 కింద సర్‌చార్జ్ పేరిట ఈ వసూళ్లకు తెరతీశారు. అయితే, దీనిని కూడా చట్టసభల అనుమతి లేకుండా 150 రోజులకు మించి పొడిగించే అవకాశం లేకపోవడం గమనార్హం. మరోవైపు స్టీల్, అల్యూమినియం, సెమీకండక్టర్లపై జాతీయ భద్రత పేరిట గతంలో విధించిన సుంకాలు యథాతథంగా కొనసాగుతాయని వైట్‌హౌస్ వర్గాలు వెల్లడించాయి.

### రీఫండ్స్ సెగ: ట్రంప్‌కు ఎదురుగాలి

సుంకాల విధింపు చెల్లదని కోర్టు తేల్చడంతో, ఇప్పటివరకు వసూలు చేసిన సుమారు 133 బిలియన్ల నుండి 175 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 15 లక్షల కోట్లు) నిధులను తిరిగి చెల్లించాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఇల్లినాయ్ గవర్నర్ ఇప్పటికే 9 బిలియన్ డాలర్ల రీఫండ్ కోసం ట్రంప్‌కు బిల్లులు పంపగా, కాస్ట్‌కో, రెవ్లాన్ వంటి దిగ్గజ కార్పొరేట్ కంపెనీలు కోర్టు మెట్లు ఎక్కాయి. సుంకాల భారం విదేశీయులపై పడిందని ట్రంప్ వాదిస్తున్నప్పటికీ, దాదాపు 96 శాతం భారం అమెరికన్ కస్టమర్లే భరించాల్సి వచ్చిందని న్యూయార్క్ ఫెడ్, జేపీ మోర్గన్ వంటి సంస్థల అంచనాలు చెబుతున్నాయి.

### కొనసాగనున్న న్యాయపోరాటం:

రీఫండ్స్ ప్రక్రియ అంత సులభం కాదని ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ పేర్కొన్నారు. వేల సంఖ్యలో ఉన్న దిగుమతిదారుల అభ్యర్థనలను పరిశీలించడం కస్టమ్స్ శాఖకు పెను సవాలుగా మారనుంది. ఈ న్యాయపరమైన చిక్కులు కొలిక్కి రావడానికి రెండు నుంచి నాలుగేళ్ల సమయం పట్టవచ్చని స్వయంగా అధ్యక్షుడు ట్రంపే అంగీకరించారు. మొత్తానికి సుప్రీంకోర్టు తీర్పుతో ట్రంప్ తన సుంకాల విధానంలో మార్పులు చేయాల్సి వచ్చినా, కొత్త చట్టాల ద్వారా తన 'రక్షణాత్మక వాణిజ్య' యుద్ధాన్ని కొనసాగించేందుకు సిద్ధమవుతున్నారు.

# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

- అంతర్జాతీయ పరిణామాలే కారణమన్న నిర్మలా సీతరామన్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** దేశీయ మార్కెట్లో విలువైన లోహాల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. సోమవారం ట్రేడింగ్‌లో వెండి ధర ఏకంగా కిలోకు రూ.15,000 పైగా పెరగగా, బంగారం ధర 10 గ్రాములకు రూ.3,000 పైగా ఎగబాకింది. ఈ అసాధారణ పెరుగుదలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పెట్టుబడిదారులకు మరియు వినియోగదారులకు కీలక విషయాలు వెల్లడించారు.. ఆర్బీఐ బోర్డు సమావేశం అనంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. బంగారం, వెండి ధరల పెరుగుదల వెనుక ఉన్న అంతర్జాతీయ పరిణామాలను వివరించారు.. కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు.. గతంలో కేవలం భారత్, చైనా డిమాండ్ వల్లే ధరలు పెరిగేవి. కానీ, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నాయి. ఇదే ప్రస్తుత పెరుగుదలకు ప్రధాన కారణం అని వెల్లడించారు. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు మరియు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న కొత్త సుంకాల హెచ్చరికల వల్ల స్టాక్ మార్కెట్లు అస్థిరంగా ఉన్నాయి. దీంతో సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపుతున్నారని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.. భారత్ తన బంగారం అవసరాల కోసం పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడుతోంది.. దేశీయంగా తగినంత వెలికితీత వనరులు లేకపోవడం కూడా ధరలపై ప్రభావం చూపుతోందని వెల్లడించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. తాజా ధరల వివారల్లోకి వెళ్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.3,724 పెరిగి.. రూ.1,60,600కి చేరింఇ.. ఇదే సమయంలో కిలో వెండి ధర రూ.15,931 పెరిగి రూ.2,68,875కు ఎగబాకింది.. అయితే, బంగారం, వెండి ధరల పెరుగుదలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఆర్బీఐ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. కొనుగోళ్లు ఇంకా పరిమితి దాటలేదు' అని పేర్కొన్నారు ఆర్థికశాగీ మంత్రి నిర్మలా సీతారామన్..



# కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

### ముగ్గురు జైషే ఉగ్రవాదుల హతం

**శ్రీనగర్, ఫిబ్రవరి 23:** జమ్మూకశ్మీర్‌లోని కిస్ట్‌వార్ జిల్లాలో భద్రతాబలగాలకు, ఉగ్రవాదులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన జైష్ ఎ మహమ్మద్ కోసం పనిచేస్తున్నారని భద్రతాబలగాలు గుర్తించాయి. మంచుతో నిండిన ఛత్రూ అడవుల్లో ఓ కొండ దిగువన గల మట్టి ఇంట్లో ఉగ్రవాదులు దాగి ఉన్నారన్న కచ్చితమైన సమాచారం అందుకున్న భద్రతాబలగాలు.. ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి ఆ స్థావరాన్ని చుట్టుముట్టాయి. భద్రతాబలగాలు లొంగిపోవాలని హెచ్చరించగా.. తొలుత ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దాంతో భద్రతాబలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఆ ఇంట్లో దాగి ఉన్న ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. మృతి చెందిన ఉగ్రవాదుల్లో కరుడుగట్టిన ఉగ్రవాది, జేఈఎం కమాండర్ సైఫుల్లా కూడా ఉన్నట్టు అనుమానిస్తున్నారు.

# బంగ్లాదేశ్‌లో మరో దారుణం

### హిందూ దివ్యాంగురాలిపై సామూహిక లైంగికదాడి



**ఢాకా, ఫిబ్రవరి 23:** బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు, అకృత్యాలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. తాజాగా మరో దారుణం చోటుచేసుకుంది. చాంద్‌పుర్ జిల్లాలో హిందూ మహిళపై ముగ్గురు వ్యక్తులు సామూహిక లైంగికదాడికి పాల్పడ్డారు. ఆదివారం రాత్రి 9గంటల సమయంలో ఒంటరిగా ఉన్న దివ్యాంగురాలైన మహిళను బలవంతంగా ఎత్తుకెళ్లి దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. నిర్మానుష్య ప్రాంతంలో స్పృహ కోల్పోయి ఉన్న మహిళను గుర్తించిన స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. స్థానికంగా నివాసం ఉండే రకీబ్, సోహైల్, రస్సెల్ అనే ముగ్గురు వ్యక్తులు తనపై లైంగికదాడి కి పాల్పడినట్లు బాధితురాలు పేర్కొంది. వారు తనను తీవ్రంగా హింసించి గాయపరిచినట్లు తెలిపింది. ఇప్పటి వరకు పోలీసులు నిందితులను అరెస్టు చేయకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాలు, మానవ హక్కుల కార్యకర్తలు నిరసనలకు దిగారు.

# సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

### ఏకసభ్య కమిషన్ విచారణపై పిటిషన్ కొట్టివేత

## కల్తీ నెయ్యి వ్యవహారంలో దర్యాప్తునకు మార్గమం సుగమం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించడాన్ని సవాల్ చేస్తూ ఆయన దాగీలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఓవర్ లాపింగ్ కిందకు రాదని.. పరిపాలనాపరమైన లోపాల గుర్తింపునకు ఏర్పాటు చేసిందని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసినా దానికి అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిషన్,కమిటీని ఏర్పాటుచేయాలని ఈ నెల 3న జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించడాన్ని సవాలుచేస్తూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాగీలు చేశారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీం కోర్టు ప్రత్యేక సిట్ ఏర్పాటుచేసినా దానికి అతీతంగా కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్/కమిటీని ఏర్పాటుచేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు.. సోమవారం సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను కొట్టివేసింది. తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం వ్యవహారంలో ఏక సభ్య కమిటీ ఏర్పాటుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిటీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ అంశంపై సోమవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. లడ్డూ వ్యవహారంపై సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఇచ్చిన నివేదికపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్ దాగీలు చేశారు. ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ కేసులో ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రాతో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. సిట్ నివేదికను పరిశీలించి.. పరిపాలనా లోపాలు, టెండర్ అవకతవకలు, బాధ్యులను గుర్తించడానికే ఈ కమిటీని నియమించినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది ప్రభుత్వం. అలాగే సీబీఐ సిట్ విచారణకు ఎలాంటి ఆటంకం ఉండదని స్పష్టం చేసింది. దీంతో కమిషన్ ఏర్పాటును సుప్రీం సమర్థించింది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
బుధవారం 25 ఫిబ్రవరి 2026


# సెలూన్ షాపు లకు ఉచిత విద్యుత్ అమలు చేయాలి

## - విశాఖ జిల్లా ఏపీ ఈపీడీసీఎల్ సిఎండి కి నాయి బ్రాహ్మణులు వినతి



**అనకాపల్లి, ఫిబ్రవరి 24 (మనసు లో మాట):** రెండు వందల యూనిట్లు ఉచిత విద్యుత్ కోసం భీమిలి నియోజకవర్గం తగరపువలస పరిసర ప్రాంతాల్లో అన్ని డాక్యుమెంట్స్ తో సుమారు 50 సెలూన్ షాపులకు అప్లై చేసుకోవడం జరిగింది. ఆ ప్రాంతంలో ఉచిత విద్యుత్ రానందున చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, ఏపీ ఈ పీ ఈ పి డీ సీ ఎల్ పృథ్వీతేజ్,ఏ డి ఏ సాయి సుధాకర్,ఏఈ రవి లకు మంగళవారం ఆ సంఘ విశాఖ జిల్లా గౌరవ అధ్యక్షులు ముసిడిపల్లి రమణ, అధ్యక్షులు కోడూరు గణపతిరావు, ప్రధాన కార్యదర్శి నరవ పైడిరాజు, అధికార ప్రతినిధి బలంకి వెంకట్రావు, యూత్ అధ్యక్షులు సిహెచ్ సూర్యనారాయణ, అదరపు కోశాధికారి మల్లువలస వర్మ వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ఇస్తున్న రాయితీని నిరుపేదలైన నాయి బ్రాహ్మణులకు వెంటనే అమలు చేయాలని కోరడం జరిగింది. దీనిపై సీఎండీ పృధ్వితేజ్ స్పందిస్తూ నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్తును అతి త్వరలో వచ్చేటట్టు ఏర్పాటు చేస్తామని సానుకూలంగా స్పందించారు.



# గంజాయి 'జీరో కల్టివేషన్' సాధించిన విశాఖ రేంజ్

## ఏపీఒడిశా పోలీసుల అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశం - ఐజీపీ గోపీనాథ్ జట్టి

**పాడేరు రూరల్, ఫిబ్రవరి 24 మనసులో మాట:** ఆంధ్రప్రదేశ్‌లో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించి 'జీరో కల్టివేషన్' సాధించిన విశాఖపట్నం రేంజ్ పోలీసుల అనుభవాన్ని ఒడిశా రాష్ట్రంలో అమలు చేయడంపై ఏపీఒడిశా పోలీసు ఉన్నతాధికారుల మధ్య అంతర్రాష్ట్ర సమన్వయ వీడియో కాన్ఫరెన్స్ సోమవారం నిర్వహించారు. విశాఖ రేంజ్ ఐజీపీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో, జూలై 2024లో లక్ష్యంగా పెట్టుకున్న జీరో కల్టివేషన్‌ను జనవరి 2026 నాటికి విజయవంతంగా సాధించినట్లు వెల్లడించారు. ఏఎస్ఆర్ జిల్లాలో 202122లో 7,515 ఎకరాల్లో ఉన్న గంజాయి సాగును పూర్తిగా సున్నాకు తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల పంపిణీ, గిరిజన యువతకు ఉపాధి, కఠిన ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు, విస్తృత అవగాహనా కార్యక్రమాలే ఈ విజయానికి కారణమని వివరించారు. గంజాయి అక్రమ రవాణా నిర్మూలనకు ఇరు రాష్ట్రాలు సంయుక్తంగా ఆపరేషన్లు నిర్వహించాలని, సరిహద్దు జిల్లాల మధ్య ఇంటెలిజెన్స్ పంచుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. విశాఖ రేంజ్ అనుసరించిన విధానాలను ఒడిశాలో కూడా అమలు చేసి 'జీరో కల్టివేషన్' లక్ష్యంగా పనిచేస్తామని ఒడిశా అధికారులు ప్రకటించారు.

## 27 న అనకాపల్లి దేమునిగుమ్మం శ్రీ స్వయంభూ వేంకటేశ్వరస్వామి వార్షికళ్యాణోత్సవం



**అనకాపల్లి, ఫిబ్రవరి 24 (మనసులో మాట):** అనకాపల్లి దేమునిగుమ్మం స్వయం భూ వెంకటేశ్వర స్వామి వార్షికళ్యాణోత్సవం ఘనంగా జరపనున్నట్లు దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఆలయ ఈవో కె చంద్ర తేజ, దేవాలయ అర్చకులు పులఖండం గిరిబాబు, పులఖండం విజయబాబు తెలియజేశారు. 26 న రాత్రి సంకల్పం, 27 న ఉదయం ధ్వజారోహణం, అదేరోజు సాయంత్రం స్వామి వారి ఊరేగింపు జరపనున్నట్లు వారు తెలిపారు. మల్లవరపువారి వీధిలో ఎదురు సన్నాహం, రాత్రి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవం గా నిర్వహించడం జరుగుతుందన్నారు.

28 న స్థాలీపాకం, అదేరోజు మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్నసమారాధన కార్యక్రమం ఉంటుందన్నారు. మార్చి 1 న ఉదయం నుంచి సాయంత్రం వరకు అర్థ ఏకాహం సదస్య మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 2 న గరుడ వాహన సేవ, పురవీధులలో స్వామివారి ఊరేగింపు, చోర సంవాదం జరపనున్నట్లు చెప్పారు. మార్చి 3 న ఉదయం ధ్వజావరోహణం, అదేరోజు సాయంత్రం డోలోత్సవం, మార్చి 4 న సాయంత్రం ద్వాదశ కలశార్చన, సప్త ప్రాకార సేవ, పుష్పయోగోత్సవం, దర్పణ దర్శనం వైభవం గా జరపనున్నట్లు వారు తెలియజేశారు. కాగా ఈ కార్యక్రమాలలో భక్తులు పాల్గొని తరించాలని వారు కోరారు.

# శాసనసభలో దివంగత మాజీ సభ్యులకు ఘన నివాళి

## - సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు





**నర్సీపట్నం, ఫిబ్రవరి 24 (మనసులో మాట)..** అమరావతి: ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల తొమ్మిదో రోజు మంగళవారం సభా కార్యక్రమాలు ప్రారంభం కాగానే ఇటీవల కన్నుమూసిన మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ రాజకీయ నేతలకు సభ ఘనంగా నివాళు లర్పించింది. గౌరవ శాసనసభ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాజీ సభ్యుల మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ సభలో సంతాప తీర్మానాలను ప్రవేశపెట్టారు. ప్రజా జీవితంలో వారు అందించిన విశేష సేవలను స్పీకర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. సభలో మాజీ ఎమ్మెల్యేల సేవలను స్మరించుకుంటూ.. ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి , విజయవాడ పశ్చిమ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రి శ్రీ ఆసిఫ్ పాషా , రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గుంటి వెంకటేశ్వర ప్రసాద్ గారి మృతి పట్ల స్పీకర్ సంతాపం తెలిపారు. అలాగే, విశాఖపట్నం జిల్లా పాకరాపేట మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గంటెల సుమన గారు, శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ గారు, పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మాజీ ఎమ్మెల్యే శ్రీమతి ఈలి వరలక్ష్మి గారు, మరియు ఎల్లవరం (ప్రస్తుత రంపచోడవరం) మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రత్నాబాయి గారి మృతి పట్ల సభ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఈ దివంగత నేతలందరూ చట్టసభల ద్వారా ప్రజలకు, రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేశారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. వారి మరణం రాష్ట్రానికి, వారి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం, మరణించిన ఈ ఏడుగురు నేతల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ సభలోని సభ్యులందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

# స్వర్ణాంధ్ర సాధనకు సంకల్పం తో కలిసి కృషి చేద్దాం

## - జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి, ఫిబ్రవరి 24 (మనసు లో మాట):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ 4 విధానం అమలు , ఆచరణ లలో అందరూ కలిసి రావాలని, సంపూర్ణ సహకారం అందించటం ద్వారా స్వర్ణాంధ్ర సాధనలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. సమాజంలో దిగువ స్థాయిలో ఉన్న ప్రజలను ఆర్థిక బలోపేతం చేసి పేదరికం లేని సమాజాన్ని స్థాపిద్దామని పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర ఏ 2047, ప్రణాళికల పై మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో క్లస్టర్ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్స్, డిస్టిక్ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్స్ , అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ లో భాగంగా పీ-4 విధానం అమలవుతుందని, అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దేలా అధికారులు కృషి చేయాలన్నారు. సమాజంలో దిగువ స్థాయిలో ఉన్న ప్రజలను పైకి తీసుకొచ్చేందుకు ఉన్నత స్థాయిలో ఉన్న ప్రజలు ముందుకు రావాల్సి ఉందని, అలా చేసినట్లయితే ఆర్థిక అసమానతలు తొలగిపోతాయి, స్వర్ణాంధ్ర సాకారం అవుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఓ రామారావు, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, డిపిఓ సందీప్, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శచిదేవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

**బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాల లక్ష్యంగా ప్రత్యేక చర్యలు..**

జిల్లాలోని గ్రామాలను బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి పారుదల, గ్రామ/వార్డు సచివాలయ శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశుభ్రతను కనుచూపుమేర నిలుపుదల చేయడానికి 24 మండలాల్లో ప్రతి మండలానికి 5 గ్రామాలు చొప్పున ఎంపిక చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా రావికమతం, రాంబిల్లి, బుచ్చెయ్యపేట మండలాల పరిధిలో పనిచేస్తున్న ఎంపీడీఓలు, ఉప ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. గ్రామాలను పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా ఉంచడం, ప్రతి ఇంటి మరుగు దొడ్ల ను వినియోగం లోకి తీసుకురావడం, గ్రామంలోని అన్ని వీధిదీపాలు వెలిగేలా చూడడం, మురుగు కాలువలను శుభ్రపరచడం, తడి చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించి నాడేప్ పిట్స్‌లో వేయడం, ప్రతి ఇంటికి శుద్ధి చేసిన తాగునీరు సరఫరా చేయడం వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే గ్రామస్తులకు బహిరంగ మలవిసర్జన చేయవద్దని అవగాహన కల్పించాలని, పొడి చెత్త (ప్లాస్టిక్, పేపర్లు, పుస్తకాలు, ఇనుము, అల్యూమినియం తదితరాలు) స్వచ్ఛ రథం వాహనాలకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలను ప్రతి రోజు ఉదయం 7.00 గంటల నుంచి 10.00 గంటల వరకు, సాయంత్రం 4.00 గంటల నుంచి 6.00 గంటల వరకు నిర్వహించాలని గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయబడినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి సందీప్, జిల్లా గ్రామీణ నీటి పారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ అనిల్ కుమార్, జీఎస్‌డబ్ల్యూఎస్ సమన్వయ అధికారిణి మంజులవాణి, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులు, సహాయ ఇంజనీర్లు సంబంధిత సూచనలను తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

## అంతర్జాతీయ సమ్మిట్ లో అనుచిత ప్రవర్తనపై ధర్నా - బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు



**అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 24 (మనసులో మాట):** కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం అనకాపల్లి పట్టణం ప్రధాన కూడలి నెహ్రూ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వ్యవహరించిన తీరుకు నిరసనగా మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఓరుగంటి నాగమణి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ముందుగా పార్టీ జిల్లా కార్యాలయం నుంచి జెండాలు, బ్యానర్లు, ప్లే కార్డులు పట్టుకొని కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ నెహ్రూ చౌక్ కూడలికి ర్యాలీగా చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూ ప్రధాని మోడీ జీ టెక్నాలజీలో వస్తున్న నూతన వరవడిని అంది పుచ్చుకునే క్రమంలో ఏఐ సమ్మిట్ ను ఏర్పాటు చేశారన్నారు. ఈ అంతర్జాతీయ సమ్మిట్ లో 100 దేశాలకు చెందిన దేశాధినేతలు, ప్రపంచ టెక్ దిగ్గజాలు, టెక్నాలజీ మొటివేటర్లు ముఖ్యంగా ఏఐ నిపుణులు పాల్గొన్నారన్నారు. ఐక్యరాజ్యసమితి అధ్యక్షులు ఆల్టోనియో గుటేరస్, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిస్ ఎనాసియో సిల్వా, శ్రీలంక అధ్యక్షులు కుమార దిస్సనాయకే, ఫిల్లాండ్ ప్రధాని పెటేరి ఓర్పో అలాగే టెక్ దిగజాలు గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, సామ్ ఆల్ట్మాన్, దారియో ఆమోడెయి వంటి అతిరథ మహారథులు పాల్గొన్నారన్నారు. ప్రపంచ నేత మోడీజీ పిలుపుమేరకు సమ్మిట్ లో పాల్గొనడంతో భారత్ పేరు ప్రతిష్టలు మరింత పెరిగాయన్నారు. ఎలాగైనా దేశాన్ని నాశనం చేయాలని కంకణం కట్టుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను (గుండాలు) పంపించి రభస చేయించారని, త్వరలో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని పరమేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. అలాగే మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఓరుగంటి నాగమణి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు కార్యక్రమం చేపట్టమన్నారు. ఈకార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తేజస్విని, వైస్ ప్రెసిడెంట్ సంతోష్ కుమారి,అనురాధ, వైస్ ప్రెసిడెంట్ అర్జునమ్మ జిల్లా సెక్రటరీ వెంకటలక్ష్మి ,సీనియర్ నాయకులు పార్వతమ్మ, హైమవతి, మహిళ మోర్చా సభ్యులు, సీనియర్ నాయకుడు గల్లా రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కొండలను కొల్లగొడుతున్న

# గ్రావెల్ మాఫియా

## - కన్నెత్తి చూడని అధికార గణం

**ఎస్. రాయవరం, ఫిబ్రవరి24,(మనసులోమాట):** మండలంలోనిపలుగ్రామాల్లో ఎటువంటిఅనుమతులు లేకుండా కొండలపై గ్రావెల్ మట్టితవ్వకాలును జరుపుతున్నప్పటికి అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారంటూ పలుగ్రామల ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. వేమగిరి, పెద్దగుమ్ములూరు, కొత్తపోలవరం, కోరుప్రోలు గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకపోయినప్పటికి జెసిబిలుతో కొండలనుతవ్వి తరలించుకుపోతున్నారంటూ ఆగ్రామస్తులు తెలిపారు. ఫిర్యాదుచేస్తే మొక్కుబడిగా అధికారులువచ్చిపోతున్నారని, మైన్స్, రివెన్యూ, పోలీసు అధికారులు చర్యలు శూన్యమని ఆగ్రామస్తులు తెలిపారు. తిమ్మాపురం గ్రామంలో రాత్రికిరాత్రే గ్రావెల్ నుతరలించి ఖాళీస్థలంలోగుట్టలుగా వేసి అమ్మకానికిసిద్ధంగా ఉంచటం విశేషం. వందలాదిట్రాక్టర్లు గ్రావెల్ నుగుట్టలుగా నిల్వచేసినవారిపైచర్యలు తీసుకోవాలని ఆగ్రామస్తులు అధికారులుకు విజ్ఞప్తి చేసారు.

## అనకాపల్లి జిల్లా లో ఘనంగా

# నూకాంబిక అమ్మవారి శోభా యాత్ర



**అనకాపల్లి, ఫిబ్రవరి 24 (మనసు లో మాట):** ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పండుగ గా గుర్తించడం జరిగింది. అయితే అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అదేశాల మేర జిల్లా అంతటా నూకాంబిక అమ్మ వారి శోభా యాత్ర ఘనంగా ప్రారంభమయ్యింది. తొలుత చోడవరం నుంచి బయలుదేరి వడ్డాది, రావికవితం మీదుగా ఈ శోభా యాత్ర నర్సీపట్నం చేరుకుంది. మంగళవారం ఉదయం అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నర్సీపట్నం పట్టణం లో శోభాయాత్ర కొనసాగింది. ఈ శోభాయాత్ర కార్యాక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ చైర్మన్ పిల్లా నాగ శ్రీను ( గొల్లబాబు), ఆలయ సహాయ కమిషనర్ యాళ్ళ శ్రీధర్ తెలియజేశారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## భూమి పూజ చేస్తున్న జనసేన నేత మోల్లేటి వెంకట భోగేశ్వర రావు



**మునగపాక, ఫిబ్రవరి 24, మనసులో మాట..** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టబడినప్పటినుండి రాష్ట్రంలో రైతుల ప్రయోజనం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జనసేన నేత మోల్లేటి వెంకట భోగేశ్వర రావు అన్నారు.

నీటి నిలవలను అనూహ్యంగా పెంచడానికి సంవత్సరానికి రెండు పంటలు తీసే విధంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు నీరు నిలవచేసి వరి రెండు పర్యాయాలు సాగు చేయడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం రైతులకు ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని బొగేస్ అన్నారు. ఈ విధానంలో రైతులకు మేలు జరిగే విధంగా వాణిజ్య పంటగా, మరియు చేపల పెంపకం రైతులు చేపట్టే విధంగా ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. పంట పొలాల్లో 15 ఇంటూ 15 కొలతలతో నీటి గుంటకు కొబ్బరికాయలు కొట్టి భోగేశ్వరరావు ప్రారంభించారు. ఈ పథకం సక్రమంగా అమలు అమలు కావడానికి సహకరిస్తున్న ఎలమంచిలి శాసనసభ్యులు సుందర విజయకుమార్ కు భోగేశ్వరరావు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు భోగేశ్వరరావు 50 మందికి కూల్ డ్రింక్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ శివ, టెక్నికల్ అసిస్టెంట్ శివాని, ఫీల్డ్ అసిస్టెంట్ గోవిందా జోగినాయుడు, మే ట్లు పూర్ణచందర్రావు, కనక, సంతోషి, ధనలక్ష్మి, రోకరత్నం పలువురు పాల్గొన్నారు.



## 27, 28 తేదీల్లో యూ.చీడిపాలెం,మటం భీమవరం పంచాయితీలలో ఎమ్మెల్యే పర్యటన

కొయ్యూరు, ఫిబ్రవరి 24(మనసులో మాట): అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు, పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఈ నెల 27, 28 తేదీల్లో కొయ్యూరు మండల పరిధిలోని యూ. చీడిపాలెం, మటం భీమవరం పంచాయితీలలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలకు ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు, సర్పంచ్‌లు, వివిధ అనుబంధ విభాగాల రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, గతంలో నామినేటెడ్ పదవులు స్వీకరించిన వారు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొయ్యూరు మండల పార్టీ అధ్యక్షులు బిడిజన అప్పారావు కోరారు.

## ప్రోటోకాల్ పాటించని ట్రైబల్ వెల్ఫేర్ డీఈ, జేఈలపై చర్యలు తీసుకోవాలి

**- కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్**




**కొయ్యూరు, ఫిబ్రవరి 24 (మనసులో మాట):**కొయ్యూరు మండలం మంప పంచాయతీ పరిధిలోని గొడుగులమ్మ బంధ గ్రామానికి రూ.4.50 కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిన పనులను ప్రోటోకాల్ పాటించకుండా ప్రారంభించారని కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ ఆరోపించారు.ఈ గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డోలిమోతలు అధికంగా ఉండటంతో రాకపోకలు కష్టసాధ్యంగా మారాయని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం అప్పటి అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు, అలాగే ప్రస్తుత జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తులతో కలిసి పలుమార్లు వినతిపత్రాలు అందజేసినట్లు చెప్పారు. అదేవిధంగా పాడేరు జిల్లా కలెక్టర్‌ను కలిసి గ్రామ ప్రజల ఇబ్బందులను వివరించినట్లు పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వం స్పందించి రోడ్డు మంజూరు చేసినట్లు తెలిపారు.అయితే ఇటీవల ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు చెందిన డీఈ, జేఈలు కొయ్యూరు ఎంపీపీ, మంప సర్పంచ్, వార్డ్ మెంబర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, కనీస ప్రోటోకాల్ పాటించకుండా రహస్యంగా పనులు ప్రారంభించడం ఆశ్చర్యకరమని విమర్శించారు. గత ప్రభుత్వ కాలంలో ఇలాంటి పరిస్థితులు చూడలేదని పేర్కొన్నారు.ట్రైబల్ వెల్ఫేర్ శాఖ డీఈ, జేఈలు కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై పనులు ప్రారంభించడంలో ఉన్న ఉద్దేశ్యం ఏమిటో స్పష్టత లేదని, ఇది ప్రజా ప్రతినిధులను అవమానించే చర్యగా భావిస్తున్నామని తెలిపారు.ఈ వ్యవహారంపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి, సంబంధిత ట్రైబల్ వెల్ఫేర్ డీఈ, జేఈలపై తగిన చర్యలు తీసుకోవాలని కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ డిమాండ్ చేశారు.

## మొల్లేటి జీవన సింధూర పుట్టినరోజు సందర్భంగా ఉపాధి శ్రామికులకు అన్న సమారాధన

**- భోజనాలు వడ్డిస్తున్న జనసేన నేత మొల్లేటి వెంకట భోగేశ్వర రావు**



**మునగపాక, ఫిబ్రవరి 24, మనసులో మాట..** పార్టీ పల్లి బాపూజీ యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు, జనసేన నేత మొల్లేటి వెంకట భోగేశ్వరరావు కుమార్తె జీవన సింధూర పుట్టినరోజు సందర్భంగా పాటి పల్లి ఆవ లో ఉపాధి పనులు చేపడుతున్న ఉపాధి శ్రామికులకు సుమారు 70 మంది కి భోగేష్ భోజనాలు ఏర్పాటు చేశారు. ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న భోగేశ్వరరావు భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆకలితో ఉన్న అన్నార్తులను ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. మహాత్మా గాంధీ జయంతి వర్ధంతి సందర్భంగా ప్రతి ఏట పేదలకు బట్టలు, బియ్యం, పండ్లు, కూరగాయలు అందిస్తూ తన సేవా భావాన్ని చాటుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ గోవిందా, జోగి నాయుడు, మెట్లు పూర్ణచంద్రరావు, కనక, సంతోషి, ధనలక్ష్మి, నూకరత్న, జనసేన నేత ఆడారి భాస్కరరావు, కోయిలాడ లక్ష్మణరావు, కొయిలాడ రమణ, పలువురు ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు.

# దేశంలో యాదవులకు ప్రత్యేక గుర్తింపు..

**- జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు: బర్నికాన**



**కె కోటపాడు, ఫిబ్రవరి 24 (మనసులో మాట) :** మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలను ఇప్పటికీ గ్రామాల్లో ఆచరించడం మనకి ఆ దైవం ఇస్తున్న శక్తి అని అనకాపల్లి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు బర్నికాన సాయినాథ బాబురావు అన్నారు. మండలంలో ఆర్లే గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శీముసిరి ఇలవేల్పు గంగాదేవి గోవ పండుగ వైభవంగా జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా యాదవ సంఘం పెద్దలు భరణికనా బాబురావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా తాతారావు, మాడుగల నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు మొల్లి సన్నిబాబు, ఉపాధ్యక్షులు నంబారు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు. ఆర్లే గ్రామ యాదవ సంఘం ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాలువల తో సన్మాన, సత్కారం చేశారు. అనంతరం బర్నికాన మాట్లాడుతూ మన యాదవ కులానికి, సంఘానికి దేశంలో గొప్ప గుర్తింపు ఉందని, అలాగే మన పెద్దలు పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలను ఇప్పటికీ మనం కొనసాగించుకోవడం పూర్వజన్మ సుకృతం అని అలాగే ఆ భగవంతుడు మనకి ఎల్లవేళలా శక్తిని ప్రసాదిస్తుందని అన్నారు. అలాగే గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని, వివిధ గ్రామాల్లో సంఘాల ద్వారా నియోజకవర్గ స్థాయి నాయకుల ద్వారా మన ప్రాంత సమస్యలు పరిష్కారం కొరకు నా సాయి శక్తుల కృషి చేస్తానని బర్నికాన బాబురావు అన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు మొల్లి సన్నీ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ ఏ గ్రామాల్లో ఎలాంటి సమస్యలైనా నా దృష్టికి తీసుకు వస్తే జిల్లా నాయకులకు తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం గంగాదేవి గోవ పండుగకు సంబంధించి పందిరికి భక్తులు మొక్కుకున్న బెల్లపుదిమ్మలు, అరటి గెలలు కొబ్బరి గెలలు, ధనము, బంగారపు, వెండి, వివిధ వస్తువులు అలంకరించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్లే యాదవ సంఘం సీమునరి వెంకటరమణ, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగనవాడీల సమస్యలు పరిష్కరించాలి

**- ఐసీడీఎస్ కార్యాలయం ముందు రిలే నిరాహారదీక్ష**



**హుకుంపేట ఫిబ్రవరి 24 (మనసులు మాట)..** మండలంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగనవాడీ కార్యకర్తలు మంగళవారం రిలే నిరాహారదీక్ష చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో అంగనవాడీల సమస్యల పరిష్కారం కోరుతూ 42 రోజుల పాటు సమ్మె నిర్వహించినప్పటికీ, అప్పట్లో ఇచ్చిన హామీలను ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయకపోవడం వల్ల ఈ నిరసనకు దిగినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం హుకుంపేట మండల కార్యదర్శి వి. లక్ష్మణరావు మాట్లాడుతూ, అంగనవాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగనవాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని, మినీ అంగనవాడీలను మెయిన్ అంగనవాడీలుగా మార్చాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, అలాగే ప్రమోషన్లు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు టీ. అప్పలకొండ, పాడాల్ జి. కొండమ్మ, జి. అప్పలకొండమ్మ, డి. రాధిక, డి. వసంత, వి. విజేత తదితరులు పాల్గొన్నారు.

# జీడి రైతుల సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలి

**- జీడి పిక్కకు కేజీ 200/ రూపాయలు ఇవ్వాలి**




**వి మాడుగుల ఫిబ్రవరి 24 (మనసులో మాట)..** మాడుగుల మండలం జాలంపల్లి పంచాయతీ లో జాలంపల్లి. రావిపాలెం. సిరిపూరం.గోప్పురు. పిట్టగెడ్డ.గ్రామాలలో కేజీ జీడీ పిక్కలకు ప్రభుత్వ మద్దతు ధర 200/ రూ,,ఇవ్వాలని ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాలు ద్వారా కోనుగోలు చేయాలని. దీనిపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి గిట్టు బాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జాలంపల్లి పంచాయతీ లో గిరిజనులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు విరిగి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం ఐదోవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి. ఇరట.నరసింహమూర్తి. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కే. భవాని. పల్గోని మాట్లాడారు. జీడి పిక్కలు 80 కేజీల బస్తా 18000 మద్దతు ధర ఇవ్వాలి. రాష్ట్రంలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. జీడి పంట విస్తరణకు మరియు నిర్వహణకు గతంలో ఇచ్చిన రాయితీలు పునరుద్ధరించాలి. జీడి తోటలలో అంతర కృషి పరికరాలు ఉచితంగా రైతులకు అందించాలి. జీడి పరిశోధన కేంద్రాలు ప్రాంతాల వారీగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసిన నాణ్యమైన మొక్కలు రైతులకు అందించాలి. ఉపాధి హామీ పథకం ద్వారా జీడి తోట అభివృద్ధికి రైతులకు జీడి తోటలలో పనులు కల్పించాలి. జీడి పంటకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించాలి. రైతు వారి సాగు విస్తీర్ణం నమోదు చేసి జీడి పంటకు వాతావరణ భీమా అమలు చేయాలి. జీడిపంట ప్రాంతాల్లో జీడి పిక్కలు జీడి పండ్లు ప్రోసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని జీడి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్ట పోతు న్నారని తెలిపారు ప్రభుత్వం వరి, చెరకు, పత్తి మొదలగు పంటలకు మద్దతు ధర ప్రకటిస్తుందని కాని జీడి పంటకు మాత్రం ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించక పోవడం అన్యాయమన్నారు అసెంబ్లీ సమావేశాల్లో జీడీ మద్దతు ధర మార్కెట్ సౌకర్యం కోసం చర్చించాలని కోరారు.జీడీ పంటకు నిలకడగా ధర ఉండక పోవడంతో జీడిపిక్కల పంట సమయంలో వ్యాపారులు రైతులకు ధర తగ్గించి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేసారు మార్కెట్ ధరలను పరిగణనలోకి తీసుకొని జీడి రైతులకు న్యాయ మైన ధర చెల్లించి, రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు మన దేశంలో జీడి సాగులో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందన తెలిపారు ఈ కార్య క్రమంలో కటిక. దేముడు. గిన్నిపల్లి సన్యాసమ్మ. చెప్పాడ. మారయ్య. కటిక.శాంతి. గణేష్. లింగరాజు. బోడిదొర. రైతులు తదితరులు పాల్గొన్నారు

# మెంబర్ షిప్ టూ లీడర్ షిప్ - ఉద్యమ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- జనసేన నాయకులు అవనాపు విక్రమ్ జెన్ - జీ తరాన్ని పార్టీ కి దగ్గర చేయాలి - పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులైన ప్రతీ ఒక్కరికీ ఉద్యమి సభ్యత్వాన్ని అందించాలి - జనసేన నాయకురాలు డా.అవనాపు భావన**



**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట) ఫిబ్రవరి 24:** ఈ నెల 26వ తేదీ నుండి జనసేన పార్టీ చేపట్టనున్న మెంబర్ షిప్ టూ లీడర్ షిప్ ఉద్యమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన నాయకులు అవనాపు విక్రమ్, డాక్టర్ భావన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం విజయనగరం బాలాజి నగర్ లోని అవనాపు విక్రమ్ కార్యాలయంలో జనసేన శ్రేణులతో సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంసిద్ధం చేయడంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులకు అవనాపు విక్రమ్ దిశా నిర్దేశం చేశారు. సభ్యత్వ నమోదు ఏ విధంగా చేయాలి, ఎలా ముందుకు సాగాలి, పార్టీ మార్గదర్శకాలు ఎలా ఉన్నాయి తదితర అంశాలను వివరించారు. జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణెదల పవన్ కళ్యాణ్ పార్టీని బలోపేతం చేసేందుకు త్రిశూల వ్యూహాన్ని రచించారని, అందులో భాగంగా ప్రతీ సభ్యున్ని నాయకునిగా తీర్చిదిద్ది పార్టీకి పటిష్టమైన నాయకత్వాన్ని అందించాలని సంకల్పించారని అన్నారు. ఉద్యమి, సాధక్, ప్రధాతల ద్వారా పార్టీకి అదనపు బలాన్ని సమకూర్చేందుకు పవన్ కళ్యాణ్ గారు అడుగులు ముందుకు వేసుస్తున్నారని అన్నారు. ఉద్యమం సాగించే వారే ఉద్యమి, అటువంటి ఉద్యమి లనుండే నాయకుల ఆవిర్భావం జరుగుతుందని అవనాపు విక్రమ్ అభిప్రాయపడ్డారు. జెన్ – జీ తరం అందరూ జనసేన లో ఉద్యమిలుగా ఉద్యమించే విధంగా, వారికి సభ్యత్వాలను కల్పించాలని అన్నారు. అధికారంలో ఉండి కూడా తన సొమ్ము కోట్లాది రూపాయలను ప్రజా సంక్షేమం కోసం వినియోగించే గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ ని, అటువంటి నాయకుని, నాయకత్వంలో పనిచేయడం ఓ వరమని కితాబు ఇచ్చారు. కార్యకర్తకు ప్రమాదాల వల్ల కష్టం కలిగినా, వారి కుటుంబాలకు నష్టం వాటిల్లినా ఆదుకునేందుకు రూపొందించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం వలన సంఘంలో గౌరవం, కుటుంబంలో భద్రత లభిస్తాయని అన్నారు. జనసేన పార్టీ పై అభిమానం, పవన్ కళ్యాణ్ పట్ల ప్రేమ, పార్టీ సిద్ధాంతం మీద గౌరవం ఉన్న వారిని ఉద్యమిలుగా నమోదు చేయాలని అన్నారు. విజయనగరం నుండి గౌరవ ప్రదమైన సభ్యత్వాల సంఖ్యను నమోదు చేసే విధంగా సమిష్టి కృషి చేయాలనిపార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు డాక్టర్ అవనాపు భావన మాట్లాడుతూ మెంబర్ షిప్ డ్రైవ్ జరిగే రెండు వారాలు కీలకమైనవని అన్నారు. జనసైనికులు, వీర మహిళలు, సాధక్ లు కలసికట్టుగా ముందుకు సాగి, విజయనగరం నుండి అత్యధిక సభ్యత్వ నమోదు చేయాలని పిలుపు నిచ్చారు. మెంబర్ షిప్ డ్రైవ్ సమయంలో ఎదురైన చాలెంజ్ లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ కార్యాచరణతో సిద్ధం కావాలని హితవు పలికారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, శ్రవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులైన ప్రతీ ఒక్కరికీ ఉద్యమిగా సభ్యత్వాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.




# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

**కోటవురట్ల (మనసులో మాట) ఫిబ్రవరి24:** కోటవురట్ల మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు కోటవురట్ల ఎంపీడీవో చంద్రశేఖర్ సోమవారం తెలిపారు. మంచినీటి బోర్లు మరమ్మతులకు గురైతే మెకానిక్స్ ఆటోలో వెళ్లి రిపేర్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకోసం క్రాష్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామన్నారు. మంచి నీటి బోర్లు విడిభాగాలను అందుబాటులో ఉంచామన్నారు. 25 పంచాయతీల్లో తాగునీటి సమస్యపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. తాగునీటికి సంబంధించిన సమస్యలు ఉంటే తక్షణం తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మంచినీటి పథకాలు మరమ్మత్తులకు గురైతే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. మండలంలో 449 చేతి బోర్లు కండిషన్ లో ఉన్నాయన్నారు.

# అంగన్వాడీ సమస్యల పరిష్కారానికి రెండో రోజు రిలే నిరాహార దీక్ష




కొయ్యూరు ఫిబ్రవరి 24 (మనసులో మాట): అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష అల్లూరి జిల్లా లోని కొయ్యూరు మండల కేంద్రంలో రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎస్ సూరిబాబు, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు అచ్చియమ్మ, ముత్యాలమ్మలతో పాటు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు దీక్షలో పాల్గొన్నారు.దీక్షలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు గౌరవ వేతనాలు పెంపు, ఉద్యోగ భద్రత కల్పన, మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు.రెండవ రోజు దీక్షలో ఆయాలు పాల్గొని తమ ఐక్యతను చాటారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.

# మంచి ఉపన్యాసకులుగా తయారవ్వాలి..

**జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మిరియాల కృష్ణారావు**



**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి :(మనసులోమాట):** ఫిబ్రవరి 24:విద్యార్థులు మంచి ఉపన్యాసకులుగా తయారు కావాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మిరియాల కృష్ణారావు అన్నారు.విద్యతో పాటు విలువలు, నైతికత, సామాజిక బాధ్యత అలవర్చుకున్నప్పుడే నిజమైన వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం వక్త పోటీలను ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ యువత మంచి ఆలోచనలు,మంచి అలవాట్లు పెంపొందించుకోవాలని సూచించారు.సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని తెలిపారు.ఆ కళాశాల ప్రిన్సిపాల్ పి. మల్లేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సేవాభావం, మానవీయ విలువలను అలవర్చుకోవాలని సూచించారు.ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు ఎస్.దీప్తి,బి.శార్వాణిలకు బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల తెలుగు అధ్యాపకులు విజయేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తేనెల తెలుగు కు ఉజ్వల భవిష్యత్తు

**- వెంపరాల వెంకట లక్ష్మీ శ్రీనివాసమూర్తి**




**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట ):** ఫిబ్రవరి 24::తెలుగే పరమపద సోపానమని , తేనెల తెలుగు ఉజ్వల భవిష్యత్తు ఉందని, న్యూఢిల్లీకి చెందిన శ్రీ వాగ్దేవి కళా పీఠం వ్యవస్థాపకులు వెంపరాల వెంకట లక్ష్మీ శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు .తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురజాడ పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో తెలుగు భాషా ప్రాశస్త్యం అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు .మాతృభాష మాటల వారధి మాత్రమే కాదనిముందుకు నడిపే సారథి అని అన్నారు.భాష సజీవం కావాలంటే అందరికీ అర్థమయ్యేలా కొత్త పదాలు సృష్టించుకోవాలని ఇంగ్లీషు లేకపోతే మనుగడలేదు అనే భావదాస్యం పోవాలని, తెలుగు భాష పై పట్టు సాధిస్తే లెక్కకు మిక్కిలి అవకాశాలు వస్తాయని ఇంగ్లీషు లేకపోతే మనుగడలేదు అనే భావదాస్యం పోవాలని అన్నారు.సమితి అధ్యక్షుడు గురు ప్రసాద్ మాట్లాడుతూ అమ్మ పాలతో నరనరాల్లో నిండినదే అమ్మ భాష అని, మనిషికి ఆయువుపట్టు, ప్రాణవాయువు భాష మాత్రమేనని, తెలుగు భాష కీర్తిని హిమాలయ శిఖరాగ్రాన నిలిపిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని , అలాంటి పవిత్రమైన మధురమైన భాషను ముందు తరాలకు వారసత్వంగా అందజేయడం అందరి బాధ్యత అన్నారు . ఈ సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు . శ్రీనివాసమూర్తిని ఘనంగా సత్కరించారు .ఈ సమావేశంలో సమితి సలహాదారు ముళ్ళపూడి సుభద్ర దేవి , జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకులు డాక్టర్ ఎం వి ఆర్ కృష్ణాజీ ,పాఠశాల కరస్పాండెంట్ ఎం స్వరూప, ప్రధానోపాధ్యాయులు పూడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పోలిపల్లి అమ్మవారి జాతర

**మునగపాక..** మండలంలోని తోటాడ పంచాయతీ,గవర్ల అనకాపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ పోలిపల్లి అమ్మవారి వార్షిక పండగ మహోత్సవశీ అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉదయం నుంచి అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు.ఆలయ చైర్మన్ బుద్ధ రవి పర్యవేక్షణలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.భారీ అన్న సమారాధాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని వడ్డించారు.సమీప గ్రామాల భక్తులు వందలాదిగా తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు పి అనంతరావు సత్కరించారు. అలాగే మరిడిమాంబ అమ్మవారి ఆలయ ప్రారంభ సందర్భంగా మనసులో మాట ప్రతినిధి మల్ల రామును గ్రామ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు నిర్వాహకులు ఘనంగా సత్కరించి అమ్మవారి పటాన్ని అందజేశారు.పంచాయతీ వార్డు సభ్యులు పూజలో పాల్గొన్నారు.

# ఘనంగా ఉమ్మలాడ శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం

అమ్మవారిని దర్శించుకుంటున్న కరణం ధర్మశ్రీ



మునగపాక , ఫిబ్రవరి 24, మనసులో మాట
మండలంలో గల ఉమ్మలాడ గ్రామంలో శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కరణం ధర్మశ్రీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మ శ్రీ కిఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. వేకుజామునుండే పెద్ద ఎత్తున భక్తుల తరలించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన వైఎస్ఆర్సిపి నాయకుడు మొల్లేటి వినోద్, ఎంపీటీసీ మొల్లేటి నారాయణరావు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 28 లోపు జీవన ప్రమాణ పత్రాల సమర్పణ తప్పనిసరి

జిల్లా ఖజానా మరియు గణాంక అధికారి వి.ఎల్. సుభాషిణి



**అనకాపల్లి, ఫిబ్రవరి 24(మనసు లో మాట):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ దారులందరూ తమ జీవన ప్రమాణ పత్రాలు (లైఫ్ సర్టిఫికెట్స్)ను ఈనెల 28 లోపు తప్పనిసరిగా సమర్పించాలని జిల్లా ఖజానా మరియు గణాంక అధికారి వి.ఎల్. సుభాషిణి తెలిపారు. పెన్షన్ నిలిచి పోకుండా ఉండేందుకు, పెన్షన్ దారులు జీవన ప్రమాణ యాప్ ద్వారా తమ మొబైల్ ఫోన్ ద్వారా గాని, సమీప పోస్ట్ ఆఫీసులు, బ్యాంకులు, ఉప ఖజానా కార్యాలయాలు లేదా జిల్లా ఖజానా కార్యాలయం ద్వారా గాని సకాలంలో జీవన ప్రమాణ పత్రాలను సమర్పించుకోవాలని సూచించారు.
అనారోగ్యంతో బాధపడుతున్న పెన్షన్ దారులు సంబంధిత ఖజానా అధికారుల కు సమాచారం అందించిన పక్షంలో, అధికారులు వారి నివాసానికి వచ్చి జీవన ప్రమాణ పత్రాలను స్వీకరించే ఏర్పాట్లు చేస్తారని తెలిపారు. అలాగే బయోమెట్రిక్ సమస్యలు ఎదురైన వారు నేరుగా సంబంధిత ఖజానా కార్యాలయంలో జీవన ప్రమాణ పత్రాన్ని సమర్పించవచ్చని తెలిపారు.
కావున పెన్షన్ దారులందరూ ఈనెల 28 లోపు జీవన ప్రమాణ పత్రాలను సమర్పించి తమ పెన్షన్ సకాలంలో అందుకొనుటకు సహకరించాలని జిల్లా ఖజానా మరియు గణాంక అధికారిణి సుభాషిణి కోరారు.

# రెవెన్యూ సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

ప్రజలకు పారదర్శక సేవలందించడమే లక్ష్యం - జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్






**పాడేరు రూరల్ (పోలవరం), ఫిబ్రవరి 24 మనసులో మాట:** రెవెన్యూ శాఖలో పనితీరును మెరుగుపరచి ప్రజలకు పారదర్శక సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సిబ్బంది పనితీరును అంచనా వేయనున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం రంపచోడవరం నుంచి పాడేరుపోలవరం జిల్లాల రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్, రెవెన్యూ నిర్వహణపై కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ సేవలు పొందిన అనంతరం ప్రజలకు వచ్చే కాల్స్‌లో నెగటివ్ ఫీడ్‌బ్యాక్ నమోదైతే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మ్యుటేషన్లు, ఎఫ్-లైన్ సర్వేలు, రేషన్ పంపిణీ వంటి కీలక అంశాలపై తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. పరిపాలనలో వేగం పెంచేందుకు తహసీల్దార్ కార్యాలయాల్లో ఉన్న పాత రికార్డులన్నింటినీ తక్షణమే స్కానింగ్ చేసి డిజిటలైజేషన్ చేయాలని ఆదేశించారు. ఇకపై అన్ని ఫైళ్లను కేవలం 'ఇ-ఆఫీస్' ద్వారానే పంపాలని, ఫిజికల్ ఫైళ్లకు స్వస్తి పలకాలని స్పష్టం చేశారు. అవసరమైన అన్ని డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు.
గ్రామాల్లో డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాలకు సంబంధించిన( ఈ-కేవైసీ ) ప్రక్రియను పెండింగ్ లేకుండా వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే జరుగుతున్న రీ-సర్వేలో ఎటువంటి తప్పులు దొర్లకుండా సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రీ-సర్వేకు సంబంధించిన సిబ్బంది సందేహాలను నివృత్తి చేయడంతో పాటు పనిలో నాణ్యత పెంచేందుకు జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక వర్క్‌షాప్‌లు నిర్వహించాలని నిర్ణయించారు.
ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, రెవెన్యూ సేవలను ఎటువంటి జాప్యం లేకుండా అందించడమే ఈ సంస్కరణల ప్రధాన ఉద్దేశమని ఉన్నతాధికారులు తెలిపారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.ఎస్. లోకేశ్వరరావు, రెండు జిల్లాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# వర్షానికి గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోకి నీరు

- విద్యార్థులుఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బందులు
- పాఠశాల ఆవరణలో చేరిన నీరును పరిశీలిస్తున్న ఎంపిటిసి బాలకృష్ణ



**హుకుంపేట ఫిబ్రవరి 24 మనసులు మాట..** హుకుంపేట మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల01 ప్రాంగణంలోకి నీరు చేరింది. పాఠశాల ఆవరణలో నీరు నిలిచిపోవడంతో విద్యార్థుల ప్రార్థనలకు, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.
నీరు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడం వల్ల పాఠశాల పరిసరాల్లో వర్షపు నీరు నిల్వ ఉండిపోయింది. ఈ కారణంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలకు వెళ్లి రావడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డ్రైనేజీ కాలువ పూర్తి స్థాయిలో లేకపోవడం, అలాగే డ్రైనేజీ కాలువల సమీపంలో షాపుల నిర్మాణం జరగడం వల్ల మురుగునీరు వెళ్లేందుకు దారి లేక పాఠశాలల్లోకి చేరి సమస్యగా మారిందని స్థానికులు తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కోట్నాపల్లి ఎంపీటీసీ ఎస్. బాలకృష్ణ సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. వెంటనే అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను సరిచేసి, మురుగునీరు పాఠశాల వైపు వెళ్లకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరారు.

## మార్చి 4 న గొర్రెలు మేకలు సమస్యలు పరిష్కారం కోసం

# చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలి

ఏపీ గొర్రెలు మేకలు పెంపకందార్ల సంఘ రాష్ట్ర అధ్యక్షులు గంటా శ్రీరామ్ పిలుపు




**అనకాపల్లి, ఫిబ్రవరి 24 (మనసు లో మాట):** రాష్ట్రం లో గొర్రెలు మేకలు పెంపకం దారుల సమస్యలు పరిష్కారం చేయాలని మార్చి 4 న విజయవాడలో జరిగే ధర్నా లో పాల్గొని జయప్రదం చేయాలని పెంకందారులను ఆంధ్రప్రదేశ్ గొర్రెలు మేకలు పెంపకందారుల సంఘం రాష్ట్ర అద్యక్షులు గంటా శ్రీరామ్, జిల్లా కార్యదర్శి గోకాడ దేముడునాయుడు పిలుపు నిచ్చారు. మంగళవారం అనకాపల్లి దొడ్డి రామానాయుడు భవన్ లో వారు మాట్లాడుతూ ప్రతి పెంపకందారునికి 50 శాతం సబ్సిడీతో ఐదు లక్షలు రుణం ఇచ్చే విధంగా బడ్జెట్లో నిధులు కేటాయించాలని, పశువైద్యశాలలు, ఆర్ బి కె లలో ఖాళీగా ఉన్న డాక్టర్లు, సిబ్బంది పోస్టులన్నీ భర్తీ చేయాలని, గొర్రెలు మేకలన్నిటికీ ఉచిత ఇన్సూరెన్స్ ద్వారా పశు నష్టపరిహారం 10,000 ఇవ్వాలని, సంవత్సరానికి నాలుగు సార్లు నట్టల నివారణ మందులు అన్ని రకాల టీకాలు ఇవ్వాలని వారన్నారు. అలాగే గొర్రెల సహకార సంఘాలకు ఎన్ సిడిసి ఇచ్చిన 88 కోట్ల నిధులను విడుదల చేయాలని, 90 శాతం సబ్సిడీ తో ఉపాధి హామీ నిధులతో షెడ్లు నిర్మించాలి. మందలను నిలుపుకోవడానికి వలలు ఇవ్వాలి. 50 సంవత్సరాలు నిండిన పెంపకందారునికి పెన్షన్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.
పశు వైద్య కేంద్రాల్లో నెలకు పదివేల రూపాయల విలువైన నాణ్యమైన మందులు ఇవ్వాలని, గొర్రెల పెంపకం దారుల రక్షణ కోసం కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం వలె సామాజిక రక్షణ చట్టం తేవాలిని. పెంపకం దారులకు ఎక్స్‌గ్రేషియా పథకాన్ని పునరుద్ధరించి ప్రమాదంలో మరణిస్తే 20 లక్షలు సాధారణ మరణాలకు 10 లక్షలు రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మన బాల రాజేష్, గొర్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు

# అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం

- బాక్సైట్ నివేదిక పై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి
- బాక్సైట్ తవ్వకాలను వ్యతిరేకిస్తూ గిరిజన సలహా మండలి (టీపీసీ)లో తీర్మానం చేయాలి
- మార్చి 2న పెదబయలు ఎమ్మార్వో, ఎంపీడీవో ఆదివాసీ ప్రతినిధి బృందం వినతి పత్రం సమర్పణ కు నిర్ణయం

**పెదబయలు ఫిబ్రవరి 24 మనసులో మాట :** అల్లూరి సీతారామరాజు జిల్లా అఖిలపక్ష సమావేశం పెదబయలు గిరిజన భవనంలో నిర్వహించిన లిరౌండ్ టేబుల్ సమావేశంలో జెడ్పిటిసి కూడా బోశీజు బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి సభాధ్యక్షులుగా జంపారంగి సునీల్ వహించారు. ఈ సమావేశంలో వివిధ పార్టీలు ప్రజాసంఘ నాయకులు మాట్లాడుతూ,రౌండ్ టేబుల్ సమావేశం లో పాల్గొన్న ఆదివాసీ, ప్రజా సంఘాలు, స్వచ్చంద సంస్థలు చర్చించి ఏకగ్రీవంగా అమోదించారు. బాక్సైట్ తవ్వకాల జోలికి వస్తే సహించేది లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఈ అంశంపై స్పష్టమైన ప్రకటన చేయాలని,ఆదివాసీ లకు నూరు శాతం రిజర్వేషన్ బిల్లు ను అసెంబ్లీ లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ ఎమ్మెల్యేలు గిరిజన సలహా మండలి (టీఏసీ)లో బాక్సైట్ తవ్వకాలను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేశారు. అరకు-చింతపల్లి అటవీ ప్రాంతంలోని 6 బ్లాకులు (చింతపల్లి, సప్పర్ల, అనంతగిరి, గుర్తేడు, గూడెం, కాటంరాజ్ కొండలు)లో సుమారు 615 మిలియన్ టన్నుల బాక్సైట్ నిల్వలు ఉన్నాయని,



ఏపీఎండీసీ పేరిట లీజులు మంజూరు చేసి మైనింగ్ పునఃప్రారంభించాలని సిఫారసు చేసినట్లు తెలిపారు. ఏపీఎండీసీ చర్యలపై ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటన చేయాలని పునరుద్ఘాటించారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన కేంద్ర క్రిటికల్ మినరల్స్ పాలసీ (సీఎంసీ)లో బీచ్ సాండ్ మరియు బాక్సైట్ తవ్వకాలను భాగం చేశారని, బీచ్ సాండ్ మైనింగ్ కోసం అధానీ గ్రూప్ యొక్క అల్లూవియల్ హెవీ మినరల్స్ డెవలపర్లకు అప్పగించారని వెల్లడించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో బాక్సైట్ మైనింగ్‌ను కూడా కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి మోడీ ప్రభుత్వం ఒత్తిడి చేస్తున్నట్లు ఆరోపించారు. బాక్సైట్ తవ్వకాలతో రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడులు మరియు 60 వేల ఉద్యోగాలు వస్తాయని చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని, ఇది భ్రమలు కల్పించడానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని విమర్శించారు.
ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మానపడాల్, గిరిజన సమాఖ్య జిల్లా కూడా రాధాకృష్ణ,మాజీ ఎంపీపీ సలంగి ఉమామహేశ్వరరావు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గంప రాయి. సూరయ్య,మాజీ ఎంపీపీ. జెర్సింగి.సూరి నారాయణ,మాజీ ఎంపీపీ.చల్లంగి.ఉమామహేశ్వరరావు,గోమంగి మాజీ సర్పంచ్. పాంగి.సింహాచలం,జనసేన పార్టీ కూడా. కృష్ణబాబు, ఆదివాసి గిరిజన సంఘం పూర్వ అధ్యక్షులు.బొండా.సన్నీ బాబు,ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి.గంగాధరం, ఆదివాసి గిరిజన సంఘం పెదబయలు మండల అధ్యక్షులు.జంపరంగి.సునీల్ కుమార్, వైసిపి పార్టీ నాయకులు దన రాజు,కాంగ్రెస్ పార్టీ చిట్టి ప్రభాకర్, పి.మాధవరావు,వి.ఆనందు,పి. కృష్ణారావు,రసగుల్లా.ధనలక్ష్మి,కొంట. నవీన పాల్గొనడం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## భారత నిర్మాణ సేవ ట్రస్ట్ ద్వారా

# 100 మందికి కంటి పరీక్షలు

**వి మాడుగుల ఫిబ్రవరి 24 (మనసులో మాట)..** మాడుగులొభారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉదయం పాలకేంద్ర భవనంలో విశాఖకు చెందిన శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో మంగళవారం ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మాడుగుల నుండే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి సుమారు 100 మంది దాకా వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. సుమారు 50 మందికి కంటి ఆపరేషన్లు పడతాయని గుర్తించి వారికి ఉచితంగా ఆపరేషన్లు జరిగే విధంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ 396 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆయనతోపాటు భరతమాత చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు హరిచందన. గ్రామ సర్పంచ్ యడ్ల కళావతి. ఉపసర్పంచ్ జవ్వాది వరహాలు. అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య ఐవీఎఫ్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు. మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు. మేనేజర్ అరుణ్ కుమార్. సిబ్బంది దేవి. తో పాటు భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యులు గౌరీపట్టపు మహేష్ కుమార్. పుట్టా బలరాం. దొడ్ల సుబ్బరత్నమ్మ.పేలూరి కృష్ణారావు. సాధన శ్రీను. గూడెపు శ్రీను. మేస్త్రి సూరిబాబు. పెద పాటి నాగు. యాదగిరి గోవింద్. ఎస్ అశోక్. సిహెచ్ మధు. ఆప్తాలిక్ అసిస్టెంట్ పి నాగలక్ష్మి. పాల్గొన్నారు

# ప్రజలు దైవభక్తిని పెంపొందించుకోవాలి



**చీడికాడ, ఫిబ్రవరి 24, (మనసులో మాట)..** ప్రజలు దైవభక్తిని పెంపొందించుకోవాలని మాడుగుల నియోజవర్గం టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు కోరారు. మండలంలో చిన గోగాడ గ్రామంలో ఆభయాంజనేయ స్వామి తీర్థమహోత్సవం కార్యక్రమం మంగళవారం జరిగింది ఈ సందర్భంగా కూటమి నాయకులతో కలిసి తీర్థ మహోత్సవంలో పైలా ప్రసాదరావు పాల్గొని శ్రీ అభయాంజనేయ స్వామికి పూజలు చేశారు ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు పడాల అప్పలనాయుడు, గొర్లి రాజు బాబు, అద్దిపల్లి ముత్యాలు నాయుడు,, పడాల కన్నం నాయుడు పాల్గొన్నారు.

# మునగపాక శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆరవ వార్షికోత్సవ వేడుకలు

- కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు




**మునగపాక, ఫిబ్రవరి 24, మనసులో మాట..** నెల 26న మునగపాక మెయిన్ రోడ్డు పక్కన గల శ్రీ అయ్యప్ప స్వామి ఆరవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని నిర్వాహకులు ఆడారి కాశి బాబు తెలిపారు. గురువారం ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేకమైన పూజలు అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని, అదే రోజు సాయంత్రం ఐదు గంటల నుండి భాజాభజంత్రీలు కోలాటంలతో స్వామివారికి ఊంజల సేవలు నిర్వహించడం జరుగుతుందని అయ్యప్ప స్వామి భక్తులు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని ఆయన అన్నారు. ఈ కరపత్ర ఆవిష్కరణలో నిర్వాహకులు ఎం సత్యనారాయణ, కోనపల్లి రామ్మోహన్రావు, కాంద్రేగుల పరదేశి రావు, ఆడారి చంద్రమోహన్,నిర్వాహకులు పాల్గొన్నారు.

# 42 కేసులు ఉన్న నేరస్తుడు అరెస్ట్



**అనకాపల్లి టౌన్ ఫిబ్రవరి 24 మనసులో మాట:** ప్రభుత్వ పథకాల పేరుతో మహిళలను మోసం చేసి బంగారం దోచుకుంటున్న నేరస్థుడిని అనకాపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శ్రావణి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు డీఎస్పీ ఎం. శ్రావణి పర్యవేక్షణలో అనకాపల్లి టౌన్ పోలీసులు నిందితుడు ఎల్లమెల్లి వెంకట రమణ అలియాస్ కిషోర్ అర్జునరావును రైల్వే స్టేషన్ సమీపంలో అదుపులోకి తీసుకున్నారు.తనను సచివాలయ ఉద్యోగిగా పరిచయం చేసుకుని పింఛన్, ప్రభుత్వ పథకాల పేరుతో మహిళలను నమ్మబలికి బంగారు ఆభరణాలు అపహరించినట్లు పోలీసులు తెలిపారు.నిందితుడి వద్ద నుంచి సుమారు 87 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. అతనిపై రాష్ట్రవ్యాప్తంగా పలు కేసులు నమోదై ఉన్నట్లు వెల్లడించారు.నిందితుడిని కోర్టులో హాజరుపరుస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
బుధవారం 25 ఫిబ్రవరి 2026


# ఆ ముప్పునకు కారణం.. కల్తీ పాలే



- హెల్త్ బులిటిన్ విడుదల చేసిన వైద్య ఆరోగ్య శాఖ
- గణేశ్వర రావు నుంచి పాలు కొనుగోలు చేసి.. నిలవ చేసిన పదార్థాలు వినియోగించ వద్దు
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 24:** రాజమహేంద్రవరం నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో కిడ్నీ సమస్యలతో బాధపడుతూ పలువురు చికిత్స పొందుతుండటానికి కారణం 'కల్తీ' పాలే కారణమని నిర్ధారిస్తూ వైద్య ఆరోగ్య శాఖ పేర్కొంది. ఇందుకు సంబంధించి తొలి హెల్త్ బులిటిన్ ను మంగళవారం సాయంత్రం విడుదల చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వివరాలను మీడియాకు వెల్లడించారు.

"ఈ నెల 22న కిమ్స్ హాస్పిటల్ నుండి జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి సమాచారం అందగా, లాలా చెరువు పరిధిలోని చౌడేశ్వర నగర్, స్వరూప్ నగర్ ప్రాంతాలకు చెందిన పలువురు వృద్ధులు అనూరియా, వాంతులు, పొత్తికడుపు నొప్పి, తీవ్ర మూత్రపిండ వైఫల్యంతో ఆసుపత్రిలో చేరినట్లు గుర్తించారు. రక్తంలో యూరియా, సీరమ్ క్రియాటినిన్ స్థాయిలు అధికంగా ఉండటం వల్ల విషపూరిత ప్రభావం ఉన్నట్టు వైద్యులు నిర్ధారించారు. ప్రాథమిక ఎపిడెమియాలజికల్ పరిశీలనలో పాల వినియోగమే ప్రధాన కారణమని తేలింది.

నరసాపురం గ్రామం, కోరుకొండ మండలంలోని వరలక్ష్మి మిల్క్ డెయిరీ నుండి 106 కుటుంబాలకు పాల సరఫరా జరిగినట్లు గుర్తించి, వెంటనే సరఫరాను నిలిపివేశారు. ప్రస్తుతం ఈ ఘటనలో 4 మరణాలు నమోదయ్యాయి. 15 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా, వారిలో ఏడుగురు ప్రమాదం నుంచి బయటపడ్డారు. మిగిలిన వారు వెంటిలేటర్, డయాలిసిస్ సహాయంతో చికిత్స పొందుతున్నారు. బాధితులకు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచి, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు" కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఘటనపై వెంటనే ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను ఏర్పాటు చేసి జిల్లా పర్యవేక్షణ అధికారి, వైద్య నిపుణులు, సూక్ష్మజీవ శాస్త్రవేత్తలు, నెఫ్రాలజిస్టులు తదితరులతో కూడిన బృందాలు రంగంలోకి దిగాయి. 14 ఫీల్డ్ సర్వేలెన్స్ బృందాలు 679 ఇళ్లను సందర్శించి 957 కుటుంబాలను స్క్రీనింగ్ చేశాయి.

110 కుటుంబాల్లో 293 మందిని గుర్తించి 315 రక్త నమూనాలు సేకరించగా, వాటిలో 313 సాధారణంగా ఉండగా 2 మందిలో యూరియా, క్రియాటినిన్ స్థాయిలు పెరిగినట్లు వెల్లడైంది. ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఆహార భద్రత శాఖ అధికారులు వరలక్ష్మి మిల్క్ డెయిరీ వద్ద తనిఖీలు నిర్వహించి పాలు, పనీర్, నెయ్యి, తాగునీరు, వెనిగర్ నమూనాలను సేకరించారు. ప్రభావిత ఇళ్ల నుంచి కూడా పాలు, పెరుగు నమూనాలు తీసుకున్నారు. వీటిని పరీక్షల కోసం కాకినాడ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, విమ్టా ల్యాబ్ కు పంపించారు. సూక్ష్మజీవ, భౌతిక-రసాయన, విషపూరిత కల్తీ పదార్థాల పరీక్షలు జరుగుతున్నాయి. పోలీసు శాఖ త్రీ టౌన్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నెంబర్ 90/2026గా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. అనుమానిత పాల సరఫరాదారుని అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తోంది. మృతదేహాల నమూనాలను ప్రాంతీయ ఫోరెన్సిక్ ప్రయోగశాలకు పంపించారు. అలాగే పశు సంవర్ధక శాఖ నాలుగు వెటర్నరీ వైద్యులతో బృందాన్ని ఏర్పాటు చేసి 41 పాల నమూనాలు, పశువులకు ఇచ్చే ఆహారం, నీటి నమూనాలను సేకరించి వెటర్నరీ బయోలాజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ కు పంపించింది. అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టడంతో పరిస్థితి ప్రస్తుతం నియంత్రణలో ఉందని కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు.

**ర్యాపిడ్ రెస్పాన్స్ - ఫీల్డ్ సర్వే వివరాలు..**

జిల్లా పర్యవేక్షణ అధికారి, వైద్య నిపుణులు, సూక్ష్మజీవ శాస్త్రవేత్తలు, బాల వైద్యులు, నెఫ్రాలజిస్టులు, ఫోరెన్సిక్ నిపుణులతో ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు ఏర్పాటు చేశారు. 14 ఫీల్డ్ బృందాలు
679 ఇళ్లను సందర్శించి
957 కుటుంబాల స్క్రీనింగ్..
110 కుటుంబాల్లో 293 మంది గుర్తింపు..315 రక్త నమూనాలు సేకరణ, 313 సాధారణం, ఇద్దరిలో యూరియా, క్రియాటినిన్ పెరుగుదల గుర్తించారు.

**మరణించిన వారి వివరాలు..**

రాజమహేంద్రవరం నగరంలో పాల కల్తీ ఘటనలో నలుగురు మరణించారు. గంధుపురం ప్రాంతంలోని కృష్ణా వేణి (76- మహిళ), టీ రమణి (58 -మహిళ) కాకినాడ జీజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 18న మరణించారు. స్థానిక స్వరూప్‌నగర్ ప్రాంతానికి చెందిన రాధా కృష్ణమూర్తి (74) రవి చైతన్య హాస్పిటల్ లో ఈ నెల 17న, చౌడేశ్వర నగర్ కు చెందిన శేషగిరి రావు (72) సన్ స్టార్ హాస్పిటల్ లో ఈ నెల18న మరణించారు.

**చికిత్స పొందుతున్న బాధితుల వివరాలు..**

రాజమహేంద్రవరం ప్రాంతంలో అనూరియా కేసులుగా గుర్తించబడిన చికిత్స పొందుతున్న రోగుల వివరాలు..

వేంకటేశ్వరరావు (67), ఆర్ సూర్యకుమారి, (62), జీ వెంకటలక్ష్మి (69), జీ సూర్యారావు (79), స్వరూప్, బండారు వీరలక్ష్మి (60), కే సత్యనారాయణ (82), కడలి కృష్ణారావు (64), ఎన్ కొండబాబు (62), జై కృష్ణ రాజ్ (2 ఏళ్ళు 9 నెలలు), డీ. రితిక్ (2), మల్లారెడ్డి రుహన్యా రుద్రి (5 నెలలు), బీ అనంతలక్ష్మి (72), సేనపతి రామలక్ష్మి (75), రెడ్డి అనంతలక్ష్మి (65), బత్తిన మనోహర్ (6). వీరిలో పలువురు వెంటిలేటర్ పైన, డయాలసిస్ వైద్యం పొందుతున్నారు. మరికొందరు డయాలసిస్ వైద్యం, ఇంకొందరు స్థిరమైన స్థితిలో ఉండి వైద్యం పొందుతున్నారు.

**పాల కల్తీ ఆహార పదార్థాల విషయంలో జాగ్రత్త..**

గణేశ్వరరావు వద్ద కొనుగోలు చేసిన పాలు ద్వారా తయారైన పెరుగు, పాలు, కోవా, మీగడ, నెయ్యి, ఇతర ఆహార పదార్థాలు ఏ విధంగానూ వినియోగించరాదని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టంగా తెలిపారు. పాల కల్తీ అయిన విషయాన్ని గుర్తించిన నేపథ్యంలో..గణేశ్వర రావు నుంచి కొనుగోలు చేసిన పాలు, అనుబంధ ఉత్పత్తులు ఏవైనా నిల్వలో ఉన్న అటువంటి పదార్థాలు తక్షణమే వాడకం లోంచి తొలగించి, సురక్షితంగా నాశనం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ చర్యలు మూలంగా ప్రజల ఆరోగ్యం పరిరక్షణకు అత్యంత కీలకమని ఆమె తెలియజేశారు. కాగా జిల్లా యంత్రాంగం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉన్నదని కలెక్టర్ కీర్తి చేకూరి వెల్లడించారు.

## అయిదుకు చేరిన మృతుల సంఖ్య

**- విశాఖలో చికిత్స పొందుతూ ఆరేళ్ల బాలుడు మృతి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 24:** రాజమహేంద్రవరంలో కల్తీ పాలు సేవించిన ఘటనలో మంగళవారం సాయంత్రం ఆరేళ్ళ బాలుడు మృతిచెందాడు. దీంతో మృతుల సంఖ్య అయిదుకు చేరింది. స్థానిక స్వరూప్ నగర్ క్వారీ మార్కెట్ కు చెందిన బత్తిన మనోహర్ (6) కల్తీ పాలు సేవించిన ఘటనలో తీవ్ర అస్వస్థతకు గురై తొలుత రాజమహేంద్రవరం ఆసుపత్రిలోను, అక్కడ నుండి కాకినాడకు తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ నుంచి విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం డయాలసిస్ ను తట్టుకోలేక మృతిచెందాడు. ఇప్పటికే చౌడేశ్వరి నగర్ కు చెందిన శేషగిరిరావు (72) సన్ స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. స్వరూప్ నగర్ కు చెందిన రాధా కృష్ణమూర్తి (74) రవి చైతన్య హాస్పిటల్, గాంధీ పురానికి చెందిన టీ రమణి (58), కృష్ణవేణి (76)..వీరిద్దరూ కాకినాడ జీజీహెచ్ లో చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలిసిందే. కాగా ప్రస్తుతం కిమ్స్ లో 8మంది, రెయిన్‌బో లో ముగ్గురు, డెల్టాలో ఇద్దరు, రాక్ లో ఒకరు, రవి చైతన్య ఆసుపత్రిలో ఒకరు వెరసి 15 మంది చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరు వెంటిలేటర్ పైన, ముగ్గురు డయాలసిస్, మరో ముగ్గురు వెంటిలేటర్- డయాలసిస్, ఒకరు ఐసీయూలో చికిత్స పొందుతున్నారు.

## ఏం చిన్నీ.. నీకెన్ని కష్టాలమ్మా..



**పసికందు రుతికను చూసి చలించిపోయిన ఎంపీ పురంధరేశ్వరి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 24:** ఆడుతూ పాడుతూ..అమ్మ కొంగు పట్టుకు తిరగాల్సిన ఆ పసి బిడ్డలు..అలా ఆసుపత్రుల్లో నరక యాతన పడుతుంటే..చూసిన ఎవరికైనా హృదయం ద్రవించక మానదు. కన్నీరు పెట్టుకోకుండా ఉండలేరు. ఏ సంబంధం లేని మనకే ఇంతలా గుండె తల్లడిల్లిపోతుంటే..ఆ చిన్నారుల తల్లిదండ్రులు పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. కల్తీపాలు సేవించి అనారోగ్యం పాలై స్థానికంగా వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై ఆయా ఆసుపత్రి నిర్వాహకులను, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలపై బాధిత కుటుంబ సభ్యులతో ఎంపీ మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెయిన్‌బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 5 నెలల ఏ రుహస్య, రెండేళ్ళ డీ రుతిక, మూడేళ్ళ జైకృత్ రాజ్ లను చూసి ఎంపీ మాతృ హృదయ తల్లడిల్లి పోయింది. "ఏం చిన్నీ..ఏంటమ్మా..నీకీ పరిస్థితి".. అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎంతో రాటుతేలి..ఎన్నో ఆటుపోటులతో గుండె తట్టుకోగలిగినా..ఆసుపత్రిలో ఆ చిన్నారులకు అందుతున్న వైద్య సేవలు చూసి ఎంపీ పురందేశ్వరి కళ్ళు ఒకింత చెమర్చాయి. ఉబికి వస్తున్న కన్నీటిని తుడుచుకుని..తదేకంగా కొన్ని క్షణాలు ఆ చిన్నారి వైపే చూశారు. ఆమె ముఖంలో బాధ కొట్టొచ్చినట్లు కనిపించింది. ఎంతైనా అమ్మే కదా. మాతృ హృదయం తట్టుకోలేకపోయింది. మంచంపై నిస్సహాయంగా, అచేతనంగా పడి ఉన్న ఆ చిన్నారి వద్దకు మెల్లగా వెళ్ళి పరికించి చూశారు. ఆ చిన్నారి లేలేత కాలుపై తన చేయి వేసి రాశారు. ఆ పాప కదిలింది. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఖర్చు ఎంతైనా ఫర్వాలేదు. ప్రభుత్వం భరిస్తుంది. ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అందరూ కోలుకునేలా చూడమని రెండు చేతులూ జోడించి ఎంపీ పురంధరేశ్వరి కోరారు. అక్కడ నుండి..ఆ చిన్నారుల వద్ద నుంచి కదల్లేక కదల్లేక మెల్లిగా ముందుకు కదిలారు. చిన్నారుల తల్లిదండ్రుల మాట్లాడారు. మనో ధైర్యం ఇచ్చారు.

## కల్తీ పాలు.. ఘటన విచారకరం

- జిల్లా యంత్రాంగం స్పందన అభినందనీయం
- బాధితులకు పూర్తి వైద్య సహాయం
- సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక సహాయం ప్రకటన
- ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 24:** కల్తీ పాలు సేవించి అనారోగ్యం పాలైన సంఘటనపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా అధికారుల తక్షణ స్పందన అభినందనీయమని రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక కిమ్స్ , రెయిన్బో, ఆదిత్య ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను ఆమె పరామర్శించారు. ఎంపీ పురంధరేశ్వరి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల వద్దకు వెళ్లి, అందుతున్న వైద్య సేవలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ కల్తీ పాలు సేవించి 15 మంది అనారోగ్యం పాలవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ ఘటనలో నలుగురు మరణించగా, మిగిలిన 11 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని, వీరిలో ఇద్దరు చిన్నారులు ఉండటం మరింత విషాదకరమన్నారు. బాధితులకు అవసరమైన మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.

వారి చికిత్స ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా భరిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గణేష్ అనే పాల వ్యాపారి వద్ద పాల శీతలీకరణ యంత్రం నుంచి ఇథిలిన్ గ్లైకోల్ అనే రసాయనం లీక్ కావడం వల్లే ఈ ఘటన జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణలో వెల్లడైందన్నారు. ఈ రసాయనం ప్రభావం ముఖ్యంగా 60 ఏళ్ల పైబడినవారికి, ఐదేళ్ల లోపు పిల్లలకు, అలాగే అధిక రక్తపోటు, మధుమేహం ఉన్నవారికి ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

సంఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే జిల్లా యంత్రాంగం ఆయా ప్రాంతాలకు చేరుకుని బాధితులను ఆసుపత్రులకు తరలించడం, రక్త నమూనాలు సేకరించడం, 42 మంది రైతుల నుంచి పాల నమూనాలు సేకరించి ప్రయోగశాలలకు పంపించడం వంటి చర్యలను ఆమె ప్రశంసించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా నగరంలోని పాల శీతలీకరణ యంత్రాల పనితీరుపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అలాగే పాడి పశువులకు హార్మోన్ ఇంజెక్షన్లు ఇవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం బాధ్యత తీసుకుని బాధితుల వైద్య ఖర్చును పూర్తిగా భరిస్తోందన్నారు. అధికారులతో పాటు కూటమి నాయకులు పరిస్థితిని సమీక్షిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామన్నారు. రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ పాలు వినియోగించిన 293 మందికి రక్త పరీక్షలు నిర్వహించగా ఇప్పటి వరకు 241 మందికి వచ్చిన నివేదికలు సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు. మూల కారణాలను గుర్తించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. సంబంధిత వ్యాపారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలోని ఇతర డెయిరీలపై నిరంతర నిఘా, తనిఖీలు నిర్వహిస్తామని వెల్లడించారు. అలాగే పాలు, ఇతర ఆహార పదార్థాల కల్తీపై ఫిర్యాదుల కోసం ప్రత్యేక ఫోన్ నంబర్ ఏర్పాటు చేయడంతో పాటు, పూర్తి స్థాయి ప్రయోగశాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించినట్లు తెలిపారు.

## వైసీపీ వాళ్లు మనుషులా?..పశువులా??

- 'కల్తీ పాలు'ను ప్రభుత్వానికి ఆపాదిస్తారా..
- విరుచుకుపడిన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 24:** ఎప్పుడు ఎలా వ్యవహరించాలో తెలియని వాళ్ళు (వైసీపీ నేతలు) అసలు మనుషులా?, పశువులా?..అని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) మండిపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కల్తీ గురించి అడగటానికి, ఈ వ్యవహారాన్ని ప్రభుత్వానికి ఆపాదించడానికి సిగ్గుందా?, ఆ అర్హత ఉందా అని ప్రశ్నించారు. మద్యం చేసి ఎంతో మంది ప్రాణాలు తీసింది వైసీపీ ప్రభుత్వం కాదా?, పవిత్రమైన శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసింది వైసీపీ ప్రభుత్వం కాదా అని సీరియస్ గా ప్రశ్నించారు. వైవీ సుబ్బారెడ్డి పీఏ ఖాతాలో పడిన సొమ్ము గురించి చెప్పమనండి అన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని భ్రష్టు పట్టించి..ఏమి మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. రాజమండ్రిలో జరిగింది ఓ ప్రైవేటు వ్యాపారి వల్ల..ఏ పార్టీకి సంబంధం లేని వ్యక్తి.. అటువంటిది ఈ వ్యవహారాన్ని ప్రభుత్వంతో ముడివేయటానికి నోరెలా వస్తోందని ఎమ్మెల్యే వాసు తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. రెయిన్‌బో ఆసుపత్రిలో పిల్లల ఆరోగ్య పరిస్థితి చూస్తే..ఏ పాపం చేయని వారికి ఏంటీ శిక్ష అనిపిస్తోంది. ఇటువంటి పరిస్థితి మరెవరికీ రాకూడదని భగవంతుని కోరుతున్నాను. పాపం ఆ చిన్నారుల తల్లిదండ్రులను చూస్తుంటే గుండె ద్రవించుకుపోతోంది..ఈ పరిస్థితులలో 'నీచ రాజకీయాలు చేయటానికి మందతో ఆసుపత్రికి వస్తారా' అని నిలదీశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలో చెప్పాలే కానీ..ఇలా లేనిపోని ఆరోపణలు, విమర్శలు, హడావిడితో రాజకీయం చేద్దామంటే ప్రజలు ఉమ్మేస్తారని సిటీ ఎమ్మెల్యే వాసు హెచ్చరించారు.

## ప్రజల ప్రాణాలంటే.. మరీ అంత నిర్లక్ష్యమా?!

- ప్రతిపక్షం పట్టించుకోకుంటే..ప్రభుత్వం చేతులు దులుపేసుకునేది..
- ఇప్పటి వరకూ సంబంధిత మంత్రులెవరూ ఎందుకు స్పందించలేదు..
- బాధితులూ, చనిపోయిన వారందరి పేర్లూ బహిర్గతం చేయాలి..
- మృతులకు రూ.25 లక్షలు ఇవ్వాలి
- మాజీ మంత్రులు విడుదల రజని, సీదిరి అప్పలరాజు, తానేటి వనిత, చెల్లుబోయిన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 24:** రాజమండ్రిలో కల్తీ పాల ఘటనపై ప్రతిపక్షం స్పందించిన తరువాతనే ప్రభుత్వం స్పందించిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, మాజీ మంత్రులు అన్నారు. ఒకవేళ ప్రతిపక్షం పట్టించుకోకుంటే..ఈ ధృతరాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపేసుకునేదని మండిపడ్డారు. 'కల్తీ పాలు' సేవించి అస్వస్థతకు గురై స్థానిక కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను మంగళవారం మాజీ మంత్రులు విడదల రజని, సీదిరి అప్పలరాజు, తానేటి వనిత, చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పరామర్శించారు. బాధితులకు అందజేస్తున్న వైద్య సేవలను గూర్చి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు మీడియాతో మాట్లాడుతూ పాలలో కల్తీ జరిగి ఐదుగురి ప్రాణాలు పోయాయన్నారు. అధికారికంగా నలుగురే అని చెబుతున్నారన్నారు. ప్రతిపక్షం స్పందించిన తరువాతే ఇంత పెద్ద ఘటనపై ప్రభుత్వ స్పందించిందన్నారు. దీనిని బట్టే ప్రజారోగ్యంపై ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టమైపోయిందని, సంబంధిత మంత్రులు ఎవరూ ఇప్పటివరకు స్పందించలేదన్నారు. విషయం తెలిసిన వెంటనే మాజీ సీఎం వైఎస్ జగన్ వైఎస్ఆర్ సీపీ శ్రేణులను అప్రమత్తం చేశారని, హాస్పిటల్లో ఉన్న పేషెంట్లు అందరికీ పూర్తి స్థాయిలో వైద్యం అందించాలని సూచించిన విషయాన్ని ఈ సందర్భంగా మాజీ మంత్రులు గుర్తు చేశారు. చనిపోయిన వారికి రూ.25 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండు చేశారు. తిరుపతి లడ్డు కల్తీ అనే మాట ద్వారా రాష్ట్రంలో చంద్రబాబు కల్తీకి తెర తీశారని విమర్శించారు. ఇంకా చాలా మంది పేషెంట్లు ఉన్నారని తెలుస్తోందని, వారిని కూడా ఆసుపత్రిలో చేర్చి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. కల్తీ మాటలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఈ ఘటనలో 19 మంది బాధితులయ్యారన్నారు. ఐదుగురు చనిపోయారని, ఇంకొంతమంది కూడా చనిపోయినట్టు తెలుస్తోందని, వారి వివరాలు తెలియాలన్నారు. ఈ వ్యవహారంపై వైఎస్ఆర్ సీపీ నిలదీస్తే ప్రభుత్వ స్పందించిందని, ప్రభుత్వానికి బాధ్యత ఉంటే ఎందుకు ముందే స్పందించలేదని మాజీ మంత్రులు ప్రశ్నించారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖ నిద్రపోతుందన్నారు. రాష్ట్రంలో ఫుడ్ సేఫ్టీ వ్యవస్థ పని చేస్తోందా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా 900 మంది డయేరియాతో ఆసుపత్రుల్లో చేరారని, అనేకమంది చనిపోయారన్నారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖ పూర్తిగా విఫలమైందని, కల్తీ పాలతో అనారోగ్యంతోనే రాజమండ్రి, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రులకు వెళితే వైద్యం దొరికే పరిస్థితి కనిపించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రితిక్ అనే బాలుడి వైద్యానికి ప్రైవేట్ ఆసుపత్రిలో ఇప్పటి వరకు వైద్యం కోసం ఎనిమిదిన్నర లక్షలు బిల్లు కట్టాల్సి వచ్చిందని, ఇక మిగిలిన వారి పరిస్థితి ఏంటో ఒకసారి ఆలోచించండన్నారు. కల్తీ పాల వల్ల రీనల్ ఫెయిల్యూర్ జరిగింది. ఈ పరిస్థితికి ఎవరు బాధ్యత వహిస్తారు? అని ప్రశ్నించారు. చనిపోయిన వారికి పది లక్షలు ఇస్తారట.. ఏమూలకు సరిపోతుందని సూటిగా ప్రశ్నించారు. ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు ఉపయోగకరంగా ఉంటాయని గత ప్రభుత్వంలో వైఎస్ జగన్ 17 మెడికల్ కళాశాల ప్రారంభించారని, చంద్రబాబు తన వ్యాపారం స్కాముల గురించి మాత్రమే ఆలోచిస్తున్నారు తప్ప ప్రజారోగ్యం గురించి పట్టించుకోవడం లేదని విమర్శించారు.

"కచ్చితంగా యూరియా కలిసింది అనుకుంటున్నాం. ఇది డైవర్షన్ లో భాగంగా జరిగిందా అన్న విషయం స్పష్టం కావలసి ఉంది..తప్పు జరిగిందన్న విషయం వాళ్ళ మాటల్లోనే బయటపడింది. రాష్ట్రంలో అనేక హాస్టల్లో విద్యార్థులు కూడా బాధితులు అవుతున్నారు..హెరిటేజ్ విషయాన్ని కూడా ప్రజల్లోకి తీసుకొచ్చాము ప్రజలన్నీ గమనిస్తున్నారు" అన్నారు.

ఒకే ఫ్యామిలీకి చెందిన అనేక మంది బాధితులు ఆసుపత్రిలో చేరడంతో వైద్యులకు అనుమానం రావడంతోనే పాల కల్తీ వ్యవహారం బయటపడిందన్నారు. "బాధితులకు సంఘీభావం తెలిపాం, వారి అండగా ఉంటాం. గత ప్రభుత్వ హయాంలో సమస్యలు వచ్చినప్పుడు ఆరోగ్యశ్రీ అండగా ఉండేది, చికిత్స పొందుతున్న బాధితులకు భవిష్యత్తులో ఎంత బిల్లు అవుతుందో తెలియని పరిస్థితి, బాధితుల వైద్యానికి అయ్యే ఖర్చు అంతా కూడా ప్రభుత్వమే భరించాలి.. బాధిత కుటుంబాలకు పరిహారం కింద రూ.25 లక్షల రూపాయలు చెల్లించాలి. ఫుడ్ కంటామినేషన్ కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, డైవర్షన్ పాలిటిక్స్ చేయకుండా బాధితులకు ప్రభుత్వం అండగా ఉండాలి" అని మాజీ మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, సీదిరి అప్పలరాజు, తానేటి వనిత, విడుదల రజని, వైఎస్సార్ సీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్, వైసీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ప్రపంచ సమస్యగా సైబర్ నేరాలు

**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 24..** నేటి ప్రపంచం సైబర్ మోసాలు రోజు రోజుకు పెరుగుతూ అన్ని దేశాలకు వ్యాప్తి చెంది ప్రపంచ సమస్యగా మారిందని న్యాయవాది యనమల రామం పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సైబర్ మోసాలకు అమాయకులే కాదు చదువుకున్న విజ్ఞానవంతులు కూడా మోసపోతున్నారని అన్నారు. సైబర్ నేరాల మోసగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త కొత్త విధానాలతో దోచుకుంటున్నారని అన్నారు.అమాయకుల చేత బ్యాంకు ఖాతాలు తెరిపించి ఆయా ఖాతాల ద్వారా కోట్లల్లో లావా దేవీలు నిర్వహించి దోచుకుంటున్న నందున అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మన కంప్యూటర్ లోని డేటాని చోరీ చేసి అవి అవసరమైన వారికి విక్రయించడం జరుగుతుందన్నారు. అదేగాక ఆన్లైన్లో మత్తు పదార్థాలు కూడా విక్రయిస్తున్నారని అన్నారు. అపరిచిత కాల్స్ ద్వారా పోలీస్ లేదా ఇన్కమ్ టాక్స్ అధికారుల మంటూ బెదిరించి ఆలోచించుకునే సమయాన్ని ఇవ్వకుండా లక్షల్లో టాక్స్ కట్టాలని లేదా అరెస్టు చేస్తామంటూ లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని అన్నారు. ఇప్పుడు షేర్లు బిజినెస్ లోకి కూడా చేరి తీయగా మాట్లాడి ఫలానా సంస్థలో షేర్లు కొంటె భారీ లాభాలు వస్తాయంటూ ఆశ చూపి కొనిపించి భారీగా దోచు కుంటున్నారని అన్నారు. నిరంతరం అపరిచిత కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండే పరిస్థితి నెలకొందని రామం తెలిపారు. వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, సూర్యనారాయణ, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దేవులపల్లికి ఘన నివాళి



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 24..** కవి దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి వర్ధంతి సందర్భంగా స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనశీ వద్ద వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాహిత్య వేత్త డాక్టర్ శిరీష మాట్లాడుతూ చంద్రపాలెం గ్రామంలో జన్మించిన దేవులపల్లి బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. తెలుగు భాష కవితా రంగంలో ఆయనది ఒక ముఖ్య అధ్యయనం అని అన్నారు. రేడియోలో లలిత గీతాలు, నాటికలు, సినిమాలో పాటలు రాయడం ద్వారా ఆయన ప్రఖ్యాతి పొందారన్నారు. చంద్రంపాలెం గ్రామంలో ఆయన సొంత ఇంటిని ప్రభుత్వ పాఠశాలకు దానం చేశారని అన్నారు. కళా ప్రపూర్ణ, సాహిత్య అకాడమీ అవార్డు, పద్మభూషణ్ పురస్కారాలను అందుకున్న కృష్ణశాస్త్రి 1980 ఫిబ్రవరి 24న కాలం చేశారని శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు, ఎస్ .శ్రీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ పాల ఘటన మృతుల కుటుంబాలకు
# పరిహారం పంపిణీ

- వైద్య ఖర్చులు పూర్తిగా ప్రభుత్వం భరిస్తుంది
- వైద్య సేవలు అందించే క్రమంలో లెటర్ ఆఫ్ క్రెడిట్ జారీ చేయనున్నాం
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 24:** పాల కల్తీ ఘటనకు చెందిన బాధిత వ్యక్తులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ లతో కలిసి సీఎంఆర్ఎఫ్ పరిహార చెక్కులను చౌడేశ్వర నగర్ కు చెందిన శేషగిరి రావు (72), గాంధీపురానికి చెందిన తాడి రమణి (58), తాడి శకుంతల (76) చెరో రూ.10 లక్షలు చొప్పున అందజేశారు. అంతకు ముందు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చేతుల మీదుగా మంచి రాధాకృష్ణ మూర్తి (74) అందజేసినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు. కల్తీ పాల ఘటనలో మృతిచెందిన నలుగురు కుటుంబాలకు ముఖ్యమంత్రి ప్రకటించిన ఎక్స్ గ్రేషియాను అందజేసినట్లు తెలిపారు. చికిత్స పొందుతున్న 15 మంది ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నామన్నారు. వారందరికీ మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. పాలు సేవించిన 110 కుటుంబాలలో 315 మందికి పరీక్షలు నిర్వహించగా.. అస్వస్థతకు గురైన మరో ఇద్దరిని ఆస్పత్రిలో చేర్చినట్లు వెల్లడించారు. వైద్య నిపుణులు చెప్పిన ప్రకారం మరో రెండు వారాల పాటు ఈ మెడికల్ క్యాంపులు కొనసాగుతాయని తెలియజేశారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పాల కల్తీ ఘటనలో మృతిచెందిన నలుగురి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్ గ్రేషియాను అందజేశామన్నారు. అలాగే చికిత్స పొందుతున్న 15 మంది వైద్యానికి అయ్యే ఖర్చును కూడా ప్రభుత్వమే పూర్తిగా భరిస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా బాధితులు ఇప్పటి వరకు ఖర్చు చేసిన మొత్తం కూడా రియంబర్స్ చేయటం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా చికిత్స పొందుతున్న ప్రతి ఒక్కరిని సంప్రదిస్తున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కనుక దుష్ప్రచారాలు మానుకోవాలని ప్రతిపక్ష నాయకులకు సూచించారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ ఈ నెల 16, 17, 18 తేదీలలో కల్తీ పాలు సేవించిన దాదాపు 315 మందికి టెస్టులు చేయించటం జరిగిందన్నారు. మరో వారం రోజుల పాటు మెడికల్ క్యాంపుల ద్వారా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. అలాగే ఈ ఘటనకు కారణమైన వారిపై కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. అదే విధంగా జిల్లాలోని మిగిలిన డైరీలలోనూ తనిఖీలు నిర్వహించి.. నిరంతర పర్యవేక్షణ చేపడతామని స్పష్టం చేశారు.

## తూర్పు కాపుల ఓబీసీ సర్టిఫికెట్ సమస్య పరిష్కారం

- ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ ఇచ్చేలా నిర్ణయం - రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ యశస్వి
- ప్రభుత్వ నిర్ణయం పట్ల తూర్పుకాపుల హర్షం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 24:** తూర్పు కాపు సామాజికవర్గం 40 ఏళ్ళగా ఇబ్బందులు పడుతున్న కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ సమస్యకు పరిష్కారం లభించిందని రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్మన్ పాలవలస యశస్వి తెలిపారు. తూర్పు కాపులకు ఓబీసీ సర్టిఫికెట్లు మంజూరులో ఎదురవుతున్న సమస్యను పరిష్కరిస్తూ మైగ్రేషన్ సర్టిఫికెట్ లేని వారికి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తూర్పు కాపులకు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్లు ఆర్డీవోలు, తహశీల్దార్లకు అధికారికంగా జీవోలు జారీ చేయడం జరిగిందన్నారు. ఆ విధంగా జీవోలు ఇచ్చిన కలెక్టర్లను కలిసి తమ కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే మంగళవారం బొమ్మూరు కలెక్టరేట్లో కలెక్టర్ను కలిసి ధన్యవాదాలు తెలియజేశామన్నారు. తూర్పు కాపులకు బీసీ కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల కొరకు గత 40ఏళ్ళగా పోరాడుతున్నామన్నారు. ఉత్తరాంధ్రలో తప్పితే ఇతర జిల్లాలో తూర్పుకాపులకు కులధ్రువీకరణ సమస్య ఉందన్నారు. 2006లో ఈ సమస్యకు పరిష్కారం లభించినప్పటికీ ఓబీసీ సర్టిఫికెట్లు మంజూరులో సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఉత్తరాంధ్ర మూడు జిల్లాల మినహా ఇతర జిల్లాల్లో మైగ్రేషన్ సర్టిఫికెట్ లేనిదే ఓబీసీ సర్టిఫికెట్ మంజూరు చేయడం లేదన్నారు. ఈ సమస్యపై సామాజికవర్గం పెద్దలంతా కూర్చొని సమస్యకు పరిష్కారానికి ఆలోచన చేశామన్నారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ పొందడం ద్వారా విద్యా, ఉద్యోగాల విషయంలో న్యాయం జరుగుతుందన్న ఆలోచనతో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళామన్నారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, తూర్పుకాపులకు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు మంజూరు చేసేలా నిర్ణయం తీసుకుచ్చిందన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్లు నిర్ణయం తీసుకుని జిల్లా స్థాయిలో ఆర్డీవోలకు, తహశీల్దార్లకు జీవోలు జారీ చేయడం జరిగిందన్నారు. అలాగే అధిక జనాభాకు అధిక రిజర్వేషన్లు అన్న నినాదంతో జనగణనతో పాటు కుల గణన కూడా జరగాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర తూర్పు కాపు సంఘం అధ్యక్షుడు మామిడి శ్రీకాంత్ మాట్లాడుతూ తూర్పు కాపులకు ఓబీసీ సర్టిఫికెట్ కొరకు అనేక పోరాటాలు చేపట్టామన్నారు. ఓబీసీ అంశం కేంద్ర పరిధిలో ఉన్నందున రాష్ట్ర స్థాయిలో ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు మంజూరు చేయడం వలన తూర్పు కాపు విద్యార్థులకు, నిరుద్యోగులకు కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థల్లో సీట్లు, ఉద్యోగవకాశాలు లభిస్తాయన్నారు. తూర్పుకాపు సంక్షేమ సంఘం ఉభయ గోదావరి జిల్లాల అధ్యక్షుడు లోపింటి చిరంజీవి మాట్లాడుతూ ఓబీసీ సర్టిఫికెట్ల సమస్యకు పరిష్కారం చూపినందుకు జిల్లా కలెక్టర్ను కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అలాగే జనగణనతో పాటు కులగణన కూడా నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో తూర్పుకాపు సామాజికవర్గం అధిక సంఖ్యలో ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి కోడిగుడ్ల రాంబాబు, జామి సత్యనారాయణ, బురిడి త్రిమూర్తులు, కంది రాఘవ, విక్టరీ వాసు, తలారి శ్రీనివాస్, కునుకు హేమకుమారి, మజ్జి సత్తిబాబు, ఆలమండ నాగేంద్ర, కోరాడ శ్రీనివాస్, బోడసింగ్ తులసి, చింత భాస్కరరావు, ఓలిపిల్లి లక్ష్మణరావు, కరిమజ్జి సత్యనారాయణ, ప్రకాష్, గిరడా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## రీ-సర్వే, పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ వేగవంతం చెయ్యాలి

వీసీ సమీక్ష ద్వారా ప్రత్యేక సిఎస్ జి.సాయిప్రసాదు, ల్యాండు అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనరు జి.జయలక్ష్మిలకు, జిల్లా ప్రగతిని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి వివరించారు ...



**ఏలూరు, ఫిబ్రవరి 24(మనసులో మాట)..** జిల్లా కలెక్టరేటు జిల్లా కలెక్టరు ఛాంబరు నుండి మంగళవారం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు. జలవనరులు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు ముఖ్యమంత్రికి ఎక్స్-అఫీషియో ప్రత్యేక సిఎస్ జి.సాయి ప్రసాదు, ల్యాండు అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనరు జి.జయలక్ష్మి సంయుక్తంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో భూ హక్కులు ధృవీకరణ, రైతులకు భద్రత కల్పించడం, రీ సర్వే సంబంధిత లోపాలను సరిదిద్దడం లక్ష్యంగా పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లకు వివరించారు.

అమరావతి నుంచి జలవనరులు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు ముఖ్యమంత్రికి ఎక్స్-అఫీషియో ప్రత్యేక సిఎస్ జి.సాయిప్రసాదు, ల్యాండు అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనరు జి.జయలక్ష్మి సంయుక్తంగా మాట్లాడుతూ పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ, రీసర్వే ప్రగతి అంశాలుపై మరింత వేగవంతం చెయ్యాలని, పి జి ఆర్ ఎస్ రెవెన్యూ క్లినిక్లు ముటేషన్లు, ఐవీఆర్ఎస్ సేకరణ రెవెన్యూ డిజిటల్ రికార్డుల రూపకల్పన పురోగతి అంశాలుపై దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో రీసర్వే, పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ ప్రక్రియను పూర్తి చెయ్యాలని సూచించారు. ఈకేవైసీ పూర్తి చెయ్యాలని ప్రతి రెండు రోజులకు సంబంధించిన ప్రగతి నివేదికలను జిల్లా కలెక్టర్లుకు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రీసర్వే, మ్యూటేషన్, 1బి నమోదు తదితర అంశాలుపై వివరించారు. జిల్లాలో రీసర్వే పూర్తయిన 182 గ్రామాల్లో 79,500 పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ పంపిణీ చెయ్యడం జరిగిందని వివరించారు. మార్చి నెలలో మరో పది గ్రామాల్లో పంపిణీ చేస్తామని, ఇప్పటివరకు ప్రతి నెల నియోజకవర్గంలో రెండు గ్రామాలు చొప్పున ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నామని అన్నారు. రానున్న ఏప్రిల్ మాసం నుండి నియోజక వర్గాలు వారి మరిన్ని గ్రామాలలో పంపిణీ చేసేందుకు కార్యచరణను రూపొందించటం జరిగిందన్నారు. మ్యూటేషన్, డెత్ వంటి కారణాలు వల్ల సమస్యలు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. లబ్ధిదారులకు బయోమెట్రిక్ విధానంలో పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 24 మండలాలకు సంబంధించి 248 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియను ప్రారంభించగా పేజ్-1లో 24 గ్రామాలు, పేజ్ -2 లో 30 గ్రామాలు, పేజ్-3 లో 59 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియను పూర్తి చేశామన్నారు. పేజ్-4 లో జరుగుతున్న 40 గ్రామాల్లో రీ సర్వే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తెలిపారు. ఏప్రిల్ 02వ తేదీ నాటికి పూర్తి చెయ్యడం జరుగుతుందని జిల్లా కలెక్టరు వివరించారు.



## ప్రోటోకాల్ కు అనుగుణంగా
## సరైన వైద్యం అందుతోంది..

- కిడ్నీ బాధితులకు అందుతున్న వైద్య సేవల పట్ల ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రవిరాజు
- ప్రోటోకాల్ అనుసరించి చేపట్టవలసిన వైద్య సేవలపై సూచనలు జారీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 24:** జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పర్యవేక్షణలో అప్రమత్తంగా జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలలో భాగంగా రాజమహేంద్రవరంలో నమోదైన ఆక్యూట్ రీనల్ ఫెయిల్యూర్ బాధితులకు వైద్య సేవలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో విశాఖపట్నం నుంచి వచ్చిన కిడ్నీ వ్యాధుల నిపుణుడు (నెఫ్రాలజిస్ట్) డాక్టర్ రవిరాజు బాధితులను మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక కిమ్స్ హాస్పిటల్స్, రెయిన్బో హాస్పిటల్స్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిని ఆయన సమగ్రంగా అంచనా వేశారు. రోగుల చికిత్సలో అనుసరించాల్సిన విధానంపై స్థానిక వైద్యులకు పలు సూచనలు జారీ చేశారు. ప్రస్తుతం ప్రోటోకాల్కు అనుగుణంగా సరైన వైద్యం అందుతోందని, అవసరమైన ఔషధాలు, డయాలిసిస్ సౌకర్యాలు, నిపుణుల పర్యవేక్షణ అందుబాటులో ఉన్నాయని డాక్టర్ రవిరాజు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు కలెక్టర్ కీర్తి చేకూరి పరిస్థితిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ, బాధితులకు అత్యుత్తమ వైద్యం అందేలా చర్యలు చేపడుతున్నట్లు డాక్టర్ రవిరాజు తెలిపారు. అవసరమైన వైద్య సదుపాయాలు, నిపుణుల సేవలు, అదనపు వైద్య బృందాల నియామకం వంటి అంశాల్లో జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ప్రజలు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా, కల్తీ పాలకు సంబంధించి ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే 9494060060 హెల్ప్లైన్ నంబర్ను సంప్రదించాలని కలెక్టర్ కీర్తి చేకూరి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రముఖ నెఫ్రాలజిస్ట్ యొక్క సూచనలు సలహాలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ను కోరడం జరిగిందని, ఆ మేరకు జిల్లాకి చేరుకుని సూచన చేశారని, అవసరం అయితే మళ్ళీ రావడం జరుగుతుందని తెలియ చేయడం జరిగిందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు.

## అమ్మ మాటే మాతృభాష..

– డీఈఓ వాసుదేవరావు

- ముగిసిన భాషోత్సవ కార్యక్రమాలు
- ఎస్ కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి వేడుకలు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 24:** 'అమ్మ మాటే మాతృ భాష' అని, మాతృ భాషను కాపాడుకోవడం అంటే మన సంస్కృతిని, మూలాలను కాపాడుకోవడమేనని జిల్లా విద్యాశాఖాధికారి కంది వాసుదేవరావు అన్నారు. స్థానిక ఎస్కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి భాషోత్సవ కార్యక్రమాల ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచ వ్యాప్తంగా మాతృభాషా దినోత్సవం జరుపుకుంటారని, భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని మాతృభాషా ప్రాముఖ్యతను గుర్తించి అంతరించిపోతున్న భాషలను పరిరక్షించే లక్ష్యంతో యునెస్కో 1999లో ఈ దినోత్సవాన్ని ప్రకటించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు పాఠశాల స్థాయిలో తెలుగు, హిందీ సంస్కృతం, ఇంగ్లీషు, ఉర్దూ భాషల్లో విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన మున్నగు పోటీలు నిర్వహించడం జరిగిందని, 23న మండల స్థాయి పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా స్థాయికి 170 మంది విద్యార్థులు తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ, ఇంగ్లీషు భాషల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో పాల్గొన్నారని, 40 మంది జిల్లా స్థాయి విజేతలుగా నిలిచారన్నారు. విజేతలకు డీఈఓ చేతుల మీదుగా బహుమతులను, సర్టిఫికెట్స్ అందజేశారు. 60 మంది గైడ్ టీచర్లు, 28 మంది జ్యూరీ సభ్యులు విజేతలను ఎంపిక చేశారన్నారు. ఎస్ కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, పోటీలో పాల్గొన్న విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ఏపీసి ఎస్ సుభాషిణి, జిల్లా డీసీఈబీ సెక్రెటరీ దేవా అనిత, జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్, సీఎంఓ శ్రీనివాసరావు, పురుషోత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డీ గౌరీ శంకర రావు, ఎస్ కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంవీఎం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఐ నూతన క్యాలండర్ ఆవిష్కరణ



**ముమ్మిడివరం(మనసులోమాట) ఫిబ్రవరి 24..** ప్రపంచానికి శాంతిని పంచిన బుద్ధుని బోధనలు సదా అనుసరణీయమని ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా(బి.ఎస్.ఐ) జిల్లా అధ్యక్షుడు కుశల రత్న బోధి పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణ నందు మంగళవారం బిఎస్ఐ జిల్లా లీగల్ సెల్ అడ్వైజర్ దోనిపాటి ఆంజనేయులు ఆద్వర్యంలో బి.ఎస్.ఐ జిల్లా నూతన సంవత్సరం 2026 క్యాలండర్ ను కుశల రత్న బోధి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే మొట్టమొదటి సామాజిక విప్లవ కారుడైన బుద్ధుడు మానవాళి మనుగడకు శీల,ప్రజ్ఞ, కరుణ సిద్ధాంతాల ద్వారా సమాజానికి శాంతిని పంచిన బుద్ధుని మార్గం అనుసరణీయం అని సూచించారు. బౌద్ధాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు క్యాలెండర్ ను ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాశి బాబు జగజీవన్ రామ్, దాసరి వెంకటరమణ, వడ్డీ నాగేశ్వర రావు,యలమంచిలి బాలరాజు,కాశి వెంకటా చారీ, గంటి సత్యనారాయణ, జనిపల్లి సత్యనారాయణ, పివి చక్రవర్తి, అప్పారావు, ముడే వెంకట్రావ్,సింహాద్రి వర్మా లతో పాటు పలువురు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## డిప్యూటీ పవన్ కళ్యాణ్ కలిసిన ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన నాయకుడు మేడిశెట్టి సూర్యకిరణ్

**రౌతులపూడి, (మనసులో మాట)ఫిబ్రవరి 24 :** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి,ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజవర్గంలో ఉన్న పలు అంశాలను ఆయన చర్చించారు కార్యకర్తగా అండగా ఉండాలని ఉద్యమి సభ్యత్వలను ముందుండి నడిపించాలని పవన్ కళ్యాణ్ సూర్య కిరణ్ కి తెలిపారు. కూటమి పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ అయ్యేలా చూడాలని తెలిపారు.

## మార్చి 1వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం 5వ తరగతి ప్రవేశ పరీక్ష



**కోటనందూరు (మనసులో మాట) ఫిబ్రవరి 24..** తుని మండలం లోవకొత్తూరు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులం లో 5వ తరగతి ప్రవేశ పరీక్ష మార్చి 1వ తేదీ ఆదివారం యధావిధిగా జరుగుతుందని, 6,7,8, 9,10 తరగతులలో బ్యాక్ లాగ్ ఖాళీలకు మార్చి 2వ తేదీన జరగవలసిన పరీక్ష మార్చి 8వ తేదీ ఆదివారం నకు మార్చినట్లు ప్రిన్సిపాల్ కనిగిరి విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సెంటర్లో దాదాపు 300 మంది విద్యార్థులు 5వ తరగతి ప్రవేశ పరీక్ష రాస్తారని, వీరందరూ సకాలంలో హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకుని హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ ఫొటోస్ తీసుకొని పరీక్షకు హాజరుకావాలని అలాగే మార్చి 8వ తేదీన జరగబోయే 6, 7, 8, 9, 10 తరగతిలో ప్రవేశ పరీక్ష వ్రాసే విద్యార్థులు కూడా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొని ఆధార్ జిరాక్స్,పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకుని ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ కనిగిరి విశ్వేశ్వరరావు తెలియజేశారు.

## సింగరమ్మ తల్లిని దర్శించుకొన్న తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 24..** జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం మల్లిశాల దగ్గరలో ఉన్న సింగరమ్మ చింతలో కొలువై ఉన్న సింగరమ్మ తల్లిని జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ దర్శించుకొన్నారు.అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి రమేష్ కు ఆలయ అర్చకులు అమ్మవారి ప్రసాదాలు అందచేశారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈ రోజు సింగరమ్మ అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని మరికొద్దిరోజులలో సింగరమ్మ అమ్మవారి జాతర అత్యంత వైభవంగా జరగనుందని అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకొంటున్నానని ఈ సందర్భంగా అయన తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఎర్రబాబు, మాదారపు వీరబాబు, పాలెం బాబీ, గోకేడ పండు, వంశీ తదితరులు పాల్గొన్నారు

# యానాంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు నిరసన సెగ

### మాజీ సీఎం వైథిలింగం, నారాయణసామిలకు అవమానం





**యానాం (మనసులో మాట) ఫిబ్రవరి 24:** యానాంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులకు నిరసన సెగ తగిలింది. పుదుచ్చేరి మాజీ సీఎం, ప్రస్తుత ఎంపీ వి. వైథిలింగం, మరో మాజీ ముఖ్యమంత్రి వి.నారాయణసామి లతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు యానాంలో తలపెట్టిన వాక్ఫర్ యానాం కార్యక్రమానికి మంగళవారం వచ్చారు. తొలుత దరియాలతిప్ప గ్రామంలో ఓఎన్ జీసీ పరిహారం కోసం గత 130 రోజులుగా ఆందోళన చేస్తున్న దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపేందుకు వెళ్లిన నేతలకు చేదు అనుభవం ఎదురైంది. ఆందోళనకారులకు మద్దతు ప్రకటిస్తామంటూ నేతలు వారించిఇనా, దీక్షా శిబిరం వద్దకు రావద్దంటూ పలువురు గోబ్యాక్ అంటూ అడ్డు తగులడంతో మాజీ ముఖ్య మంత్రులకు తీవ్ర అవమానం జరిగింది. యానాం ఎస్పీతోపాటు అనేకమంది పోలీసులు ఉన్నప్పటికీ చేసేదిలేక తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ నేతలు వెనుతిరగాల్సి వచ్చింది. ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రెండుసార్లు పుదుచ్చేరి ముఖ్యమంత్రి గా పనిచేసి ప్రస్తుత పార్లమెంటు సభ్యుడుగా సేవలందిస్తున్న వైథిలింగం, ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేయడంతోపాటు సోనియా గాంధీకి అత్యంత సన్నిహితుడైన నారాయణసామిలను ఈ విధంగా అడ్డుకోవడం తగదంటూ సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఇరువురు నేతలు, యానాం అభివృద్ధికి ఎంతో సహకారం అందించారని, అలాంటివారిని ఇలా అవమానించడం దారుణమని పలువురు నాయకులు ఖండించారు.

### రెవెన్యూ క్లినిక్ ద్వారా

# భూ సమస్యలు త్వరితగతిన పరిష్కారం - కలెక్టర్



**అమలాపురం(మనసులో మాట) ఫిబ్రవరి 24:** భూ సమస్యల పరిష్కారం లోనూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ కు ప్రాధాన్యమిస్తూ ముఖ్య మంత్రి మార్గద ర్శకాలకు అనుగుణంగా అందుబాటులోకి తెచ్చిన రెవెన్యూ క్లినిక్ మూలంగా భూ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అయిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్ల డించారు. మంగళవారం రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి జయలక్ష్మి అమరావతి నుండి వివిధ జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పి జి ఆర్ ఎస్ రెవెన్యూ క్లినిక్లు ముటేషన్లు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ రీ సర్వే కుల విచారణ ఐవీఆర్ఎస్ సేకరణ రెవెన్యూ డిజిటల్ రికార్డుల రూపకల్పన పురోగతి అంశాలపై జిల్లా కలెక్టర్లకు జాయింట్ కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు . ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ పరిపాలన లో అత్యంత ముఖ్య మైన రెవిన్యూ అంశాల పట్ల సమన్వయంతో పనిచేస్తూ ఆశిం చిన పురోగతిని సాధించాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుల స్వీకరణ, ట్రాకింగ్, పరిష్కారం కొరకు ఆన్లైన్ విధానం సమర్థ వంతంగా అమలు చేస్తూ సకాలంలో పరిష్కార మార్గాలు చూపాలన్నారు ఫిర్యాదుల నమోదు నుండి పరిష్కారం వరకు ట్రాకింగ్ సదుపాయంతో అర్జీదారు లకు శతశాతం పరిష్కార మార్గాలు అందించాలన్నారు.నిర్దిష్ట గడువుల్లో పరి ష్కారం లక్ష్యంగా వివిధ స్థాయిలలో సమీక్షలు నిర్వహిస్తూ వ్యవస్థ నిర్వహణ తీరు పట్ల అర్జీదారులలో విశ్వస నీయతను పెంపొందిం చాలన్నారు.దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషిచేయనున్నట్లు పేర్కొ న్నారు. రెవెన్యూ ఫిర్యాదులను వేగంగా, పారదర్శకంగా నాణ్యతతో పరిష్కరించేశీదుకు రెవెన్యూ క్లినిక్లు పగడ్బందీ గా పనిచే స్తున్నాయని. మండల తహసీల్దార్లు, ఆర్డీ వోలు రికార్డులతో సహా అందు బాటులో ఉంటున్నారన్నారు అడంగల్ లో తప్పుల సవరణ, ఎఫ్ లైన్ అర్జీలు, రీ సర్వే సమస్య లు, జాయింట్ ఎల్ పీఎం సమస్యలు, నిషేధిత భూముల రిజిస్టర్ నుంచి పట్టా భూములను తొల గించుట, ఆక్రమణల తొలగింపు, డీ పట్టా సమ స్యలు, ఇళ్ల స్థలాల పట్టాలు, భూ సేకరణ సమస్యలు వంటి వాటిని వీలైనంత త్వరగా పరి ష్కరించడంలో రెవెన్యూ క్లినిక్ కీలకపాత్ర పోషిస్తున్నట్లు వివరించారు. సాంకేతికపరమైన భూ సమస్యలు, మీ భూమి వెబ్సైట్కు సంబంధించిన సమస్యలు, సుమోటో కరెక్షన్స్, అడంగల్ నకళ్లు, కంబైన్డ్ స్పేర్లు వంటి వాటికి సంబంధించి వచ్చిన దర ఖాస్తులను పరిశీలించి. అప్పటికప్పుడే పరిష్కరిస్తు న్నట్లు వివరించారు. ప్రజ లు అనవసరంగా కార్యా లయాల చుట్టూ తిరగకుం డా ఒకే వేదికపై సమస్యల పరిష్కారం లభించేలా ఈ కార్యక్రమం దోహదం చే స్తుందన్నారు. రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహా రం, ప్రజల నమ్మకాన్ని పెంపొందించడంలో రెవెన్యూ క్లినిక్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

మ్యూటేషన్, రికార్డు దోషా ల సవరణ, వారసత్వ నమోదు తదితర సేవలు సమూలంగా అందించాలని ఆదేశించారు. మ్యుటేషన్ ద్వారా భూ యజమాన్యం మార్పులు కొనుగోలు, వారసత్వం నమోదు వేగవంతం చేస్తూ భూ పరిపాలన అంశాలలో పారదర్శకతతో పని చేయాలన్నారు.ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ, టైమ్‌బౌండ్ క్లియరెన్స్ పెండింగ్ కేసుల క్లియర్ చేయడంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు.పట్టాదారు పాస్ పుస్తకాల తప్పుల సవరణ ద్వారా పాత రికార్డుల్లో ఉన్న పేరు,సర్వే నంబర్ విస్తీర్ణం దోషాల గుర్తించి సవరించాలన్నా రు .ధృవీకరణ అనంతరం సవరణ పాస్ పుస్తకాలను ప్రతి నెల రెండో తేదీ నుండి 9వ తేదీ మధ్యలో గ్రామ సభల ద్వారా ఆయా యజమానులకు పంపిణీ చేయాలన్నారు. ఫిర్యాదు లు ఆధారంగా పరిష్కార చర్యలు గైకొనాలన్నారు. ప్రభుత్వ భూముల అర్హు లకు కేటాయింపు, గృహ నిర్మాణ, వ్యవసాయ అవసరాల కోసం పట్టాలు జారీ అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు

పంపిణీ తర్వాత రికార్డుల అప్‌డేట్ చేయాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాశీతి ప్రసంగిస్తూ డ్రోన్లు, డీజీపీఎస్, కోర్స్ టెక్నాలజీ ద్వారా సర్వే ఆఫ్ ఇండియా వారి సహకా రంతో ఖచ్చితమైన సర్వే నిర్వహించి అర్హులకు రాజముద్ర తో కూడిన భూ పట్టాలను జారీ చేయాల న్నారు.పాత రికార్డులతో తేడాల సమీక్ష, సరిదిద్దడం చేయాలన్నారు.కుల ధృవ పత్రాల జారీకి డిజిటల్ ధృవీకరణ విధానం అమలు చేయాలన్నారు.

తప్పుడు ధృవపత్రాల నిరోధానికి చర్యలు చేపట్టా లన్నారు. ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్ కు వాయిస్ ఆధారిత సేవ, బహు భాషా మద్దతు వ్యవస్థలు ఏర్పా టు చేయాలన్నారు. ఐ వి ఆర్ ఎస్ గ్రామ సభలు, ప్రత్యేక సమావేశాల ద్వారా అభిప్రాయాల సేకరణ చేపట్టి సంతృప్తి స్థాయిలను మెరుగుపరచాలన్నారు. రెవెన్యూ డిజిటల్ రికార్డులు తయారీ,భూ రికార్డుల పూర్తి డిజిట లైజేషన్.మ్యాప్‌లతో అనుసంధానించిన ఆన్లైన్ డేటాబేస్ వ్యవస్థ ను అందుబాటులోకి తేవాల న్నారు.రెవెన్యూ క్లినిక్‌లు భూవివా దాలు, రికార్డు సవరణలకు సింగిల్ విండోగా పనిచేయాలన్నారు.

# ఆహార భద్రత అధికారిని కలిసిన దిశ బృందం...

### - పాల బూతులతో పాటు మంచినీళ్ల ప్లాంట్లు కూడా తనిఖీ చేయాలి..



**కాకినాడ ( మనసులో మాట) ఫిబ్రవరి 24..** రెండు రోజుల క్రితం రాజమండ్రిలో జరిగిన కల్తీ పాలు యావత్ రాష్ట్రంలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిందని కల్తీ జరిగిందని తెలిసిన తర్వాత కంటే ముందుగానే సంబంధిత అధికారులు కాకినాడ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న వివిధ పాల కేంద్రాలను, మంచినీళ్ల కేంద్రాలను తనిఖీ చేసి వారికి తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని కాకినాడ నగరంలో ఉన్న అన్ని హోటల్ లు కూడా తనిఖీ చేసి నిల్వ మాంసం అమ్మకుండా తగు చర్యలు తీసుకోవాలని, కాకినాడలో ఉన్న వివిధ ఆహార పదార్థాల విధులలో కార్పొరేషన్ అధికారులు ఎప్పటికప్పుడు శానిటేషన్ చేసి తగు చర్యలు తీసుకుని హోటల్స్ వారికి కూడా సూచనలు చేయాలని ప్రజల ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలని దిశ కమిటీ నెంబర్లు కార్పొరేషన్ వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ,అలాగే ఆహార భద్రత జిల్లా అధికారి కి మెమోరాండం అందజేశారు. అనంతరం పత్రికా ప్రకటన విడుదల చేశారు. అధికారుల పైనే ఆధారపడకుండా ప్రజలు కూడా తమ వంతుగా శు భ్రమైన ఆహారం తీసుకుంటూ ఎక్కడైనా కల్తీ జరిగిందని అనుమానం వచ్చిన సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకునే విధంగా ముందుకు సాగాలని దిశా కమిటీ మెంబర్ లు నందమూరి వినోద్, స్వాతి లక్ష్మి, సోనీ ఫ్లోరిన్ తదితరులు తెలిపారు.

# అంగనవాడిలను ఓటమి ప్రభుత్వం మోసగించింది - సిఐటియు సత్తిబాబు



**పెద్దాపురం (మనసులో మాట) ఫిబ్రవరి 24;** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అంగన్వాడీలను దారుణంగా మోసగించిందని పెద్దాపురం మండలం సిఐటియు అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు ఆరోపించారు. మంగళవారం ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పెద్దాపురం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద చేపట్టిన ఆందోళన కార్యక్రమం సందర్భంగా సత్తిబాబు మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో 42 రోజుల పాటు అంగన్వాడీలు సమ్మె నిర్వహించగా తెలుగుదేశం, జనసేన బిజెపి నేతలు హామీలపై హామీలు ఇవ్వటం జరిగిందన్నారు. అధికారాన్ని సాధించిన తర్వాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి లకు కనీసం ఒక రూపాయి కూడా వేతనం పెంచలేదన్నారు. అంగన్వాడి సమస్యలను పట్టించుకోలేదని, అంగన్వాడీల పట్ల కూటమి ప్రభుత్వం పక్షపాత ధోరణి అవలంబిస్తుందని రాష్ట్ర కమిటీ సభ్యురాలు తలారి నాగమణి అవరోపించారు. మార్చి 2న అంగన్వాడి సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు పద్మ ఎస్తేరు రాణి షేక్ పాపయమ్మ వరలక్ష్మి జాగరపు కుమారి తులసి విజయ్ అమల రాజేశ్వరి స్నేహలత చంటి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు. ఆందోళన అనంతరం తమ న్యాయ సమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఐసిడిఎస్ అధికారులకు వినతిపత్రం అందించారు



### ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు ప్రజా భద్రతపై..

# అవగాహన సమావేశం నిర్వహణ

**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 24..** కాకినాడ జిల్లా ఎస్. పి బిందు మాధవ్ ఆదేశాల ప్రకారం జిల్లా లోని పోలీసు స్టేషన్ ల పరిధిలో ఈరోజు ఆటో రిక్షా డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలు, ప్రజా భద్రత మరియు చట్ట పరిరక్షణకు సంబంధించి అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పోలీస్ అధికారులు ఆటో డ్రైవర్లకు ఈ క్రింది అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు.ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలి. ఓవర్లోడింగ్ మరియు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయరాదు.డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పర్మిట్ వంటి అవసరమైన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలి.మద్యం సేవించి వాహనం నడపరాదు. మహిళలు మరియు చిన్నారుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలి.అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.ఎలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు సహకరించరాదు.నియమాలను ఉల్లంఘించిన పక్షంలో కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ సమావేశం అనంతరం డ్రైవర్లతో పరస్పర చర్చ నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేశారు.

# ఈశ్వరిభాయి జీవితం ఆదర్శనీయం




**ముమ్మిడివరం(మనసులో మాట) ఫిబ్రవరి 24..** భారత రిపబ్లికన్ పార్టీ నాయకురాలిగా,అంబేద్కరైట్ గా, మహిళల హక్కుల కోసం పోరాడిన యోధురాలు మాజీ ఎంఎల్ఏ జెట్టి ఈశ్వరీ భాయి జీవితం ఆదర్శనియమని రిపబ్లికన్ పార్టీ కొనియాడింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో మంగళవారం ఈశ్వరి భాయి 35 వర్ధంతి కార్యక్రమం ఆర్ పిఐ జిల్లా కార్యదర్శి చికురు మిల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది.తొలుత ఈశ్వరి భాయి చిత్రపటానికి, అంబేద్కర్ విగ్రహానికి డి ఆంజనేయులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో మొట్టమొదటి మహిళా కార్పొరేటర్ గా, రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా పని చేయడమే కాకుండా రెండుసార్లు ఆర్ పిఐ శాసన సభ్యురాలిగా పని చేసి బడుగు బలహీన వర్గాల సమస్యలపై సభలో గళమెత్తిన యోధురాలని, కంచికిచర్ల కొటేషు దమనకాండ పై అసెంబ్లీలో చర్చకు పట్టు బడితే దీనికి అడ్డుపడిన మంత్రి పై చెప్పు విసిరిన దీశాలి ఈశ్వరీ భాయి అని కొనియాడారు. బడుగు,బలహీన వర్గాల మహిళల ఆత్మగౌరవం మరియు సాధికారత కోసం చేసిన కృషిని కొనియాడారు.శరత్ మాట్లాడుతూ విద్య,ఐక్యత మరియు సామాజిక భాద్యతలను పెంపొందించుకుని ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డి ప్రసాద్, వడ్డీ నాగేశ్వర రావు, పి వి చక్రవర్తి,కాశి సత్యనారాయణ(హైదరా బాద్), సింహాద్రివర్మ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అక్రమ సాగు ఆగకపోతే కరెంట్ కట్ చేస్తాం



**ముమ్మిడివరం (మనసులో మాట) ఫిబ్రవరి 24..** కాట్రేనికోన మండలం దొంతికూరు గ్రామంలో మంచినీటి చెరువు సాగుకు అనుమతులు పొంది ఉప్పునీటి సాగు చేస్తున్న రైతుకు మంగళవారం తాసిల్దార్ ఆధ్వర్యంలోని మండల కమిటీ నోటీసులు జారీ చేసింది. కొత్తపల్లి నరసింహమూర్తి అనే వ్యక్తి చేపల చెరువు చేసేందుకు అనుమతి పొందాడు. తర్వాత దానిని రొయ్యల చెరువుగా మార్చాడు. ఉప్పు నీటిని పక్కనే ఉన్న మంచినీటి బోదేలోకి దింపడంతో చుట్టుపక్కల వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో బాధితులు జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించారు. విద్యుత్ శాఖ ఎస్ ఈ సంబంధిత విషయమై క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులకు న్యాయం చేయాలని మండల స్థాయి కమిటీని ఆదేశించారు. దీంతో తాసిల్దార్, విద్యుత్ శాఖ ఏఈ, మత్స్యశాఖ ఏఈ, వ్యవసాయ శాఖ తోపాటు సంబంధిత అధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. వాస్తవాలను నిగ్గు తేల్చారు. దీంతో కొత్తపల్లి నరసింహమూర్తికి నోటీసులు జారీ చేశారు. చేపల చెరువు గా మార్చుకోవాలని, లేదా విద్యుత్ కనెక్షన్ ను తీసేస్తామని హెచ్చరించారు.

# పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణి



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 24..** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలంలోని రాజపూడి గ్రామానికి చెందిన వనదుర్గ మహాపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మల్లిసాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్న 71 మంది విద్యార్థిని, విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు.విద్యార్థులంతా రానున్న పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.



## కోనసీమలో కొబ్బరి పరిశ్రమలు నెలకొల్పాలి

### - ఎమ్మెల్యే ఆనందరావు

**అమలాపురం(మనసులో మాట) ఫిబ్రవరి 24..** ఏపి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై గళమెత్తారు. జిల్లాలోని పేదవర్గాలను, ముఖ్యంగా మహిళా కార్మికులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో సుమారు లక్ష ఎకరాల్లో కొబ్బరి పంట సాగవుతోందని జిల్లా పరిశ్రమల శాఖ వద్ద 600 పైగా క్వాయర్ పరిశ్రమలు నమోదవ్వగా, మరో 500 వరకు చిన్న చిన్న అన్-రిజిస్టర్డ్ పరిశ్రమలు మనుగడలో ఉన్నాయన్నారు. ఈ పరిశ్రమల్లో మెజారిటీ వాటా డ్వాక్రా మహిళలదే వీరు ప్రధానంగా డొక్కా తాడు తయారు చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఎంతో శ్రమతో తయారు చేసిన డొక్క తాడుకు మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో మహిళలు తయారు చేసిన తాడును దళారులు తక్కువ ధరకు కొంటున్నారు. దీనివల్ల కష్టానికి తగ్గ ప్రతిఫలం వారికి లభించడం లేదని సభాపతి దృష్టి కి తీసుకొచ్చారు. ప్రభుత్వమే స్వయంగా కొబ్బరి పీచు ఉత్పత్తుల ధరలను నిర్ణయించి, మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, విదేశీ ఎగుమతుల స్థాయికి తగ్గట్టుగా జిల్లాలో ఒక భారీ మెగా క్వాయర్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అసనందరసవు తెలిపారు.

ఉపాధి కల్పన: ఈ పరిశ్రమల ద్వారా సుమారు 5 నుండి 10 వేల మంది మహిళలకు ఉపాధి లభిస్తుందని ఇంకా మెరుగైన కొబ్బరి పరిశ్రమ లు కోనసీమ కు తీసుకొస్తే అనేక మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే సూచించారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెన్యూర్' లక్ష్యాన్ని చేరుకోవడానికి కోనసీమలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలు అత్యంత అనువైనవన్నారు. ఈ పరిశ్రమల ఏర్పాటు ద్వారా జిల్లాలో నిరుద్యోగ సమస్య కూడా గణనీయంగా తగ్గుతుందని ఆనందరావు స్పష్టం చేశారు.

## రక్షితకు పద్య పట్టణంలో తృతీయ బహుమతి




**అనపర్తి (మనసులో మాట) ఫిబ్రవరి 24:** జిల్లాస్థాయి భాషా ఉత్సవాల్లో భాగంగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో జిల్లా విద్యాశాఖ అధికారి కే. వాసుదేవరావు సారథ్యంలో నిర్వహించిన పోటీలలో బిక్కవోలు మండలం, మెల్లూరు మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలకు చెందిన, కంచుమర్తి ధరణి లక్ష్మి సుజితకు స్పెషల్ టాలెంట్ లో భాగంగా, ద్వితీయ బహుమతి లభించింది. మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాల బిక్కవోలు మెయిన్ కి చెందిన పల్లి రక్షితకు పద్య పటనం లో తృతీయ బహుమతి సాధించినట్లు బిక్కవోలు మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ వివి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు.

## భారత్‌బల్గేరియా పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ సభ్యునిగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 24..** 18 వ లోక్‌సభ కాలానికి సంబంధించి భారత పార్లమెంట్‌లో బల్గేరియాతో పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ ఏర్పాటు చేయబడింది. రెండు దేశాల మధ్య పార్లమెంటరీ సంబంధాలను బలోపేతం చేయడం, పరస్పర అవగాహనను పెంపొందించడం,ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించడం ఈ గ్రూప్ ప్రధాన ఉద్దేశ్యం. లోక్‌సభ స్పీకర్ సానా సతీష్ బాబు ని భారత్‌బల్గేరియా పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ సభ్యునిగా నామినేట్ చేశారు.

ఈ నియామకం ద్వారా భారత్ మరియు బల్గేరియా దేశాల మధ్య పార్లమెంటరీ స్థాయిలో సత్సంబంధాలు మరింత బలపడనున్నాయన్నారు.

# ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు...

### - భవిష్యత్ లో వాతావరణం మార్పులను గూర్చి సర్వే పై అవగాహన సదస్సు

**ఏలేశ్వరం (మనసులో మాట) ఫిబ్రవరి 24..** ఏలేశ్వరం ప్రభుత్వ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లో జరిగిన వాతావరణం లో వచ్చే మార్పు పై లయ సంస్థ, డిగ్రీ కళాశాల విద్యార్థుల చే సంయుక్తం గా నిర్వహించే సర్వే కార్యక్రమం కి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సునీత అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితి లో వాతావరణం లో వచ్చే పెను మార్పు లను ముందుగానే ఊహించి ఏలేశ్వరం పట్టణం విద్యార్థుల చే సర్వే నిర్వహించడం వల్ల భవిష్యత్ లో వచ్చే పరిణామం ల గూర్చి ముందుగానే గ్రహించ వచ్చు అన్నారు .ఈ



కార్యక్రమం లో పాల్గొన్న లయ ప్రతినిధి పి. శ్రీను మాట్లాడుతూ ఏలేశ్వరం పట్టణం లో 20 వార్డ్ లాల్లో నివసిస్తున్న ప్రజల జీవన పరిస్థితి, వారి అవసరాలు, భవిష్యత్ లో ప్రజల కు ఏ ఏ అవసరాలు, వారికీ కావాలి. ఎంత మందికి స్వంత ఇండ్లు ఉన్నాయి. ఇంకా ఎంత మందికి ఇండ్లు లేవు. దరిద్రరేఖ దిగువలో ఉన్నారు. వారి ఆదాయం వివరాలు తదితర అంశాలు విద్యార్థులకు వివరించారు. ఈ అవగాహన సదర్స్ ద్వారా భవిష్యత్ లో సోలార్ ద్వారా విద్యుత్ వినియోగం, మంచినీటి వనరుల అభివృద్ధి ఏవిధం గా చేయొచ్చు అనే అంశాలు సేకరణ కు విద్యార్థుల నేర్చుకోవాలని భోటని లెక్చలర్, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ ప్రయాగ మూర్తి ప్రగాఢ తో పాటు ఆదివాసీ అభ్యుదయ సొసైటీ సంస్థ కార్యదర్శి పట్నాయక్ డిగ్రీ కళాశాల విద్యాధిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం

**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 24..** జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ జనసేన నాయకులతో కలిసి పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ఆదర్శం గా తీసుకుని డొక్కా సీతమ్మ క్యాంటీన్ పేరుతో నిరుపేద ప్రజలకు భోజనాన్ని అందించే కార్యక్రమం గత రెండు సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నాను అని,పేదవాడి ఆకలి



తీర్చడం లో ఉన్న సంతృప్తి ఏ పని లో లేదు అని తుమ్మలపల్లి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతుపవన్ కళ్యాణ్ ను స్ఫూర్తి గా తీసుకుని మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాదారపు వీరబాబు, కురుమళ్ళ నాగేశ్వరరావు, పాబోలు స్వామి, డ్రిల్ మాస్టర్, గంధం శ్రీనివాస్, సత్తి సోమరాజు, ఎర్రమల రాజు, ముత్యాల వెంకటరాజు, మండపాక పాపన్న దొర, ఎర్ర సాయి, రామకుర్తి శ్రీమన్నారాయణ, అడబాల వీరబాబు, యానాలా నాగేశ్వరావు, మెడిబోయిన బాబురావు, మేడిశెట్టి గోవిందు, వీర మహిళలు హైస్కూల్ చైర్మన్ వై .పద్మావతి, వంటేటి మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె.నరసింహ నాయక్ ఆధ్వర్యంలో

# మాతృ మరణాలు, శిశు మరణాలపై జిల్లా కమిటీ సమీక్ష సమావేశము

**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 24..** మాతృ మరణాలు, శిశు మరణాలపై, వివేకానంద మీటింగ్ హాలు, కలెక్టరేట్ కాకినాడ నందు కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ సగిలి షాన్ మోహన్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.జె. నరసిశీహ నాయక్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమీక్ష సమావేశము మంగళవారం నిర్వహించేరు.



జిల్లాలో అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలలలో (3వ త్రైమాసికంగా ) జరిగిన పి.హెచ్.సి తేటగుంట, చేబ్రోలు, గాడిమొగ, జె.అన్నవరం యు.పి.హెచ్.సి సీతారామనగర్ కాకినాడ, వీరవరపు పేట, తుని లకు సంబంధించి మొత్తం 7 మాతృమరణాలు పై సమీక్షించి వాటికి గల కారణాలను విశ్లేషించి మాతృ మరణాలు అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వైద్య అధికారులకు, సిబ్బంది కి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.

జిల్లాలో అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలలలో (3వ త్రైమాసికం) జరిగిన పీ.హెచ్.సి.కరప, పీ.హెచ్.సి.కాత్రావులపల్లి , యూ.పీ.హెచ్.సి. గాంధీనగర్ సంబంధించి 3 శిశు మరణాలను సమీక్షించి వాటికి గల కారణాలను విశ్లేషించి శిశు మరణాలు అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వైద్య అధికారులకు, సిబ్బంది కి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇక ముందు కూడా మరణాల సంఖ్య తగ్గించడం కొరకు మరింత భాధ్యత వహించి ప్రతి ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలలో శిశు మరణాలు జరగకుండా అవగాహనా సదస్సులు చెయ్యాలని ఆరోగ్య సిబ్బందిని కోరారు. కావున జిల్లాలో సిబ్బంది అందరూ శిశు మరణాలు తగ్గించే దిశగా ప్రతి ఒక్కరూ పనిచెయ్యాలని ప్రభుత్వం ఆదేశించిన మాతా, శిశు లక్ష్యాలను వివిధ శాఖల సమన్వయంతో నూటికి నూరు శాతం సాధించాలని ఆదేశించారు.

సురక్షిత్ మాతృత్వ అస్వాసన్ (సుమన్), ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (పి.ఎం.ఎస్.ఎ) మరియు హిస్ట్రాక్టమి జిల్లా స్థాయి కమిటి సమావేశములు జరిగినవి. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు అయిన జి.జి.హెచ్. సి.ఎస్.ఆర్.ఎం.ఒ డా. పి. కోమల, ఇన్ ఛార్జ్ డి.సి.హెచ్.ఎస్. డా.మహేశ్వరరావు, డి.ఎల్.టి.ఒ డా. చలమయ్య, డీఐవో డా. కె.వి. సుబ్బ రాజు, హెచ్ఒడి గైనిక్, పిడియాట్రిక్ అసోసియేట్ ప్రొఫెసర్ లు, ఆరోగ్య శ్రీ కొ ఆర్డినేటర్ డా. రాధా కృష్ణ, పెద్దాపురం డివిజనల్ ఆఫీసర్ డా. ఎన్. ప్రశాంతి, ఐ.సి.డి.సి. పి.డి, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం జిల్లా పిహెచ్సి, యుపి.హెచ్.సి వైద్యులు, ఫీల్డ్ స్టాఫ్ పాల్గొనుట జరిగినది అని ఒక ప్రకటనలో డి.ఎమ్.హెచ్.ఓ డా.జె. నరశింహ నాయక్ తెలియజేశారు.

### 120 మంది తలసేమియా కేర్ యూనిట్ నందు బాధితులకు....

# ఇండియన్ రెడ్ క్రాస్ కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బ్లడ్ ట్రాన్స్లేషన్

**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 24..** ఇండియన్ రెడ్ క్రాస్ కాకినాడ జిల్లా శాఖ వారు తలసేమియా 120 మంది బాధితులకు ప్రతి మంగళ, శుక్రవారాల్లో జరిగే బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్ అనే ప్రక్రియలో తలసేమియా కేర్ యూనిట్ నందు చేస్తున్న ప్రక్రియలో మంగళవారం 12 మంది తలసేమియా బాధితులు పాల్గొనడం జరిగింది. వారికి ఈ ట్రాన్స్ఫ్యూషన్ జరుగుతున్నప్పుడు హోప్ 4 స్పందన చాప్టర్ అనేటువంటి ఎన్ఆర్ఐ సంస్థ వారు ఇచ్చినటువంటి బలవర్ధమైన ఆహారము వారికి ఇవ్వటం జరిగింది. ఈ 12 మందికి కూడా



వారిచ్చేటువంటి ఆహారాన్ని భుజించి వారు త్వరగా కోలుకోవాలని, ఆ సంస్థ వారు కోరుట ఇది చాలా ముందుకు వచ్చేటువంటి విషయం గా భావించి వారు ఇచ్చినటువంటి ఈ కిట్లు ఏవైతే ఉన్నాయో అందరికీ కూడా కుటుంబ సభ్యులకి వారి తల్లిదండ్రులకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి ప్రెసిడెంట్ వి. ఎల్.గాంధీ పాల్గొన్నారు. ఆయన ద్వారా ఈ కిట్లన్నీ కూడా వాళ్ళకి అందచేయటం వారి తల్లిదండ్రులు అందరు కూడా చాలా సంతోషించారు భవిష్యత్తులో కూడా వారికి ఏ విధమైనటువంటి కార్యక్రమాలు కానీ ఏ అవసరమైన సహాయం తప్పకుండా అందుతుందని ఆయన హామీ ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ వైద్యులు మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాజులూరు లో ఉపాధి హామీ సామాజిక తనిఖీ

### - 2 లక్షల 49 వేల రూపాయలు రికవరీకి ఆదేశం

మండల కేంద్రమైన కాజులూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ నిర్వహించి బాధ్యులైనవారి నుండి 2 లక్షల 49 వేల రూపాయలు రికవరికి ఆదేశించినట్లు డ్వామా పీడీ అడప వెంకటలక్ష్మి తెలిపారు. మంగళవారం కాజులూరు మండల పరిషత్ ఆవరణలో మండలంలోని 26 గ్రామాలకు సంబంధించి 2024 -25 ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీల్లో భాగంగా 26 గ్రామాలకు సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామంలో ఇటీవల నిర్వహించిన సామాజిక తనిఖీల్లో గుర్తించిన అంశాల పూర్తి వివరాలను దోమ పిడి అడపా వెంకటలక్ష్మి వెల్లడించారు. ఉదయం 10 గంటల నుండి 17వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక (పబ్లిక్ హియరింగ్) కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం




మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీ+చీ=జు+గూ) పరిధిలో చేపట్టబడింది. మండలంలోని 26 గ్రామపంచాయతీలలో అమలు చేసిన 1292 పనులపై సామాజిక తనిఖీ బృందం సమగ్ర పరిశీలన నిర్వహించింది. ఈ పనులకుగాను వేతనాల రూపంలో రూ. 8,65,46,242/- మరియు మెటీరియల్ రూపంలో రూ. 3,28,55,036/- వ్యయమై, మొత్తం రూ. 11,94,01,278/- ఖర్చు చేయబడినట్లు నివేదికలో వెల్లడైంది. ప్రతి గ్రామపంచాయతీలో తనిఖీలు పూర్తి చేసిన అనంతరం బృందం సమర్పించిన నివేదికపై ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించిన పథక సంచాలకులు, డ్వామా శ్రీ అడపా వెంకట లక్ష్మి నిర్ణయాలు ప్రకటించారు.

నివేదిక ఆధారంగా బాధ్యులైన సిబ్బందిపై రూ. 2,49,174/- రికవరీ విధించడంతో పాటు రూ. 3,000/-లను పెనాల్టీగా విధించారు. ప్రజా వేదిక ద్వారా పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు , కాకినాడ క్లస్టర్ అదనపు పథక సంచాలకులు పి. వసంత మాధవి , డ్వామా ఫైనాన్స్ మేనేజర్ పి. విజయ భాస్కర్ , డ్వామా హెచ్.ఆర్. మేనేజర్ జి. రాజేష్ ,





### మస్కట్ దేశంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న

# ఇద్దరు మహిళలను స్వదేశాన్ని తీసుకొచ్చిన మైగ్రేషన్ అధికారులు

**అమలాపురం(మనసులో మాట) ఫిబ్రవరి 24..** మస్కట్ దేశంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇద్దరు మహిళలను క్షేమంగా స్వదేశానికి రప్పించడంలో చొరవ చూపిన జిల్లా మైగ్రేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ అభినందించారు. రాజోలు మండలం తాటిపాక గ్రామానికి చెందిన కర్రీ సౌజన్య, కాట్రేనికోన మండలం కందికుప్ప గ్రామానికి చెందిన బొజ్జ లక్ష్మీ దుర్గ మస్కట్ దేశానికి ఉపాధి కోసం వెళ్లగా, అక్కడ వారికి హామీ ఇచ్చిన విధంగా పని కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సరైన పని లేకుండా ఒక్కో ఇంట్లో కొన్ని రోజులపాటు పని చేయించటం, తరువాత మళ్లీ పనిలోకి తీసుకోకపోవడం, నిర్దిష్ట బాధ్యతలు చెప్పకుండా ఆఫీసులో ఉంచడం వంటి పరిస్థితులు నెలకొన్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో బొజ్జ లక్ష్మీ దుర్గ భర్త బొజ్జా రాంబాబు జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయగా, తక్షణమే సంబంధిత కేసీఎం కు సమాచారం అందించి చర్యలు ప్రారంభించారు. అలాగే కర్రీ సౌజన్య భర్త భార్గవ రాజు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, సౌజన్య ఆరోగ్యం క్షీణించి పని చేయలేని స్థితిలో ఉన్నప్పటికీ ఏజెంట్ నిర్లక్ష్యంగా వ్యవహరించాడని తెలిపారు. ఆవిషయం పై ఏజెంట్ ను నిలదీయగా మొదట లక్ష రూపాయలు చెల్లిస్తేనే ఇండియాకు పంపిస్తామని చెప్పగా, కుటుంబ సభ్యులు అప్పు చేసి ఆ మొత్తాన్ని చెల్లించారు. అయితే అనంతరం మరొక లక్ష రూపాయలు చెల్లించాల్సిందేనని ఒత్తిడి తీసుకొచ్చి, లేకపోతే ఇండియాకు పంపే ప్రసక్తే లేదని చెప్పడం జరిగిందన్నారు. ఈ పరిస్థితిలో తీవ్ర ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు తెలిసిన వారి సలహా మేరకు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్‌ను సంప్రదించామన్నారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ (ఖజవీ) నోడల్ అధికారి కే. మాధవి, సమన్వయకర్త గోళ్ళ రమేష్ సంబంధిత ఏజెంట్‌తో సంప్రదింపులు జరిపి, అధికార స్థాయిలో అనుసంధానం చేసి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జరిగిన సమన్వయంతో కర్రీ సౌజన్య, బొజ్జ లక్ష్మీ దుర్గలను క్షేమంగా ఇండియాకు రప్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విదేశాలకు ఉపాధి కోసం వెళ్లే ముందు ప్రభుత్వ అనుమతి పొందిన రిక్రూటింగ్ ఏజెన్సీల ద్వారా మాత్రమే వెళ్లాలని, పూర్తి వివరాలు తెలుసుకుని ఒప్పంద పత్రాలను పరిశీలించుకోవాలని సూచించారు. ఎవరైనా విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్‌ను సంప్రదించాలని కోరారు. వలస కార్మికుల భద్రత, హక్కుల పరిరక్షణలో జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.

# రాష్ట్ర స్థాయిలో జరిగే క్రీడల్లో పాల్గొనేందుకు క్రీడాకారులు ఎంపిక

### జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి వి.సతీష్ కుమార్




**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 24..** జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సైక్లింగ్ జిల్లా స్థాయి ఎంపికలు మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ ఎంపికలు జిల్లా క్రీడా మైదానంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అనేక మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కఠినమైన ఎంపిక ప్రక్రియ అనంతరం మొత్తం 8 మంది బాలురు మరో 8 మంది బాలికలను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేసారు. ఎంపికైన క్రీడాకారులు రాబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లాను ప్రతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడా అధికారులు ఎంపికైన క్రీడాకారులను అభినందించి, వారు రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ ఎంపిక కార్యక్రమంలో వి. సతీష్ కుమార్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి, కొచ్ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ సి సి ఎల్ ఏ జయలక్ష్మి వీడియో కాన్ఫరెన్స్




**కాకినాడ (మనసులో మాట )ఫిబ్రవరి 24..** రీ సర్వే, పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ వంటి అంశాలపై మంగళవారం అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ జయలక్ష్మి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, రెవెన్యూ సర్వే అధికారులతో కలిసి హాజరయ్యారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ రీ సర్వే జరుగుతున్న గ్రామాలలో ఉప తహసిల్దార్, సర్వేయర్ల డిప్యూటేషన్ రద్దు చేయాలన్నారు. రీ సర్వే జరిగే గ్రామాలలోని సర్వేయర్లు తప్పనిసరిగా సంబంధిత గ్రామంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లాలో పట్టాదారు పాస్ పుస్తకం పంపిణీ ప్రక్రియ వేగంగా చేపట్టాలని, ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ లో మెరుగైన శాతం సాధించేలా ప్రభుత్వ సేవలు ఉండాలన్నారు. ప్రజలకు మేలు జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏడీ సర్వే ఎం.శ్రీనివాసరావు, కె.ఆర్.ఆర్సీ ఎస్డీసీ రత్నమణి, కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో రైతుల ఆందోళన

**వర్షానికి తడిసిన మిర్చి,పొగాకు పంటలు - చేతికి అందిన పంట వర్షపునీట తడవడంతో రైతుల గగ్గోలు**





**ఎటపాక( మనసులో మాట) ఫిబ్రవరి 24:** పోలవరం జిల్లా చింతూరు ఏజెన్సీలో సోమవారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురవడంతో రైతులకు దిక్కుతోచని స్థితిలో అయోమయంలో పడిపోయారు. అకస్మాత్తుగా రాత్రి 9 గంటల సమయంలో వర్షం కురవడంతో మిర్చి పంటలు కల్లాలలో తడిసి ముద్దయ్యాయి. ఎటపాక మండలంలో అధికంగా మిరప, పొగాకు, మొక్కజొన్న పంటలు అధికంగా సాగు చేస్తున్నారు. పొగాకు పంటలు పందిళ్లకు దండాలు కట్టి ఆరబెట్టే సమయంలో వర్షపు దాటికి పూర్తిగా దెబ్బతిన్నాయి. అలాగే మినుము పంటలు చీరలోనే కుప్పలు పడి ఉండడంతో అవి తీసే సమయం కూడా లేకపోవడంతో పూర్తిగా దెబ్బతున్నాయి. ఈ ఏడాది అన్ని కష్టాలను జయించి గోదావరి వరదలకు సాగు ఆలస్యం అయినా కానీ రైతులు వ్యవసాయమే జీవనాధారంగా భావించి ఉడుకులను అధిగమించి పంటలను సాగు చేస్తుంటే ఇలా అకాల వర్షాలు కురిసి చేతికిందేలోపే పంట మొత్తం నీటి పాలు అవడంతో రైతులు ఇలా అయితే అప్పుల ఊబిలో కూరుకుపోవాల్సిందేనని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వాలు మారిన కానీ రైతుని మాత్రం పట్టించుకునే నాధుడే లేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమని ఆదుకోకపోతే రైతులు కనుమరుగయ్యే పరిస్థితి ఉందని అంటున్నారు.

## సామర్లకోట మండలంలో జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**సామర్లకోట (మనసులో మాట) ఫిబ్రవరి 25;** కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మంగళవారం సామర్లకోట మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వేట్లపాలెం గ్రామానికి చెందిన సీతారామ రైస్ మిల్లును సందర్శించారు. రైస్ మిల్లులో బియ్యం నాణ్యతలను పరిశీలించాలి. ప్యాకింగ్ విధానంపై పరిశీలన చేసి, యాజమాన్యం, ఇతర నిర్వాహకులతో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడారు. మండల రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించి, రికార్డులను పరిశీలించారు. తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి సామర్లకోట మండలానికి సంబంధించిన వివరాలను జాయింట్ కలెక్టర్కు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వస్తున్న సమస్యలపై సత్వర చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రభుత్వాన్ని నియమ నిబంధనల ప్రకారం అర్జీలు స్వీకరించాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఆకస్మిక పర్యటనతో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన ఉద్యోగులు ఉలిక్కిపడ్డారు. రెవెన్యూ కార్యాలయ సందర్శన అనంతరం అధికారులకు, తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి కి జాయింట్ కలెక్టర్ భరత్ పలు సూచనలు, సలహాలు అందించారు.

## భూగర్భ జలాలు పెంపుపై క్షేత్రస్థాయి చర్యలు చేపట్టాలి

**- లీకేజీలు నివారణ, ఇంకుడు గుంతలు  నీటి సంరక్షణే లక్ష్యం**

**- రాబోయే వేసవిలో నీటి అవసరాలు దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా క్షేత్ర స్థాయి పనులు ప్రారంభించాలి**

**- జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి ...**



**ఏలూరు, ఫిబ్రవరి 24(మనసులో మాట)..** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం"జిల్లాలో భూగర్భ జలాలను పెంచుకునే అంశంపై" సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇరిగేషన్, భూగర్భ జలాలు, డ్వామా, మైక్రో ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆ దిశగా క్షేత్ర స్థాయిలో వెంటనే చర్యలు తీసుకోవాలని, భవిషత్తు కార్యాచరణపై పూర్తి స్థాయిలో నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ జలాలు గణాంకాలపై నిశితంగా దృష్టి సారించి, పెరుగుదల దిశగా స్పష్టమైన కార్యాచరణ చేపట్టాలని సూచించారు. డ్వామా ఆధ్వర్యంలో డిసిల్టేషన్, బుష్ క్లీరెన్స్, ఇంకుడు గుంతలు, కుంటలు పునరుద్ధరణ వంటి పనులకు సంబంధించిన సమగ్ర ప్రణాళికలు సిద్ధం చెయ్యాలని ఆదేశించారు. గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో కూడా జల సంరక్షణ పద్ధతులుపై స్థానిక సంస్థలు భాగస్వామ్యంతో చేపట్టాల్సి ఉందన్నారు. జలవనరులు శాఖ ప్రధాన కాలువల్లో లీకేజీలు నివారణ, గట్లు పటిష్టతపై తక్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో సమగ్ర నివేదిక అందజేయ్యాలని సూచించారు. భూగర్భ జలాలు శాఖ మండలాలు వారీగా ప్రత్యేక గణాంకాలు, రియల్ టైమ్ పర్యవేక్షణ అందించాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీలో భూగర్భ జలాలు పెరిగే దిశగా మండల అభివృద్ధి అధికారులు నిర్దిష్ట లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. జిల్లాలోని 394 గ్రామాల్లో ప్రస్తుతం 194 గ్రామాల్లో 8 నుంచి 20 మీటర్లు లోతులోనూ, 20 మీటర్లు పైబడి 200 గ్రామాల్లో భూగర్భ జలాలు స్థాయి ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తుతరాలకు నీటివనరులు సమృద్ధిగా ఉండే విధంగా భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని అన్నారు.



ఆదిశగా ముందస్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చెయ్యాలని అన్నారు. ప్రభుత్వంతో పాటు, ప్రైవేటు భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అడవులు సంరక్షణ పద్ధతుల్లో, విస్తృత స్థాయిలో ఇంకుడు గుంతలు నిర్మాణాలు, చెరువులు పూడిక తీతలు, ఇతర పరిరక్షణ వంటి చర్యలు ద్వారా నూటికి నూరు శాతం భూగర్భ జలాలు డిశ్చార్జ్ నిల్వలు చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. రాబోయే వేసవి సీజన్లో నీటి అవసరాలు దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా క్షేత్ర స్థాయి పనులు ప్రారంభించాలన్నారు.వచ్చే సమీక్ష సమావేశం నాటికి సమన్వయ శాఖలు అధికారులు సమగ్రనివేదికలు అందజేయాలని, అందుకు అనుగుణంగా జిల్లాలో భవిషత్తు కార్యాచరణ అమలు చేస్తామని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి స్పష్టం చేశారు.

### పెదపూడి మండలంలో

## రెచ్చిపోతున్న మట్టి మాఫియా



**పెదపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 25;** పెదపూడి మండలం లో మట్టి మాఫియా రెచ్చిపోతుంది. మండలం లోని కాండ్రేగుల, దోమాడ, కైకవోలు తదితర గ్రామాల నుండి పెద్ద ఎత్తున అక్రమ మట్టి రవాణా యదేచ్చగా కొనసాగుతోంది. స్థానికంగా ఉండే కొందరు వ్యక్తులు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన బడా వ్యాపారులతో డీల్ కుదుర్చుకుని, పెదపూడి మండలం నుండి మట్టి రవాణా సాగిస్తున్నారు. కోట్లాది రూపాయల మట్టి వ్యాపారం కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వానికి మాత్రం పైసా ఆదాయం లభించని పరిస్థితి నెలకొంది. మట్టి రవాణాకు సంబంధించి అంతా మా ఇష్టం అంటూ గొల్లల మామిడాడకు చెందిన చెందిన ఒక బడా నేత బాహటంగానే వివరించటం అధికార యంత్రాంగా వైఫల్యానికి దర్పణంగా నిలుస్తుంది. రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖ పంచాయతీరాజ్ శాఖల అధికారులకు మాత్రం అక్రమ మట్టి రవాణా పట్టకపోవడం విచిత్రం. ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. ప్రభుత్వానికి చెందాల్సిన పనులు చెల్లించకుండానే ఆయా వ్యాపారులు, దళారులు మట్టి రవాణా తో పెద్ద ఎత్తున లాభాలు ఆర్జించటం విశేషం. రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ట్రాక్టర్ల ద్వారా మట్టిని బయటకు తీస్తూ, కార్పొరేట్ స్థాయిలో లారీల ద్వారా ఎగుమతి చేయటం బహిరంగ రాష్ట్రమే ముఖ్యమైన కొందరు అధికారులను అక్రమ మట్టి వ్యవహారం పై ప్రశ్నిస్తున్నప్పటికీ, ఆయా అధికారులు స్పందించడం లేదు. విజిలెన్స్ ఏసీబీ అధికారులు మట్టి రవాణా మట్టి వ్యవహారాలపై దర్యాప్తు చేయాలని ప్రజలు కోరుతున్నారు





### రహదారి భద్రత నిబంధనలపై

## పోలీసులు ప్రచారం

**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 24..** కాకినాడ నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా లైన్స్ క్రాసింగ్, ఫుట్పాత్ వినియోగంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం మంగళ వారం కాకినాడ సూర్యనారాయణపురంలో ఉన్న యోగానంద్ హై స్కూల్లో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.

**అవగాహనలో భాగంగా సూచనలు:**

ట్రాఫిక్ సిగ్నల్ వద్ద రెడ్ లైట్ పడిన తర్వాత మాత్రమే, జీబ్రా లైన్స్ వద్ద రోడ్డును దాటాలని సూచించారు. జీబ్రా లైన్స్ లేని ప్రదేశాలలో ఇరువైపులా గమనించి జాగ్రత్తగా రోడ్డును దాటాలని తెలిపారు.

ట్రాఫిక్ సైన్స్లో మెండటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సూచికల ప్రాముఖ్యతను వివరించారు.

వన్వే రోడ్లలో తప్పుగా ప్రయాణించడం వల్ల జరిగే ప్రమాదాలపై హెచ్చరించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణించడం ప్రమాదకరమని, డ్రైవర్ పక్కన లేదా వెనుకవైపు కూర్చోరాదని తెలిపారు.

ఫుట్పాత్ ఉన్నచోట తప్పనిసరిగా ఫుట్పాత్పైనే నడవాలని, లేకపోతే రోడ్డుకు ఎడమవైపు జాగ్రత్తగా నడవాలని సూచించారు.

రోడ్డుపై నడుస్తూ సెల్ఫోన్ ఉపయోగించడం ప్రమాదకరమని హెచ్చరించారు. మోటార్సైకిళ్లు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు.

ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చట్టవిరుద్ధమని వివరించారు.

మద్యం సేవించి వాహనం నడపడం వల్ల చట్టపరమైన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు.

సామాజిక అవగాహన:

ఈవ్ టీజింగ్, హరాస్మెంట్, స్టాకింగ్ వంటి వేధింపులపై మహిళలు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళలకు ప్రత్యేక చట్టపరమైన రక్షణలు ఉన్నాయని తెలిపారు.

మద్యపానం, డ్రగ్స్, సిగరెట్లు, ఆన్లైన్ గేమ్స్ మరియు బెట్టింగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.

సైబర్ నేరాలపై అవగాహన:

ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్స్, ఆన్లైన్ జాబ్స్ మోసాలు, డిజిటల్ అరెస్టులపై జాగ్రత్తలు వివరించారు. అత్యవసర సేవల కోసం 112, సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ 1930, మహిళా హెల్ప్లైన్ 1972 నంబర్ల వినియోగాన్ని వివరించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్ రమేష్, ట్రాఫిక్-1 ఎస్ఐ, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను పాటించి రహదారి భద్రతకు సహకరించాలని అధికారులు కోరారు.

## డీప్ వాటర్ పోర్ట్ నాలుగో గేటు - కుంభాభిషేకం టెంపుల్ మధ్య రోడ్డు...

### మరామత్తు నిమిత్తం 26 నుంచి 28 వరకు మూసివేత

**కాకినాడ (మనసులో మాట( ఫిబ్రవరి 24..** కాకినాడ డీప్ వాటర్ పోర్టు నాల్గవ గేటు- కుంభాబిషేకం టెంపుల్ మధ్య ఏ.డి.బి (ఎన్ హెచ్ 516 ఎఫ్ ) రోడ్డులోని లెవల్ క్రాసింగ్ గేట్ మేజర్ మరమ్మతులు, ట్రాక్ రిపేర్లు నిర్వహించనున్న దృష్ట్యా 26 వ తేది ఉదయం 7 గంటల నుండి 28 వ తేది సాయంత్రం 7 గంటల వరకూ ఈ రోడ్డును మూడు రోజుల పాటు మూసివేసి ట్రాఫిక్ను ప్రత్యామ్నాయ మార్గంలో మళ్లించడం జరుగుతుందని కాకినాడ సీపోర్ట్స్ లిమిటెడ్ సంస్థ మేనేజర్, ఇంజనీరింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, వాహనదారులు ఈ అంశాన్ని గమనించాలని ఆయన కోరారు.



## రెవెన్యూ ఉద్యోగుల జెఏసీ క్యాలండర్ ఆవిష్కరణ

**తాళ్లరేవు (మనసులో మాట) ఫిబ్రవరి 24:** మండల రెవెన్యూ ఉద్యోగుల సంఘు క్యాలెండర్, డైరీలను ఇంఛార్జ్ తహసీల్దార్ టి.సూరిబాబు మంగళవారం ఆవిష్కరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సూరిబాబు వాటిని ఆవిష్కరించి అందరికీ అందజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వీరబాబు, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ పితాని సత్యన్నారాయణ మండల సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న ఆలయ నిత్య అన్నదాన పథకానికి రూ, లక్ష విరాళం



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 24..** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ లో నిర్వహించే నిత్య అన్నదాన్ని పథకానికి రాజమండ్రి చెందిన లలిత ఎండోకేర్,స్కిన్ కేర్ ఆసుపత్రి వైద్యులు మిథున్ చక్రవర్తి కుటుంబ సభ్యులు ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు కు రూ, 1,01,116 అందజేశారు. దాతలకు అర్చకులు ప్రత్యేక దర్శనం చేయించి తీర్థప్రసాదాలు వేద ఆశీర్వచనం అందజేశారు. సూపరిన్టెండెంట్ రాంబాబు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

### కాకినాడ జిల్లాలో అన్ని పట్టణ ప్రాంతాల్లో

## పారిశుధ్య కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయండి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి**



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 24..** జిల్లాలోని అన్ని పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు పటిష్టంగా అమలు అయ్యేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం నుండి పట్టణ ప్రాంతాల్లోని పారిశుధ్యం, వీధిలైట్లు, అన్నా క్యాంటీన్లు, ప్రజా మరుగుదొడ్లు నిర్వహణ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆధ్వర్యంలో అన్ని మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుని, పిఠాపురం, గొల్లప్రోలు, కాకినాడ, సామర్లకోట, పెద్దాపురం, ఏలేశ్వరం పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, వీధిలైట్లు, అన్నా క్యాంటీన్, ప్రజా మరుగుదొడ్లు నిర్వహణపై ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ ఇతర అంశాలు ఆధారంగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యంపై పరిసరాల పరిశుభ్రత అధిక ప్రభావితం చేసే అవకాసం ఉన్నందున పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రోడ్డు ప్రక్కల ఎప్పటినుంచో ఉండిఎపోయిన లెగసీ వేస్ట్ వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రతీ రోజు జరుగుతున్న పారిశుధ్ధ్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేసి, ప్రభుత్వం ఆదేశాల పటిష్టంగా అమలైయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా పోయిన వీధి లైట్లు స్థానంలో కొత్త లైట్లు వెంటనే పునరుద్ధరించాలన్నారు. అన్న క్యాంటీన్, ప్రజా మరుగుదొడ్లు నిర్వహణపై కుడా అధికారులు సక్రమంగా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ కమీషనర్లకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో తుని, పిఠాపురం, గొల్లప్రోలు, కాకినాడ, సామర్లకోట, పెద్దాపురం, ఏలేశ్వరం మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఏలేశ్వరం ఏ. పి. ఎస్ ఆర్టీసీ డిపో

## కార్మికులు నిరసన

**ఎలక్ట్రికల్ బస్సు లు ఆర్. టీ. సి సిబ్బంది ద్వారా నే నిర్వహించాలి**



**ఏలేశ్వరం (మనసులో మాట) ఫిబ్రవరి 24 ..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బస్సులు పేరుతో ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే చర్యలు మాను కోవాలని ఎన్. ఎమ్. యు పిలుపు మేరకు ఏలేశ్వరం డిపో ఆవరణలో కార్మికులు మంగళవారం నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు విధులకు ఎర్ర రిబ్బన్లు ధరించి హాజరైయ్యారు. అనంతరం సిబ్బంది భోజనం విరామ సమయం లో డిపో ప్రధాన గేటు వద్ద ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం డిపో అధ్యక్షుడు కె.ఎస్. కె. రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బస్సులను ప్రైవేట్ సంస్థలకు అప్పచెప్పే విధానాన్ని మాను కోవాలనివిజ్ఞప్తి చేసారు.విద్యుత్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బంది తోనే ఆ బస్ లను నడపాలని, ప్రస్తుతం ఏ. పి.ఎస్ ఆర్. టీ.సి లో ఖాళీగా ఉన్న కండక్టర్, డ్రైవర్ మెకానిక్, కార్యాలయ సిబ్బంది ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగం డిపో కార్యదర్శి కె. త్రిమూర్తులు, గ్యారేజీ అధ్యక్షుడు శేఖర్ బాబు, భీమన సూరిబాబు, వై అప్పారావు, కే ఎస్ నారాయణ, చింతపల్లి సతీష్, ముత్తా విష్ణు, రాజేష్, రవి ఉన్నారు.

# విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం ముఖ్యం

- "హాస్టల్ నిర్వహణ - విద్యార్థుల పరిశుభ్రత" పై అవగాహన సదస్సు
- హాజరైన ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్ లు, జిల్లా, రాష్ట్ర అధికారులు
- కొండపల్లి పాఠశాల నిర్వహణపై సెక్రటరీ మణికుమార్ ప్రశంసల జల్లు





**ఇబ్రహీంపట్నం (మనసులో మాట), ఫిబ్రవరి 24:** విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం చాలా ముఖ్యమని గిరిజన గురుకులం సెక్రటరీ మణికుమార్ స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి లోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలోని విద్యా ప్రమాణాలు, హాస్టల్ నిర్వహణ తీరుపై సెక్రటరీ మణికుమార్ ప్రత్యేక ప్రశంసలు కురిపించారు.

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాల మేరకు, ఆశ్రమ, గిరిజన గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్, వార్డెన్లకు "హాస్టల్ నిర్వహణ - విద్యార్థుల పరిశుభ్రత" అనే అంశంపై మంగళవారం ఒక ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మణికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. విద్యార్థులు ప్రతిరోజూ పాటించాల్సిన వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పాఠశాల, హాస్టల్ ప్రాంగణాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి. విద్యార్థులకు స్వచ్ఛమైన, శుద్ధి చేసిన మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో విద్యార్థులకు మరిన్ని ఆధునిక సదుపాయాలు కల్పించి, వారి ఆరోగ్యం పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే గురుకుల పాఠశాలల నిర్వహణలో కొండపల్లి గిరిజన గురుకుల బాలికల పాఠశాల ఆదర్శంగా నిలిచిందన్నారు.

**కొండపల్లి పాఠశాల 'భేష్'**

ఈ సందర్భంగా కొండపల్లి గిరిజన గురుకుల బాలికల పాఠశాలను సందర్శించిన సెక్రటరీ, అక్కడి క్రమశిక్షణ, హాస్టల్ నిర్వహణ, విద్యాబోధన తీరును చూసి ముగ్ధులయ్యారు. మిగిలిన పాఠశాలలు కూడా ఇదే అంకితభావంతో పని చేయాలని ఆయన ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ కే శైలజ, ఉపాధ్యాయులు,సిబ్బంది ఐక్యత, పాఠశాల నిర్వహణ, విద్యార్థుల విద్య, శుభ్రత పాటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ సదస్సుకు హాజరైన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాలల ప్రిన్సిపాల్స్, వార్డెన్లకు కొండపల్లి గిరిజన గురుకుల బాలికల పాఠశాలను మోడల్ గా చూపించారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సెక్రటరీ మణికుమార్ కోరారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ వైవిఎస్ ప్రసాద్, అడిషనల్ డైరెక్టర్ యం. సరస్వతి, జాయింట్ డైరెక్టర్ ప్రతిభ భారతి, డిప్యూటీ సెక్రటరీ (అకాడమిక్)కిషోర్ బాబు, డిప్యూటీ సెక్రటరీ (అడ్మిన్) ఎం మధుసూదన్ వర్మ, అసిస్టెంట్ సెక్రటరీ రఘునాథ్, ఎన్టీఆర్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి, కొండపల్లి గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కే. శైలజ, ఉపాధ్యాయులు నల్లమల్లి సునీత, బి.దీప్తి, పి. కాళేశ్వరి, శారద, అలేఖ్య, మాధురి, నాగదుర్గ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.







# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

- ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి
- చింతలూరులో అవగాహన సదస్సు

**ప్రత్తిపాడు,(మనసులోమాట) ఫిబ్రవరి 24..** బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని ఐ.సి.డి.ఎస్ అధికారులు అన్నారు. ప్రత్తిపాడు ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు పరిధిలోని చింతలూరు గ్రామంలో గల రూబెన్ మెమోరియల్ చర్చి నందు మంగళవారం బాల్య వివాహాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.దేశవ్యాప్తంగా చేపట్టిన "చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా" (బాల్య వివాహ రహిత భారత్) బాల్య వివాహ రహిత గ్రామాల ఏర్పాటులో భాగంగా ఈ 100 రోజుల ప్రత్యేక కార్యాచరణను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మండల పరిధిలోని వివిధ చర్చిల పాస్టర్లకు బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, చట్టపరమైన శిక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్ ఎన్. వరలక్ష్మి మాట్లాడుతూ వివాహ సమయంలో వధూవరుల వయస్సు ధృవీకరణ పత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని పాస్టర్లను కోరారు. బాల్య వివాహాల వల్ల చిన్న వయస్సులోనే గర్భం దాల్చడం, తద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో చింతలూరు చర్చి పాస్టర్ అబ్రహం శామ్యూల్ (నానిబాబు), కే.పి.ఎస్ కోఆర్డినేటర్లు సుధాకర్, శ్రీనివాస్,అంగన్వాడీ కార్యకర్తలు జి. జ్యోతి,దేవి, పలువురు క్రైస్తవ మత పెద్దలు పాల్గొన్నారు.

## పంటలు సంరక్షణపై వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం వల్ల

# అధిక దిగుబడి సాధించ వచ్చు

- జిల్లా ఉద్యాన శాఖ అధికారి జిల్లా కె.షాజా నాయక్



**ఏలూరు, ఫిబ్రవరి 24(మనసులో మాట)..** రైతులకు సమగ్ర పంట సంరక్షణపై వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చర్యలు తీసుకుని దిగుబడి నష్టాన్ని తగ్గించవచ్చునని, రైతులకు మరింత అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా ఉద్యానశాఖ అధికారి జిల్లా కె.సాజా నాయక్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. రైతులు పంటలో ఏవైనా సమస్యలు గమనించిన వెంటనే సమీప ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు. దెందులూరు మండలం విజయరాయి కొండల రావుపాలెం గ్రామాలలోని దశరథ రామయ్య, పాలడుగు సాంబ శివరావు వారి కోకో తోటలను జిల్లా ఉద్యాన అధికారి జిల్లా కె.షాజా నాయక్ నేతృత్వంలో ప్రాజెక్టు డైరెక్టర్ ఏపీఎంఐపీ యస్.రామమోహన్, శాస్త్రవేత్త సుశీల, ఐఐఓపీఆర్ విశ్రాంత శాస్త్రవేత్త కాలిదాస్ కోకో పంటలో కోలెటోట్రైకమ్, అంట్రాక్నోజ్ వ్యాధి మరియు పాడ్ బోరర్ (గ్రాశీస దీశీతీవతీ) పురుగు మందులు ప్రభావాన్ని పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి జిల్లా కె.షాజా నాయక్ రైతులతో మాట్లాడుతూ కోకో పంటలపై నలుపు/గోధుమ రంగు మచ్చలు, పండ్లు కుళ్ళి పోవడం, పూతలు ఎండిపోవడం వంటి లక్షణాలు కనిపించినట్లు తెలిపారు.

వ్యాధి మరియు పురుగు నివారణ కోసం క్రింది జాగ్రత్తలు పాటించాలని శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.తోటలో గాలి, వెలుతురు సరిగా ప్రసరించేలా క్రమం తప్పకుండా కొమ్మలు కత్తిరింపు చేయాలన్నారు. పాడైన కొమ్మలు, పండ్లను తొలగించటం వలన పూర్తిస్థాయిలో సంరక్షించ గలమని తెలిపారు. వ్యాధి నివారణ కొరకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు/లీటరు లేదా రెడోమిల్ 3 గ్రాములు / లీటరు లేదా కార్బెండాజిమ్ 1 గ్రాము/లీటరు నీటిలో కలిపి 1015 రోజులు వ్యవధిలో పిచికారీ చెయ్యాలని సూచించారు. తోటలో నీరు నిల్వలు లేకుండా సరైన డ్రైనేజీ సదుపాయం కల్పించాలని అన్నారు. పాడ్ బోరర్ నియంత్రణ దెబ్బతిన్న పండ్లను వెంటనే తొలగించి పూడ్చిపెట్టాలని, ఫెరోమోన్ ట్రాప్స్‌ను ఎకరాకు 45 ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైతే స్పైనోసాడ్ 0.5 మిల్లీ/లీటర్ లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు/లీటర్ లేదా సూపర్ ఎ 2మిల్లి లీటర్ / నీటిలో కలిపి పిచికారీ చెయ్యాలని అన్నారు. సమగ్ర పురుగు నివారణ పద్ధతులు (ఖూవీ) పాటించాలని, పూత రాలడాన్ని తగ్గించడానికి కాల్షియం క్లోరైడ్ 200 250 గ్రాములు / మొక్కకు చొప్పున వేసుకోవాలన్నారు. రైతులు పంటలో ఏవైనా సమస్యలు గమనించిన వెంటనే సమీప ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని రైతులను ఉద్యానవన శాఖ అధికారి కె.షాజా నాయక్ తెలిపారు.







# పి ఎం సూర్య ఘర్, సోలార్ ప్యానెల్ వెండర్స్ పై కాకినాడ కలెక్టర్ సమీక్షా

**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 24..** జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ వర్గాల గృహాలపై సోలార్ ప్యానల్ ఇన్స్టాలేషన్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఏపీఈపీడీసీఎల్ అధికారులు, సోలార్ ప్యానల్ వెండార్స్ తో జిల్లాలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసారు. పీఎం కుసుమ్ పథకం కింద రైతులకు సోలార్ పంపుసెట్లు ఏర్పాటు వంటి అంశాల పురోగతినిఈ సందర్బం గా సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద 19,593 మంది ఎస్సీ, ఎస్టీ గృహాలపై సోలార్ పానెల్స్ ఇన్స్టాల్ చేయుటకు ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఈ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు అవసరమైన సర్వే పనులు పూర్తి చేసి, ఇన్స్టాలేషన్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో అగ్రికల్చర్ ఫీడరులు వున్న సబ్ స్టేషన్ దగ్గరలో ప్రభుత్వ భూములు, ఖాళీగా ఉన్న ప్రైవేట్ భూములు గుర్తించడం ద్వారా అక్కడే సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి పగటి పూట రైతులకు నిరంతర వ్యవసాయ విద్యుత్ సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. పీఎం కుసుమ్ కింద 42.17 ఎం.డబ్ల్యూ జనరేషన్ కొరకు 170 ఎకరాలుకు గాను ఇప్పటికే కొమరగి వద్ద గుర్తించిన 82 ఎకరాలు ప్రైవేట్ భూమిని ఏపిఈపీడీసీఎల్ అధికారులు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

ఈ సమావేశంలో ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జీ.ప్రసాద్ ఇతర ప్రాంతాల విద్యుత్తు ఇంజనీరింగ్ అధికారులు, సోలార్ ప్యానల్స్ వెండార్స్ తదితరులు పాల్గొన్నారు.

# మనసులో మాట కథనాలకు అదిరిపోయే స్పందన..

- పిఠాపురానికి 40 మంది కొత్త పారిశుధ్య కార్మికులు!
- పట్టణ స్థాయి సమైక్య ద్వారా ఔట్‌సోర్సింగ్ నియామకాలకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్.
- పిఠాపురంలో అపరిశుభ్ర వాతావరణం పై పలుమార్లు కథనాలు ప్రచురించిన మనసులో మాట దినపత్రిక



**పిఠాపురం, (మనసులో మాట) ఫిబ్రవరి 24:** పిఠాపురం మున్సిపాలిటీలో పారిశుధ్య సిబ్బంది కొరతపై 'మనసులో మాట' పత్రికలో ప్రచురితమైన వరుస కథనాలకు ప్రభుత్వం ఎట్టకేలకు స్పందించింది. సిబ్బంది లేక పట్టణంలో పారిశుధ్యం పడకేసిందని, కొత్త నియామకాలపై అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారని గత ఏడాది డిసెంబర్ 20వ తేదీన ప్రచురితమైన కథనం పిఠాపురంలో వాస్తవిక పరిస్థితులు ఎత్తి చూపింది. కథనంపై ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం సానుకూల నిర్ణయం తీసుకుంది.

**తక్షణ నియామకానికి ఉత్తర్వులు..**

పట్టణంలో నెలకొన్న అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు కు 40 మంది అదనపు పారిశుధ్య కార్మికులను నియమించుకునే అధికారాన్ని కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఈ మేరకు అధికారిక లేఖను పంపిస్తూ, పట్టణ స్థాయి సమైక్య ద్వారా ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఈ నియామకాలు చేపట్టాలని స్పష్టం చేసింది.

**తాత్కాలిక ప్రాతిపదికన అనుమతి:**

ప్రస్తుతానికి పారిశుధ్య నిర్వహణ కుంటుపడకుండా ఉండేందుకు గాను, ఈ 40 మంది సిబ్బందిని తాత్కాలికంగా మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వం ఫిబ్రవరి 23వ తేదీన ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పట్టణ పరిశుభ్రతపై దృష్టి సారించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించింది. పత్రికా కథనం ద్వారా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పట్టణంలో కుంటిపడిన పారిశుధ్యం 40 మంది నియమకంతో అయిన సక్రమంగా జరిగి ప్రజా ఆరోగ్యానికి మేలు చేకూర్చేలా అధికారులు చర్యలు తీసుకుంటారని పుర ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
బుధవారం 25 ఫిబ్రవరి 2026 పేజీ : 14

# మహిళా శక్తికి శక్తి యాప్ సద్వినియోగం చేసుకోండి!

- ధర్మవరం మహిళా శక్తి టీమ్
- మహిళా కానిస్టేబుల్ గౌరీసుంకమ్మ పోలీస్ కానిస్టేబుల్ రవీంద్ర నాయక్



**ధర్మవరం ఫిబ్రవరి 24 (మనసులో మాట)..** జిల్లా ఎస్ పి ఆదేశాలు మేరకు ధర్మవరం డి ఎస్ పి ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణ పరిధిలో పి ఆర్ టి సర్కిల్ లో పలువురు మహిళలకు మంగళవారం శక్తి టీమ్ గురించి అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ధర్మవరం శక్తి టీమ్ మహిళా కానిస్టేబుల్ గౌరీ సుంకమ్మ మాట్లాడుతూ మహిళలు అందరూ వేధింపులకు గురి కాకుండా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న శక్తి యాప్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ధర్మవరం శక్తి టీమ్ 1 విభాగం మహిళా కానిస్టేబుల్ గౌరీసుంకమ్మ పీ.సీ., రవీంద్ర నాయక్ లు మహిళలకు విజ్ఞప్తి చేశారు.

## అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు

పలమనేరు ఫిబ్రవరి 24( మనసులో మాట ): పలమనేరు ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు పలు అంగన్వాడీ కేంద్రాలలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పలమనేరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎం. ఉమారాణి పేర్కొన్నారు. పలమనేరు ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కార్యకర్త పోస్టులు 2 అంగన్వాడి సహాయకురాలు పోస్టులు 58 ఉన్నాయి. ఈ పోస్టులకు అర్హత పదవ తరగతి పాస్ ఉండాలి. స్థిర నివాసురాలుగా ఉండాలి. దరఖాస్తులు చివరి తేదీ 7-3-26 మరిన్ని వివరాల కోసం కార్యాలయం లో సంప్రదించాలి.

## మతిస్థిమితం లేని గృహిణి చెరువులో పడి మృతి



ధర్మవరం ఫిబ్రవరి 24 (మనసులో మాట) పట్టణంలోని మాధవ నగర్ కు చెందిన చంద్రశేఖర్ భార్య పూజారి విజయలక్ష్మి (37) మతిస్మితం లేకపోవడంతో పట్టణంలోని ఒకటో మరో చెరువు వద్ద చెరువులో పడి ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా, పోలీసులు అక్కడికి చేరుకొని, ఉతదేహాన్ని బయటికి తీసి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. అనంతరం ఫోటోలో సోషల్ మీడియాలో తెలపడంతో, సోషల్ మీడియా ద్వారా కనుగొన్న కుటుంబ సభ్యులు మృతి చెందిన వారు విజయలక్ష్మి అని గుర్తించారు. అనంతరం మృతురాలి నాన్న చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతురాలు భర్త 15 సంవత్సరాల కిందటే వదిలి వెళ్ళిపోయాడు. కూతురు పదవ తరగతి చదువుతోంది. భర్త వదిలి వెళ్ళిన తర్వాత తండ్రివద్దే జీవనం కొనసాగిస్తూ వచ్చింది.

## మద్యం సేవించడానికి డబ్బు ఇవ్వలేదని రైలు కిందపడి వ్యక్తి మృతి



ధర్మవరం ఫిబ్రవరి 24 (మనసులో మాట) పట్టణంలోని కేతిరెడ్డి కాలనీలో రైల్వే పెన్షన్ వర్కర్ గా పనిచేస్తున్న దేబా మండల్ (19) తాగుడుకు బానిసైన అమ్మకు ఫోన్ చేసి మద్యం సేవించడానికి డబ్బులు అడిగాడు. కానీ అమ్మ తిరస్కరించడంతో, మనస్థాపం చెంది, తాగిన మైకంలో ఓ గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే కీ మాన్ గమనించి హిందూపురం రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. తదుపరి శవాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు ద్వారా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అనంతరం పోస్టుమార్టం తదుపరి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. హిందూపురం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతి చెందిన వ్యక్తి వెస్ట్ బెంగాల్ నివాసిగా గుర్తించడం జరిగిందని వారు తెలిపారు.

# శ్రీ కాటకోటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

## ధర్మవరం డిఎస్పీకి ఘన సన్మానం

- శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల కృషి
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు,
- అభినందనీయం భక్తుల రద్దీని సమర్ధంగా నియంత్రించిన పోలీసులు



**ధర్మవరం, ఫిబ్రవరి 24 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా తాడిమర్రి మండలంలోని చిల్లవారిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ కాటకోటేశ్వర స్వామి దేవస్థానం లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తుండటంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో సందడి నెలకొంది.

భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.ధర్మవరం డిఎస్పీ హేమంత్ కుమార్ నేతృత్వంలో విస్తృత స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయబడింది. ఆలయ ప్రధాన ద్వారాలు, పార్కింగ్ ప్రాంతాలు, రథోత్సవ మార్గాలు, చెరువు ప్రాంతాలు వంటి కీలక ప్రాంతాల్లో పోలీసు సిబ్బందిని మోహరించారు.భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేకంగా క్యూ లైన్లు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. మహిళలు, వృద్ధులు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు.ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా కొనసాగడంలో పోలీసుల కృషి విశేషమని గ్రామస్తులు అభినందించారు. ఈ నేపథ్యంలో చిల్లవారిపల్లి గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి డిఎస్పీ హేమంత్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. దుశ్శాలువాతో కప్పి, పూలమాలలు వేసి స్మారక చిహ్నం అందజేస్తూ తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా డిఎస్పీ హేమంత్ కుమార్ మాట్లాడుతూ, "భక్తుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత. ప్రజల సహకారంతోనే పెద్ద ఎత్తున జరిగే ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించగలుగుతున్నాం" అని పేర్కొన్నారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ప్రతినిధులు,యువకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన

# ఏఐసిటిఈ / డి ఈ ఏ ల్యాబ్ పలమనేరు ప్రాంతానికి వరం లాంటిది



**పలమనేరు ఫిబ్రవరి 24 ( మనసులో మాట):** పలమనేరు లోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో గత 20వ తేదీ ప్రారంభించబడినఏ ఐ సి టి ఈ -ఐ డి ఈ ఏ కళాశాలలోని విద్యార్థులు అధ్యాపకుల కేకాక పలమనేరు పరిసర ప్రాంతాలలో ఉన్న పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఇతర కళాశాలలో పనిచేసే అధ్యాపకులకు ఉపయోగపడుతుందని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం. రవీంద్రబాబు తెలిపారు.ఐ డిఈ ఏ ల్యాబ్ యొక్క ప్రధాన ఉద్దేశము కొత్త విషయాలను కనుకొనడము వినూత్నంగా ఆలోచించడము వివిధ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడము యువ వ్యవస్థాపకులను తయారు చేయడం ప్రాధాన్యమైనది.ఈ ఐ డి ఈ ఏ ల్యాబ్ నుఏ ఐ సి టి ఈ వారి విధులు కళాశాల యాజమాన్యం వారు సమకూర్చిన విధులు మొత్తం 90 లక్షల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగింది. ఈ ల్యాబ్ ను వివిధ శిక్షణా కార్యక్రమాలకు వర్క్ షీప్ ను ఏర్పాటు చేయడానికి వినూత్న విషయాలను కనుగొనడానికి ఉపయోగపడవచ్చును.ఈ ఐ డి ఈ ఏ ల్యాబ్ ను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం రవీంద్రబాబు, కళాశాల చైర్మన్ ఎం.ఆర్ సునీల్,డి ఆర్ డి ఓ చెన్నై కు చెందిన శాస్త్రవేత్త ఎన్ వెంకటరమణ తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ ఆర్. శరవణన్, హెచ్ ఓ డి లు అధ్యాపకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

- అంగన్వాడి యూనియన్ నాయకులు



**ధర్మవరం ఫిబ్రవరి 24 (మనసులో మాట)..** అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, తల్లికి వందనం తోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలని, డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్త ఆందోళన లో భాగంగా రెండవ రోజు మంగళవారం ధర్మవరం,( శ్రీ సత్య సాయి జిల్లా) ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలను నిర్వహించారు,
అంగనవాడి వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు సరస్వతి, చంద్రకళ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్,జె,వి, రమణ, మాట్లాడుతూ గత 42 రోజులు సమ్మె సందర్భంగా ఈరోజు ప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దలు, సమ్మె శిబిరాల వద్దకు వచ్చి అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఆ హామీలను అమలు చేసేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.రోజు రోజుకు అంగన్వాడీల పై పని భారం పెంచుతున్న ప్రభుత్వం జీతాలు పెంచేందుకు ఏమాత్రం సిద్ధపడటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు,ఇప్పటికైనా అంగన్వాడీలకు జీతాలు పెంచాలని, అర్హత కలిగిన మెయిన్ వర్కర్స్ ను సూపర్వైజర్ గా ప్రమోట్ చేయాలని, అంగన్వాడి సెంటర్ల లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్షలో అనంతరం మార్చి 02 న విజయవాడలోని అలంకార్ సెంటర్లో, మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు, సెక్టార్ లీడర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రారంభమైన షాప్ జిల్లా స్థాయి సైక్లింగ్ ఎంపికలు

- వన్ టౌన్ ఎస్ఐ ఉమాదేవి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కిషోర్

**ధర్మవరం ఫిబ్రవరి 24 (మనసులో మాట)..** పట్టణంలో షాప్ జిల్లా సాయి సైక్లింగ్ ఎంపికలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా వచ్చిన వన్ టౌన్ ఎస్ఐ ఉమాదేవి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కిషోర్ ,స్కూల్ గేమ్స్ కార్యదర్శి లక్ష్మీనారాయణ జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఎంపికలు కాలేజీ సర్కిల్ నుంచి ప్రియదర్శిని స్కూల్ వరకు నిర్వహించామని తెలిపారు. గెలుపొందిన విజేతలకు ఈనెల 28 నుంచి మార్చి 1వ తేదీ విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా రాధికార సంస్థ శిక్షకులు ఓం ప్రకాష్, ప్రతాప్, అసేంట్ తదితరులు పాల్గొన్నారు

## డప్పు కళాకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి



పలమనేరు ఫిబ్రవరి 24( మనసులో మాట):రాష్ట్రంలో ఉన్న డప్పు కళాకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డి.వి. మునిరత్నం పేర్కొన్నారు. అందులో భాగంగా మంగళవారం పలమనేరు పట్టణంలో ఏ.ఐ బీఎస్పీ కార్యాలయం నందు గుర్రం సుబ్రహ్మణ్యం అధ్యక్షతన డప్పు కళాకారుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు డి.వి. మునిరత్నం,మ మణి మాట్లాడుతూ....పూర్వికులు నుండి డప్పు కొట్టడం వృత్తిగా నమ్ముకుని దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న వృత్తిదారుల్లో డప్పు కళాకారులు కూడా ఉన్నారనే విషయం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియకపోవడం బాధాకరమన్నారు.శుభ, అశుభకార్యాలకు పట్టణ ,గ్రామీణ ప్రాంతాల్లో ముందున్న వ్యక్తులు డప్పు కళాకారులేనని గుర్తు చేశారు. డప్పులు కొట్టే సందర్భంలో కార్యనిర్వాహకులు ఇచ్చే అరా కొర సొమ్ముతో జీవనం సాగించడం కష్టతరంగా మారిందని తెలిపారు. ప్రభుత్వ స్పందించి డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు ప్రత్యేకమైన సంక్షేమం బోర్డు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రత్యేకమైన ప్రాధాన్యత నిరుపేద కుటుంబానికి రెండు ఎకరాలు భూమి ప్రమాద బీమా ఆరోగ్య భీమా రుసుము ప్రభుత్వం చెల్లించాలని కళాకారునికి డప్పు గజ్జె పెన్షన్ 6000 ఇవ్వాలని కోరారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక. గౌరవ అధ్యక్షులు,గుర్రం సుబ్రహ్మణ్యం,అధ్యక్షులు టి.మునిరత్నం,కార్యదర్శి సోమశేఖర్,కోశాధికారి ఆంజప్ప, ఉపాధ్యక్షులు కృష్ణప్ప,సహాయ కార్యదర్శి నారాయణప్ప, లతోపాటుగురు స్వామి,రమణప్ప, రామ్మూర్తి, శ్రీనివాసులను కమిటీ మెంబర్ గా ఎన్నిక చేశారు.

## ఆర్టీసీ బస్సుల స్థానంలో ప్రైవేట్ సంస్థ కు అప్పగించరాదు

- ఏపీపీటీడీ ఎన్ ఎం యు ఏ,



ధర్మవరం ఫిబ్రవరి 24 (మనసులో మాట) రాష్ట్ర కమిటీ మేరకు ఆర్టీసీ సంస్థ యాజమాన్యం 12 డిపోలలో ఎలక్ట్రికల్ బస్సులను ప్రైవేటు సంస్థ పిశాకిల్ సంస్థ ద్వారా ఏర్పాటు చేయడానికి నిరసిస్తూ ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు నిరసిస్తూ గేట్ మీట్ ద్వారా ఎర్రబడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం డిపో జోనల్ నాయకులు ఏ ఎస్ రావు రీజినల్ నాయకులు మోహన్ ,శంకరయ్య మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల స్థానంలో ప్రైవేట్ బస్సులను పినాకిని సంస్థ ద్వారా నిర్వహించేది యాజమాన్య మానుకోవాలని తెలిపారు. ఆర్టీసీలను సర్వనాశనం చేసే జిసిసి మోడల్ ను రద్దు చేయాలని, విద్యుత్ బస్సుల పేరుతో ఆర్టీసీ డిపోల మూసివేతను ఆపాలని, జిసిసి మోడల్ రద్దుచేసి విద్యుత్ బస్సులు నేరుగా ఆర్టీసీకే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో నాయకులు హరి, ఖాన్, శీన, వీర ,నాయక్, ప్రసాద్, శ్రీరాములు ,నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం

బుధవారం 25 ఫిబ్రవరి 2026




# వైరాలో భారీగా గంజాయి పట్టివేత

## వాహనాల తనిఖీలో పట్టుబడ్డ వైనం



**ఖమ్మం, ఫిబ్రవరి 24:** ఖమ్మం జిల్లా వైరాలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా రవాణా అవుతున్న 101.2 కిలోల ఎండు గంజాయితో పాటు 2.7 కిలోల హాషీష్ ఆయిల్‌ను పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ అనుమాస్పదంగా ఉన్న హర్యానా నెంబర్ ప్లేట్ కలిగిన కారును ఆపి చెక్ చేసింది. తనిఖీల్లో గంజాయి, హ్యాషిష్ ఆయిల్ బయటపడింది. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు చెందిన మహమ్మద్ అస్లాంను పోలీసులు అరెస్ట్ చేశారు. కారు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. వైరా ఎక్సైజ్ స్టేషన్‌కు నిందితుడిని అప్పగించారు. పోలీసులు స్వాధీ నం చేసుకున్న మత్తు పదార్థాల విలువ సుమారు 67.20 లక్షల రూపాయలుగా తెలుస్తోంది.



## లొంగిన వారిలో దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, జగన్, గంగన్న

- 40 ఏళ్ల అజ్ఞాతానికి మావోల వీడ్కోలు
- వారిపై ఉన్న రివార్డును అందిస్తామన్న డీజీపీ శివధర్ రెడ్డి
- కేవలం ఇక 11 మంది మాత్రమే అజ్ఞాతంలో ఉ న్నారని వెల్లడి



# మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

## డీజీపీ ఎదుట లొంగిన ప్రధాన నేతలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** తెలంగాణలో నలుగురు మావోయిస్టు అగ్రనేతలు మంగళవారం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా లొంగిపోయారు. వీరిలో పొలిట్ బ్యూరో సభ్యుడు (పీబీఎం) తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ అలియాస్ కుమ్మ దాదా, సెంట్రల్ కమిటీ సభ్యుడు (సీసీఎం) మల్లారాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్ అలియాస్ రంగారం, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్‌సీఎం) నూనె నరసింహా రెడ్డి అలియాస్ గంగన్న అలియాస్ రన్నా దాదా ఉన్నారు. 40 ఏళ్లకు పైగా అజ్ఞాతంలో పని చేసిన ఈ అగ్రనేతలు లొంగుబాటు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయినట్లు పోలీసులు ప్రకటించారు. ఈ నలు గురి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీలో అగ్రస్థాయి బాధ్యతలు నిర్వహించిన ఇద్దరు కీలక నేతలు జనజీవన స్రవంతిలోకి వచ్చినట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందిన ఇంకా 11 మంది అజ్ఞాతంలో ఉన్నారన్నారు. వారు కూడా త్వరలో జనజీవనంలోకి రావాలని డీజీపీ కోరారు. ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి అడవుల్లో లేరని, బయట ఎక్కడో షెల్టర్ తీసుకున్నట్లు గుర్తించామన్నారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీపై రూ.25 లక్షలు, మల్లారాజి రెడ్డిపై రూ.25 లక్షలు, బడే చొక్కారావు, నూనె నరసింహా రెడ్డి పై రూ.20 లక్షల చొప్పున నగదు రివార్డు మొత్తాన్ని వారికి అందజేస్తామని ప్రకటించారు. 2019లో తెలంగాణలో మావోయిస్టులు రిక్రూట్‌మెంట్ జరిగిందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. 1982లో సీపీఐ (ఎంఎల్) పీపుల్స్ వార్‌లో చేరిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ దండకార ణ్యంలో ఆయుధ దళ కార్యకలాపాలు నిర్వహించారు. 1984-89 మధ్య సిరోంచా, పెరిమిలి ప్రాంతాల్లో దళ కమాండర్‌గా పనిచేశారు. 1989లో డివిజనల్ కమిటీ సభ్యుడిగా, 2001లో సెంట్రల్ కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా, 2017లో సీఎంసీ ఇన్‌ఛార్జ్‌గా, తర్వాత పొలిట్ బ్యూరో సభ్యుడిగా(పీబీఎం) ఎదిగారు. 1970లలో ఉద్యమంలోకి వచ్చిన మల్లారాజి రెడ్డి.. 1980లలో డివిజనల్ కమిటీ, రాష్ట్ర కమిటీ స్థాయికి ఎదిగారు. 1990లో సీసీఎంగా నియమితులయ్యారు. మహారాష్ట్ర, దండకారణ్య ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2007లో పీబీ సభ్యత్వం, 2010-16 మధ్య ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దు స్పెషల్ జోనల్ కమిటీ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. 1996లో ఆర్‌ఎస్‌యూ ద్వారా పార్టీలో చేరి 1999-2000లో ఏటూరునాగారం-మహాదేవపూర్ ప్రాంతాల్లో పార్టీ సభ్యుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిం చారు. తెలంగాణ, ఇతర ప్రాంతీయ కమిటీలలో కీలక బాధ్యతలు చేపట్టారు. నూనె నరసింహా రెడ్డి కూడా రాష్ట్ర కమిటీ స్థాయిలో కీలక పాత్ర పోషించారు. మావోయిస్టు అగ్రనేతలు నలుగురు నేడు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయిన సంగతి తెలిసిందే. దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి(పొలిట్ బ్యూరో కమిటీ మెంబెర్).. మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్(సెంట్రమ్ కమిటీ మెంబెర్).. బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్(తెలంగాణ స్టేట్ సెక్రటరీ).. నూనె నరసింహారెడ్డి అలియాస్ గంగన్న సన్ను దాదా (స్టేట్ కమిటీ మెంబర్) పోలీసుల ముందు లొంగిపోయారు. పోలీసులు ఈ నలుగురినీ మంగళవారం మీడియా ముందుకు తీసుకువచ్చారు.

# ప్రజాజీవితంలోకి రావాలనే అజ్ఞాతం వీడాం

## ఇకప్రజల సమస్యల కోసం పోరాడుతాం

### లొంగిన మావోయిస్ట్‌లు దేవీజీ, రాజిరెడ్డి వెల్లడి



**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** మావోయిస్ట్ పార్టీకి చెందిన అగ్రనేతలు డిజిపి ఎదుట లొంగిపోయారు. అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చారు. ఈ సందర్భంగా దేవ్‌జీ మీడియాతో మాట్లాడుతూ.. 'అనారోగ్య కారణాల రీత్యా నేను లొంగిపోయాను. రహస్య జీవితం నుంచి బహిరంగ జీవితం గడపాలని భావిస్తున్నాను. దశాబ్దాల కాలం నుంచి నేను నమ్మిన సిద్ధాంతాల ప్రకారమే ప్రజల కోసం పనిచేస్తాను. ప్రజల సమస్యలపై ప్రజల్లో ఉండి పోరాటం చేస్తాను. త్వరలో రాజకీయ ప్రవేశం చేసి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని భావిస్తున్నాను. మీరు అడిగిన ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్పే పరిస్థితిలో లేను. నేను ఏది మాట్లాడినా అపార్థాలకు దారితీసే విధంగా ఉ ంటుంది. నేను రాజకీయ జీవితం కొనసాగించాలని కోరుకుంటున్నాను. మీరడిగే ప్రశ్నలకు నేను చెప్పే జవాబు.. రాజకీయ జీవితానికి ఇబ్బంది కలిగించవద్దని అన్ని విషయాలు పంచుకోవడం లేదు' అని అన్నారు. మల్లా రాజిరెడ్డి మాట్లాడుతూ.. 'ప్రజలతో కలిసి పనిచేయాలని భావిస్తున్నాం. ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తాం. చట్ట ప్రకారమే పోరాటం చేయాలని లొంగిపోయాం. మావోయిజం అనేది ఎప్పటికీ అంతం కాదు. కొన్ని ప్రశ్నలను ప్రభుత్వంతో చర్చిస్తాం. త్వరలో అన్ని ప్రశ్నలకు జవాబు చెప్తాం' అని అన్నారు.

# గణపతి ఆచూకీ కనుగొన్న పోలీసులు?

## నేపాల్‌లో ప్రవాసంలో ఉన్నట్లుగా గుర్తింపు



**హైదరాబాద్, ఫిబ్రవరి 24 :** కొన్ని దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీని నడిపించిన అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు ఆచూకీ లభ్యమైంది. గత కొన్నేళ్లుగా భారత్ పొరుగునున్న నేపాల్‌లో ఆయన మకాం వేశారు. తీవ్ర అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన నడవలేని పరిస్థితిలో ఉన్నారు. అయితే గణపతిని భారత్‌కు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వృద్ధాప్యం కారణంగా మావోయిస్టు పార్టీ కార్యదర్శి పదవిని గణపతి వదిలిపెట్టిన సంగతి తెలిసిందే. మరో వైపు హైదరాబాద్‌లో పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట నలుగురు కీలక మావోయిస్టులు లొంగిపోనున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సెక్రటరీ దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు, కేంద్ర కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డితోపాటు నున్నె నరసింహారెడ్డిలు లొంగిపోనున్నారు. ఇటీవల ఆసీఫాబాద్ అడవుల్లో ఎస్ఐబీ ఎదుట దేవ్ జీతోపాటు మల్లా రాజిరెడ్డి లొంగిపోయిన సంగతి తెలిసిందే. అదీకాక దేవ్ జీతోపాటు పలువురు అగ్రనేతలు మధ్యప్రదేశ్ నుంచి ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టలకు చేరుకున్నారంటూ నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో కర్రెగుట్టల ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మరణించిన విషయం విదితమే. 2026, మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశిరచుకొంది. ఆ దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. దీంతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిరంతరం కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు.



# 127 కోట్ల సైబర్ మోసం 104 మంది అరెస్ట్

## హైదరాబాద్ పోలీసుల ఆపరేషన్ ఆక్టోపస్ సక్సెస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 :** 'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. మొత్తం 16 రాష్ట్రాల్లోని 104 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు. నిందితుల్లో బ్యాంకు అధికారులు కూడా ఉన్నారు. 32 బృందాలతో 16 రాష్ట్రాల్లో 10 రోజుల పాటు ఈ ఆపరేషన్ కొనసాగింది. నిందితులపై దేశవ్యాప్తంగా 1,055 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటి వరకు వీరు పలు సైబర్ నేరాల్లో రూ.127 కోట్లకు పైగా మోసాలకు పాల్పడినట్లు నిర్ధారించారు. వారి నుంచి రూ.36 లక్షల నగదుతో పాటు 204 మొబైల్ ఫోన్లు, 141 సిమ్‌కార్డులు, 152 బ్యాంక్ పాస్‌బుక్‌లు, 234 డెబిట్ కార్డులు, 26 ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు.

# కాళ్లు కట్టేసి.. కట్టెల పొయ్యిలో వేసి..

## పసికందును సజీవదహనం చేసిన తల్లి.. దుండిగల్‌లో దారుణం



**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం దారుణం చోటుచేసుకుంది. రెండు నెలల బాలుడిని కన్న తల్లి అత్యంత దారుణంగా హత్య చేసింది. బాలుడిని క్టటెల పొయ్యిలో వేసి కాల్చి చంపింది. ఏడవకుండా నోట్లో బట్టలు కుక్కి, కాళ్లు కట్టేసి మరి హత్య చేసింది. బౌరంపేట్ ప్రాంతంలో ఈ అమానుష ఘటన జరిగింది. ఈ ఘటనపై స్థానికుల పోలీసులకు సమాచారం ఇచ్చారు. దుండిగల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలుడి మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. బిహార్ కు చెందిన కుటుంబం బౌరంపేట్‌లోని ఓ కన్‌స్టక్షన్ సైట్ వద్ద పని చేస్తున్నట్లు సమాచారం.నవమోసాలు మోసిన బిడ్డను అతి దారుణంగా చంపడంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అసలు పసిబిడ్డను చంపడానికి ఆమెకు మనస్సు ఎలా వచ్చిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ తల్లి ఇలా ఎందుకు చేసిందో తెలియాల్సి ఉంది. అలానే ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు వివరాలు సేకరించారు.

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25, బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 1495పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఫస్టియర్‌లో 489126 మంది, సెకండియర్‌లో 507949 మంది కలిపి మొత్తం 997075 మంది పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థుల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, గోడ గడియారాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళన, మానసిక ఆవేదన లాంటి సమస్యలను అధిగమించేందుకు 14416, 80693 91416 నెంబర్లను అందుబాటులోకి తెచ్చామని, విద్యార్థులు ఈ నెంబర్లకు ఫోన్ చేసి కౌన్సెలింగ్ సేవలు పొందవచ్చని కృష్ణ ఆదిత్య తెలిపారు.



## రెండేళ్లుగా దేవాదుల నుంచి ఒక్క ఎకరా పారలే

**సాగునీరు అందించిన పాపాన పోలేదు**

**నత్తనడకన వరంగల్ సూపర స్పెషాలిటీ నిర్మాణం**

**అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా చర్చించడానికి సిద్ధం**

**వరంగల్ ఆస్పత్రి నిర్మాణాలను పరిశీలించిన హరీష్ రావు**

**వరంగల్, ఫిబ్రవరి 24:** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో దేవాదుల నుంచి ఒక్క ఎకరా భూమినీ సేకరించలేదని, సాగునీరూ అందించలేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. మంత్రుల మాటలకు, సీఎం మాటలకు పొంతన లేదన్నారు. ఈ ప్రభుత్వానికి డేట్‌లు, డెడ్‌లైన్‌లు మాత్రమే మారుతున్నాయని హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విరుచుకుపడ్డారు. మంగళవారం వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్‌ను తాము సందర్శించిన వెంటనే సీఎం రివ్యూ చేశారని.. తాము తట్టిలేపితేనే సీఎం నిద్ర లేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్ట్ మొదటి ప్రాధాన్యమని చెబుతూనే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి నీళ్లను పొలాలకు మళ్లించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసెంబ్లీలో కెమెరా తిప్పకుండా, మైక్ కట్ చేయకుండా చర్చించే దమ్ము సీఎంకు ఉందా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దేవాదుల ప్రాజెక్ట్‌లో 90 శాతం పనులు పూర్తయ్యాయని, 10 శాతం మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని.. త్వరలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల కోసం కేసీఆర్ హెల్త్ సిటీ నిర్మిస్తే.. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం రేవంత్ రెడ్డిదని.. పేదల కోసం పనిచేసే ఆలోచన కేసీఆర్‌ది అని ఆరోపించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపై నిర్లక్ష్యం చేయవద్దని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందని పనులు చేయట్లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రి ప్రారంభం కావట్లేదని విమర్శించారు. రెండేళ్లు ఓపిక పట్టామని.. ఇక నిలదీస్తామని, గల్లా పట్టి అడుగుతామని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ నిరసన దీక్షలకు దిగుతుందని వార్నింగ్ ఇచ్చారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఏడాదిన్నరగా గుండె శస్త్ర చికిత్సలు ఆగిపోయాయని తెలిపారు. ఎంజీఎంలో 3 ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్లు పెట్టామని, ఇప్పుడు ఒక్కటి కూడా పనిచేయట్లేదని ఆయన విమర్శలు గుప్పించారు.



# మీ అరాచకాలను ఇక సహించేది లేదు

- మా నేతలను జైలులో పెడితే భయపడబోం
- నీకూ అదే గతి పట్టక తప్పదు రేవంత్
- బాల్క సుమన్‌ను పరామర్శించిన కేటీఆర్



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 24:** ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోమని కేటీఆర్ చెప్పారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 22 చోట్లకుగానూ 14 స్థానాల్లో గెలుపుతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో మాత్రమే గెలిచినా అధికార దాహంతో ప్రజాతీర్పును అపహాస్యం చేసింది. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారులు వారికి తొత్తులుగా మారి ప్రజాతీర్పును ఎగతాళి చేశారు' అని మండిపడ్డారు. 'మరికొన్ని మున్సిపాలిటీల లోనూ ఇదే రీతిన వ్యవహరించారు. మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి స్పందించలేదు. దేశ చరిత్రలో ఇంత ఘోరమైన రాజకీయం లేదు. బాల్క సుమన్‌ను ఇక్కడ జైలులో ఉంచి వారి డ్యూటీకి ఆటంకం కలిగించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులను బూతులు తిట్టినా కేసు పెట్టలేదు. బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను తిట్టినా కేసులు పెట్టలేదు. అధికార పార్టీ ప్రజాతీర్పును అపహాస్యం చేస్తుంటే.. ప్రశ్నించిన మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. మూడు కోట్ల ఆఫర్ ఇచ్చినా మా కౌన్సిలర్లు లొంగలేదు. సీపీఐ కౌన్సిలర్లు సైతం నిబద్ధతతో ఉన్నారు. పొత్తుధర్మాన్ని పాటిస్తున్నారని కేటీఆర్ చెప్పారు. 'రేవంత్ రెడ్డికి మళ్ళీ చిప్పకూడు తినే సమయం వస్తుంది. పోలీసులను బూతులు తిడితే కేసులు పెట్టని డీజీపీ బీఆర్ఎస్ నేతలపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తిరిగి రాష్ట్రంలో గులాబి జెండా ఎగురుతుంది. ఏ కలుగులో దాక్కున్నా అరాచకాలు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు. రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కుతున్న వారిని వదలం. క్యాతన్ పల్లి, ఇబ్రహీం పట్నం, ఖానాపూర్‌లో వెంటనే ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై సైతం కేసు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తున్నది. అధికార పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పే రోజు వస్తుంది. బాల్క సుమన్‌ను దగ్గరలో ఉన్న జైలులో పెట్టకుండా దూరంగా ఉన్న జైలులో పెట్టి.. దోమలు ఎక్కువగా ఉన్న గదిలో ఉంచి వేధిస్తున్నారు. వీటన్నింటిని గుర్తుపెట్టుకుంటాం' అని వార్నింగ్ ఇచ్చారు.

# జీహెచ్‌ఎంసీలోనూ పాగా వేస్తాం

- ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకు వెళతాం
- కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళతామని అన్నారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతోనే కరీంనగర్‌లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పాతబస్తీలోని భాగ్యలక్ష్మి ఆలయం వద్ద మొక్కులు తీర్చుకునేందుకే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి ఆలయానికి వచ్చినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భాగ్యలక్ష్మి ఆలయం ఎంతో పవర్‌ఫుల్ అని, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో ఈ ఆలయాన్నీ గో÷-డలెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మి అమ్మవారు రక్షణగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రజా సంగ్రామ యాత్రను భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభించామని, కేసీఆర్ ప్రభుత్వ అడ్డంకులను ఎదుర్కొని 1640 కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశామని బండి సంజయ్ తెలిపారు. హైదరాబాద్‌లో హిందూ సమాజానికి ఏ ఆపద వచ్చినా అడ్డుకునేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేసిన బండి సంజయ్.. ఆలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం, బంజారాహిల్స్ పెద్దమ్మ ఆలయం, శంషాబాద్ ఆలయాలపై దాడులు జరిగాయన్నారు. బాన్సువాడలో హిందువులపై రాళ్లదాడి జరిగినా బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని, అమాయకులను అరెస్ట్ చేయడం సరికాదని కేంద్ర మంత్రి మండిపడ్డారు. పోలీసులు అక్రమ అరెస్టులను ఆపాలని హెచ్చరించారు. అవసరమైతే తానే బాన్సువాడకు వెళ్లి హిందువులకు రక్షణగా నిలుస్తానన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఉద్యోగులకు బకాయిలు, మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.



## 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

**బస్ టిక్కెట్ పొందే సౌకర్యం.. ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణికుల సౌలభ్యం కోసం మీసేవ మీ టికెట్ మొబైల్' యాప్ ద్వారా సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్, తెలంగాణ ఆర్టీసీ వీసీ / ఎండీ వై.నాగిరెడ్డి, మీసేవ కమీషనర్ రవికిరణ్‌తో కలిసి మీ మొబైల్ ఆప్ ను ఆవిష్కరించారు. ఈ సరికొత్త విధానం ద్వారా మీ టికెట్ మొబైల్ యాప్ క్షఖఖా సేవలను కూడా అనుసంధానిస్తుంది. ప్రయాణీకులు సుదూర ప్రయాణాలు, ఇంటర్‌సిటీ బస్సు టిక్కెట్లను డిజిటల్‌గా బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో ఐదు రకాల బస్ పాస్‌లు పొందే సౌకర్యం కలుగనుంది. మీ టికెట్ మొబైల్ యాప్ ద్వారా ఇప్పుడు ఐదు కేటగిరీల సిటీ బస్ పాస్‌లు డిజిటల్‌గా అందుబాటులో ఉన్నాయి. బస్ పాస్ మాడ్యూల్ హైదరాబాద్ నగరంలోని ప్రయాణీకులకు మొబైల్ యాప్ ద్వారా నెలవారీ బస్ పాస్‌లను డిజిటల్‌గా తీసుకోవడానికి మరియు పునరుద్ధరించడానికి వీలు కల్పిస్తుంది.అందుబాటులో గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో కార్యకలాపాల కోసం టి 24 టికెట్‌ను మొబైల్ యాప్‌లో విలీనం చెయ్యడం జరిగింది. టి 24 టికెట్ అనేది 24 గంటల డిజిటల్ ట్రావెల్ పాస్, ఇది యాక్టివేషన్ సమయం నుండి సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ మరియు మెట్రో డీలక్స్ బస్సు సర్వీసులలో అపరిమిత ప్రయాణాన్ని అనుమతిస్తుంది.టి-24 టికెట్ పర్యాటకులకు, అప్పుడప్పుడు ప్రయాణించేవారికి మరియు ఒకే రోజులో బహుళ ట్రిప్పులు అవసరమయ్యే ప్రయాణీకులకు ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో టిజీఎస్ ఆర్టీసీ ఈడీలు మునిశేఖర్ , వెంకన్న, ఖుస్రో షా ఖాన్ ,రాజశేఖర్ , ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప , సిటీఎం శ్రీదేవి సిఈ(ఐటి) శ్ శ్రీదేవి,హైదరాబాద్ , రంగారెడ్డి ఆర్ఎం లు సుధాపరిమళ , శ్రీలత పలువురు అధికారులు పాల్గొన్నారు

# త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

- ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి నడిపించాలన్నదే మా అజెండా
- తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ - ప్యూర్ - రేర్'
- 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, ఫిబ్రవరి 24:**తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో.. త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని మరింత పరుగులు పెట్టించేలా, పెట్టుబడిదారులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేలా, ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అందరితో చర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫ్యాప్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విజన్ 2047' ను రూపొందించిందన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణను, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి 'క్యూర్ – ప్యూర్ – రేర్' అనే త్రిముఖ వ్యూహానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నామ న్నారు. నగరం నుంచి గ్రామం వరకు ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ అజెండా అని స్పష్టం చేశారు. ఏఐ, ఇండస్ట్రీ 5.0 లాంటి టెక్నాలజీస్ తో వర్క్ కల్చర్ లో మార్పు వచ్చిందని, రాబోయే రోజుల్లో కంపెనీల కంటే 'ఎకో సిస్టం'కే ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానినే నిర్మించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. పరిశ్రమలకు కేవలం అనుమతులు ఇచ్చే వ్యవస్థలా కాకుండా, వారితో కలిసి నడిచే భాగస్వామిగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రముఖ వైద్యులు డా.నాగేశ్వర్ రెడ్డి, ఫ్యాప్సీ ప్రెసిడెంట్ ఆర్.రవి కుమార్, స్కై రూట్ ఏరో స్పేస్ ప్రతినిధి పవన్, గ్రోత్ ఎక్స్ 2026 కన్వీనర్ పంకజ్ దివాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

- కలెక్టర్ హైమావతి
- సిద్దిపేట జిల్లాలో 42 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- హాజరుకానున్న 20,035 మంది విద్యార్థులు
- పరీక్షా కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలు.. జిరాక్స్ సెంటర్లు బంద్




**మనసులో మాట - సిద్దిపేట**

సిద్దిపేట జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ కే. హైమావతి వెల్లడించారు. ఈ నెల 25వ తేదీ నుండి వచ్చే నెల మార్చి 18 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం, కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో మొత్తం 20,035 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో మొదటి సంవత్సరం విద్యార్థులు 9,946 మంది కాగా, రెండో సంవత్సరం వారు 10,089 మంది ఉన్నారు. విద్యార్థుల కోసం జిల్లావ్యాప్తంగా 42 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తుతో పాటు 163 సెక్షన్ అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాల సమీపంలోని జిరాక్స్ దుకాణాలను పరీక్షా సమయంలో మూసివేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురావడాన్ని పూర్తిగా నిషేధించారు.

## విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేక చర్యలు

పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వేసవి దృష్ట్యా ప్రతి కేంద్రంలో నాణ్యమైన తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం కేంద్రాల వద్ద ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, తగినన్ని మందులు అందుబాటులో ఉంచాలని వైద్య శాఖకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అదనపు ఆర్టీసీ బస్సులను నడపాలని రవాణా శాఖకు సూచించారు.

## ఒత్తిడి పడొద్దు.. అండగా ఉంటాం

పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండాలని కలెక్టర్ కోరారు. ఏదైనా సమస్య తలెత్తితే 'టెలి-మానస్' హెల్ప్‌లైన్ నంబర్ 14416 కు కాల్ చేసి నిపుణుల సలహాలు పొందవచ్చని తెలిపారు. అలాగే సమస్యల నివృత్తి కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ నంబర్ 9949330191 ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో శిక్షణ ఐపీఎస్ ఆయేషా ఫాతిమా, జిల్లా విద్యాశాఖ అధికారులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో సిద్దిపేట సత్తా!

- 12 పతకాలు కైవసం చేసుకున్న వైనం
- 3 స్వర్ణాలు, 2 రజతాలు, 7 కాంస్యాలతో మెరిసిన సిబ్బంది
- విజేతలను అభినందించిన సీపీ రష్మీ పెరుమాళ్



**మనసులో మాట -సిద్దిపేట**

నాలుగో తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలు, స్పోర్ట్స్ మీట్ ఉ 2026లో సిద్దిపేట జిల్లా పోలీసులు అద్భుత ప్రతిభ కనబరిచారు. మొత్తం 12 పతకాలు సాధించి రాష్ట్ర స్థాయిలో జిల్లా పోలీసు శాఖ కీర్తి ప్రతిష్టలను చాటారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన అధికారులను, సిబ్బందిని పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్రీడల్లో సిద్దిపేట పోలీస్ యూనిట్ నుంచి మొత్తం తొమ్మిది మంది సిబ్బంది వివిధ విభాగాల్లో పోటీపడి తమ ప్రతిభను కనబరిచారు. వీరు మొత్తం మూడు బంగారు, రెండు వెండి, ఏడు కాంస్య పతకాలను గెలుపొందారు. పతకాలు సాధించిన వారిలో రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ రోహిత్, సబ్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, కానిస్టేబుల్ డి. రాజు మూడు బంగారు పతకాలను సాధించగా.. డి. లక్ష్మణ్, జె. రాజు రెండు వెండి పతకాలను, ఇతర సిబ్బంది ఏడు కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు.

## జాతీయ స్థాయిలో రాణించాలి: సీపీ రష్మీ పెరుమాళ్

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఎన్నో ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, క్రీడల పట్ల మక్కువతో కష్టపడి సాధన చేసి పతకాలు సాధించడం గర్వకారణం అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి, క్రమశిక్షణకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. విజేతలకు పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో వీరు మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కుశాల్కర్, అదనపు డీసీపీ (ఏఆర్) సుభాష్ చంద్రబోస్, ఇన్‌స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులకు సామగ్రి పంపిణీ!

## ఏడాదికి సరిపడా వస్తువులు అందజేసిన కమిషనర్ అశ్రిత్ కుమార్




- బహిరంగంగా చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు

**మనసులో మాట -సిద్దిపేట**

సిద్దిపేట పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కమిషనర్ అశ్రిత్ కుమార్ ఏడాదికి సరిపడా నిత్యావసర సామగ్రిని పంపిణీ చేశారు. మురికి కాలువలు శుభ్రపరచడం, వ్యర్థాలను సేకరించడం లాంటి కష్టమైన పనులు చేస్తున్న సిబ్బంది ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ వస్తువులను అందజేశారు. ఇందులో ప్రధానంగా సబ్బులు, నూనె, టవళ్లు, ఎండను తట్టుకునేందుకు టోపీలు, యూనిఫాం బట్టలు, ఆప్రాన్లు, గ్లౌజులు, మాస్కులతో పాటు బెల్లం, చీరలు తదితర వస్తువులను కార్మికులకు అందించారు. అనంతరం పట్టణంలోని బస్ డిపో వద్ద జరుగుతున్న సిల్ట్ తొలగింపు పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే ఫైన్..

పట్టణంలో పరిశుభ్రత నిబంధనలు ఉల్లంఘించిన పలువురికి ఈ సందర్భంగా జరిమానాలు విధించారు. 33వ వార్డులో అనుమతి లేకుండా చెట్టు కొట్టేసిన శ్రీనివాస్ కు రూ. 8 వేల జరిమానా వేశారు. అలాగే 21వ వార్డులో ఖాళీ స్థలంలో చెత్త వేసిన బాలరెడ్డికి రూ. 3 వేలు, నరసింహాచారికి రూ. వెయ్యి చొప్పున ఫైన్ విధించారు. బహిరంగ ప్రదేశాల్లో మళ్లీ చెత్త వేయొద్దని వారికి గట్టిగా సూచించారు. పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.



# వేలాల బంజరు దొడ్డి వద్ద వెలుగులు!

## నూతనంగా విద్యుత్ దీపాల ఏర్పాటు

**జైపూర్ (మనసులో మాట):** జైపూర్ మండలంలోని వేలాల గ్రామపంచాయతీ పరిధిలో గల బంజరు దొడ్డి వద్ద నూతనంగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. మంగళవారం స్థానిక సర్పంచ్ దేగ స్వప్న నగేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. 'హెల్పింగ్ హాండ్స్ వేలాల యువత' పర్యవేక్షణలో ఈ విద్యుత్ దీపాలను అమర్చినట్లు తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటిని పరిష్కరించడానికి ఎల్లప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు.

# నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

## పసిపాప మృతిపై రజక సంఘం నేత దీటి రాజు డిమాండ్

## బెజ్జంకిలో బీసీ, దళిత సంఘాల భారీ ధర్నా

## నిందితులకు వత్తాసు పలుకుతున్న ఎస్సైని సస్పెండ్ చేయాలని పట్టు



**బెజ్జంకి, ఫిబ్రవరి 24 (మనసులో మాట):**

నాగర్‌కర్నూలు జిల్లా కొమ్మెరలో రెండు నెలల పసిపాప మృతికి కారణమైన వారిని వెంటనే జైలుకు పంపాలని రజక సంఘం మండల అధ్యక్షుడు దీటి రాజు డిమాండ్ చేశారు. మంగళవారం బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీసీ, దళిత సంఘాలతో కలిసి ఆయన భారీ ధర్నా నిర్వహించారు. రజక యువతి చంద్రకళ కుటుంబానికి జరిగిన అన్యాయంపై నేతలు నినదించారు. చిన్నారి ప్రాణాలు తీసిన ముత్యం రెడ్డి, తుకారం రెడ్డితో పాటు మిగతా నిందితులందరినీ చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని దీటి రాజు కోరారు. రాష్ట్రంలో శాంతి భద్రతల నిర్వహణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం లేదని విమర్శించారు. నిందితులకు మద్దతుగా నిలుస్తున్న ఎస్సైని తక్షణమే విధుల్లోంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆపబోమని హెచ్చరించారు. ఈ ఆందోళనకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, సీపీఐ కార్యదర్శి బోనగిరి రూపేష్, బీజేపీ నాయకుడు సంఘ రవి మద్దతు తెలిపారు. వీరితో పాటు బీసీ సంఘం నేత రాజేశం గౌడ్, రజక సంఘం నాయకులు పరమేష్, బాలయ్య, రాజయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు. లక్ష్మణ్, సాయిలు, మల్లేశం, అంజయ్య తదితరులు హాజరై సామాజిక న్యాయ సాధనకు కలిసికట్టుగా పోరాడుతామని స్పష్టం చేశారు.

# 50 లక్షల పరిహారం ఇవ్వాలి

## కుమ్మెర మల్లన్న జాతర ఘటనపై పాలమాకుల యువత ఆగ్రహం

## నిందితుడు తుకారాం రెడ్డిపై కఠిన చర్యలకు డిమాండ్



**మనసులో మాట - సిద్దిపేట**

నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన అమానుష ఘటనపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. దైవ దర్శనానికి వెళ్లిన రజక కులానికి చెందిన చంద్రకళ కుటుంబంపై జరిగిన దాడిలో పసిపాప మృతి చెందడంపై పాలమాకుల గ్రామ యువత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనకు ప్రధాన కారకుడైన జాతర నిర్వాహకుడు తుకారాం రెడ్డితో పాటు బాధ్యులందరినీ వెంటనే అరెస్ట్ చేయాలని యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ దారుణంపై వెంటనే కేసు నమోదు చేసి, నిందితులకు చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చూడాలని పోలీస్ అధికారులను కోరారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల రూపాయల నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మల్లన్న దర్శనం కోసం వెళ్లిన వారిపై దాడి చేయడం అమానుషమని, ఇది సామాజికంగా అత్యంత అసహ్యకరమైన చర్య అని నేతలు మండిపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యల నిర్వహణకు ప్రభుత్వం పూనుకోవాలని హెచ్చరించారు. చిన్నారి మృతికి నిరసనగా యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రధాన వీధుల గుండా పాలమాకుల బస్టాండ్ వరకు సాగిన ఈ ప్రదర్శనలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాధితులకు న్యాయం చేయాలని నినదించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బసవరాజ్ రాములు, బసవరాజ్ స్వామి పాల్గొన్నారు. అలాగే గ్రామ యువకులు ఏటి ఆంజనేయులు, ఎండి యాకూబ్, సుండు నర్సింలు, అజయ్, దర్శనం అమరేందర్, సంపంగి కుమార్, భోగి సాగర్, చుంచు చంద్రశేఖర్, నెల్లుట్ల వాసు తదితరులు పాల్గొని పసిపాపకు నివాళులు అర్పించారు.

# ఆరవ వార్డులో తీరిన తాగునీటి కష్టాలు

## కౌన్సిలర్ నౌషా నాయక్ చొరవతో నూతన బోరు మోటారు ఏర్పాటు

## నీటి సరఫరా పునరుద్ధరణ.. హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు

**బిచ్కుంద, ఫిబ్రవరి 24 (మనసులో మాట):**



బిచ్కుంద మున్సిపాలిటీ ఆరవ వార్డులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. వార్డు ప్రజల ఇబ్బందులను గమనించిన కౌన్సిలర్ జాదవ్ నౌషా నాయక్.. శాంతాబాయి ఇంటి వద్ద నూతన బోరు మోటారును ఏర్పాటు చేయించారు. మంగళవారం ఈ పనులను పూర్తి చేసి నీటి సరఫరాను తిరిగి ప్రారంభించారు. దీంతో కొంతకాలంగా నీటి కోసం ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులకు పెద్ద ఉపశమనం లభించింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. వార్డు ప్రజల సమస్యల పరిష్కారమునకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. కాలనీలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యల నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తో పాటు పందరి నాయక్, శంకర్, ప్రతాప్, సాయిలు, డా. లక్ష్మణ్, గైని శంకర్, బాలన్న, అనిల్, బస్వంత్ పాల్గొన్నారు. వాటర్ మ్యాన్ సాయన్నతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించినందుకు వార్డు ప్రజలు అభినందనలు తెలిపారు.

# మూగజీవాల పట్ల మానవత్వం చాటుకున్న డీపీఆర్ఓ రామచంద్ర రాజు

**నెట్‌లో చిక్కుకున్న కుందేలు పిల్లకు ప్రాణదానం**

**పశువైద్యుడి సహాయంతో చికిత్స.. ప్రస్తుతం క్షేమం**

**వేసవిలో జంతువులకు నీటి వసతి కల్పించాలని విజ్ఞప్తి**



**మెదక్ టౌన్, ఫిబ్రవరి 24 (మనసులో మాట):**

మెదక్ జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో మంగళవారం మానవత్వం వెల్లివిరిసింది. అక్కడ ఉన్న క్రికెట్ ప్రాక్టీస్ నెట్‌లో ఒక అడవి కుందేలు పిల్ల చిక్కుకుపోయింది. అది బయటకు రాలేక ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా, ఉదయం వాకింగ్ చేస్తున్న డిపిఆర్ఓ రామచంద్ర రాజు, పశువర్ధక శాఖ డాక్టర్ ఎండి కాజా సలావిద్దీన్, ఏపిఆర్ఓ బాబు దానిని గమనించారు. ఆ మూగజీవి దీనస్థితిని చూసి చలించిన వారు, తక్షణమే స్పందించి ఆ కుందేలును నెట్ నుండి సురక్షితంగా విడిపించారు. కుందేలు పిల్లకు గాయాలు కావడంతో పశువైద్యులు డాక్టర్ కాజా సలావిద్దీన్ వెంటనే ప్రాథమిక చికిత్స అందించారు. అధికారుల సమయస్ఫూర్తితో ఆ చిన్న ప్రాణం నిలబడింది. ప్రస్తుతం ఆ కుందేలు పూర్తిగా కోలుకున్నదని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ రామచంద్ర రాజు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మూగజీవాల పట్ల దయ, ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని కోరారు. ముఖ్యంగా రాబోయే వేసవి తాపాన్ని తట్టుకోలేక తాగునీటి కోసం జంతువులు జనావాసాల్లోకి వచ్చే అవకాశం ఉందని, వాటికి హాని చేయకుండా నీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. మూగజీవాలను ప్రేమించడం వల్ల భగవంతుని కృప లభిస్తుందని రామచంద్ర రాజు తెలిపారు. ప్రకృతిలోని ప్రతి ప్రాణిని కాపాడే బాధ్యతకు మనం సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఇళ్ల వద్ద, కుళాయిల వద్ద జంతువుల దాహార్తిని తీర్చేలా నీటి గోలెలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మూగజీవాల పరిరక్షణ తీరునకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువర్ధక శాఖ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దిల్‌సుఖ్‌నగర్ సాయి మందిరంలో జపమహాయజ్ఞ ముగింపు

**ఫిబ్రవరి 26న సాయి నామ శతకోటి జపయజ్ఞం పూర్తి**

**ఉదయం నుండి విశేష పూజలు.. విజయవంతం చేయాలని కోరిన కమిటీ**

**దిల్‌సుఖ్‌నగర్, ఫిబ్రవరి 24 (మనసులో మాట):**



దిల్‌సుఖ్‌నగర్ షిరిడీ సాయిబాబా మందిరంలో నిర్వహిస్తున్న శ్రీ సాయి నామ శతకోటి జపమహాయజ్ఞం ముగింపు ఉత్సవాలు ఈ నెల 26న వైభవంగా జరగనున్నాయి. ఈ విషయాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు బీ.వీ. శ్యామ్ కుమార్ వెల్లడించారు. ఫిబ్రవరి 22న ప్రారంభమైన ఈ యజ్ఞంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సాయి భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ముగింపు ఉత్సవాల్లో భాగంగా 26వ తేదీ ఉదయం 5 గంటల నుండి సాయంత్రం వరకు ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు ఉండనున్నాయి. ఈ కార్యక్రమాల నిర్వహణకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులందరూ ఈ మహాయజ్ఞంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆధ్యాత్మిక భావ పెంపునకు, లోక కళ్యాణ దిశనకు దోహదపడే ఈ వేడుకలో పాల్గొని బాబా కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# అమ్మ ఇంత కోపమా!

**కన్న కొడుకును కట్టెల పొయ్యిలో కాల్చి చంపిన తల్లి**

**రెండు నెలల పసికందుపై కన్నతల్లి పాశవిక చర్య**

**నోట్లో గుడ్డలు కుక్కి.. కాళ్లు చేతులు కట్టి సజీవ దహనం**

**దుండిగల్ పీఎస్ పరిధిలో హృదయాలను ముక్కలు చేసిన విషాదం**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 (మనసులో మాట):**



నవమాసాలు గర్భంలో మోసి, ప్రతి ఇబ్బందిని తన బిడ్డ కోసం ఓపికగా భరించి, ప్రాణాలు పణంగా పెట్టి కంటికి రెప్పలా కాపాడుకునే తల్లి ప్రేమ ముందు సృష్టి కూడా తలవంచాల్సిందే. అది మూగ జీవాలైనా, మనుషులైనా తల్లులకు ఉండే గొప్ప సహజగుణం. అంత గొప్ప తల్లి ప్రేమకు మాయని మచ్చలా మిగిలింది ఓ తల్లి క్షణికావేశం. మేడ్చల్ జిల్లా దుండిగల్ పీఎస్ పరిధిలో మంగళవారం జరిగిన అమానుష ఘటన మానవ సంబంధాలు, విలువలపై ప్రశ్నార్థకాన్ని మిగిల్చింది. కన్నతల్లే రెండు నెలల పసికందుపై పాశవికంగా రచించిన మరణశాసనం స్థానికుల గుండెలు పగిలేలా చేసింది. ఈ హృదయ విదారకర ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ కు చెందిన రాజేంద్ర ఆదివాసీ (21), మమత ఆహిర్వర్ (20) దంపతులకు సూర్య అనే రెండు నెలల కుమారుడు ఉన్నాడు. బతుకుదెరువు కోసం వీరు దుండిగల్ పీఎస్ పరిధిలోని బౌరంపేటలో ఓ భవన నిర్మాణ పనుల్లో రోజువారీ కూలీలుగా ఉంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఆ చిన్నారి గత రెండు రోజులుగా ఏడుస్తున్నాడని, ఆ ఏడుపును భరించలేక తల్లి మమత విచక్షణ కోల్పోయింది. కన్న కొడుకనే కనికరం లేకుండా నోట్లో గుడ్డలు కుక్కి, కాళ్లు చేతులు కట్టి మండుతున్న కట్టెల పొయ్యిలో వేసింది. ఈ దారుణాన్ని గమనించిన తండ్రి రాజేంద్ర తన కుమారుడిని కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ, అప్పటికే ఆ పసికందు విగతజీవిగా మారిపోయింది. స్థానికులు వెంటనే డయల్ 100 కు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. రాజేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితురాలిపై కఠిన చర్యలు తీసుకునే దిశగా పోలీసులు దర్యాప్తునకు శ్రీకారం చుట్టారు. సమాజం తలదించుకునేలా ఉన్న ఈ ఘోర కలిపై స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే విజయరమణ రావు
- రూ. 2.13 కోట్ల విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- 213 మంది లబ్ధిదారులకు అందిన సర్కారు సాయం
- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఇందిరమ్మ రాజ్యం



**పెద్దపల్లి, ఫిబ్రవరి 24 (మనసులో మాట):**

అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు స్పష్టం చేశారు. మంగళవారం పట్టణంలోని అమర్చంద్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్, మండల పరిధికి చెందిన 213 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం రూ. 2,13,49,737 విలువ గల ఈ చెక్కులను అందజేస్తూ, నిరుపేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఈ సాయం ఎంతో భరోసా ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.

**అభివృద్ధి పథంలో పెద్దపల్లి**

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లిని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. బస్సు డిపో, బైపాస్ రోడ్డు నిర్మాణ పనులతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవల మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తమ పాలనలో అవినీతికి తావు లేదని, నీతివంతమైన పాలన అందిస్తూ ప్రజల అభిమానాన్ని పొందామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి హామీలను వేగంగా అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేయడంతో పాటు, కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేశామని స్పష్టం చేశారు.

ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. 10 లక్షల వరకు పెంచి పేదలకు ఉచిత వైద్యాన్ని చేరువ చేశామని ఎమ్మెల్యే విజయరమణా రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగ్గిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నాయ్యర్, మార్కెట్ చైర్మన్ మల్లారెడ్డి, తహసీల్దార్ రాజయ్య పాల్గొన్నారు. వీరితో పాటు పలువురు కౌన్సిలర్లు, సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సంక్షేమ పథకాల అమలుకు ఎక్కడా ఆటంకాలు కలగకుండా పారదర్శకంగా ముందుకు సాగుతామని నేతలు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివి



- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు
- లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాల అందజేత
- మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ పెద్దపీట

**మెదక్ టౌన్, ఫిబ్రవరి 24 (మనసులో మాట):**

ఇందిరమ్మ రాజ్యంలోని తెలంగాణ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హవేలి ఘనపూర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మెదక్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడబోమని స్పష్టం చేశారు. ఒకవైపు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూనే, మరోవైపు మౌలిక వసతుల కల్పన దిశకు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వెల్లడించారు.

**మహిళా సాధికారతకు ప్రాధాన్యత**

గత పదేళ్ల పాలనలో రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉండేదని, తమ ప్రభుత్వం రేషన్ కార్డుల జారీని నిరంతర ప్రక్రియగా మార్చిందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. డ్వాక్రా మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యం ద్వారా మహిళలకు ఆర్థికంగా చేదోడుగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు దాదాపు ఐదు కోట్ల రూపాయల విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసినట్లు వివరించారు. లబ్ధిదారుల జీవన ప్రమాణాల పెంపునకు ఈ నిధులు ఎంతో తోడ్పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**రైతు పక్షపాతిగా తెలంగాణ ప్రభుత్వం**

రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత తమదేనని రోహిత్ రావు కొనియాడారు. యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను అందజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్పునకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, ఏడీ విజయ నిర్మల, తహసీల్దార్ సింధు రేణుక, మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్ పాల్గొన్నారు. వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్ తో పాటు పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

# చిన్నారి మృతిపై ఆగ్రహం

**కఠిన శిక్ష పడేలా చూడాలని బీసీ జేఏసీ డిమాండ్**

**పెద్దపల్లిలో కొవ్వొత్తులతో భారీ నిరసన ర్యాలీ**



**పెద్దపల్లి, ఫిబ్రవరి 24 (మనసులో మాట):**

నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిపాప మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లిలో నిరసన జ్వాలలు మిన్నంటాయి. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం నుండి జెండా చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కుమ్మెర మల్లన్న దర్శనం కోసం వెళ్లిన రజక కులానికి చెందిన చంద్రకళ కుటుంబంపై జరిగిన దాడిని నేతలు తీవ్రంగా ఖండించారు. మృతి చెందిన పసిపాపకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష మాట్లాడుతూ.. కుమ్మెర కొండపై ఉన్న ఆలయాన్ని కొందరు పెత్తందారులు తమ గుప్పిట్లో ఉంచుకుని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆలయం దేవాదాయ శాఖ పరిధిలోకి రాకుండా వారు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. బాధిత తల్లి ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించుకోకపోవడం, దాడి చేసిన వారు ఇచ్చిన ఫిర్యాదుకే ప్రాధాన్యత ఇవ్వడం వారి కుల వివక్ష వైఖరిని స్పష్టం చేస్తోందని విమర్శించారు. సామాజిక సమానత్వ పెంపునకు ఆటంకం కలిగిస్తున్న ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయం చేకూర్పునకు ప్రభుత్వం వెంటనే స్పందించి, బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి, టీఆర్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాసీపేట ఉదయ్ పాల్గొన్నారు. వీరితో పాటు గుండెవేన స్వామి, సామాజిక రచయిత డాక్టర్ మంద భాస్కర్ యాదవ్, నల్లవేన శంకర్, స్వామి వివేక్ పటేల్, శిరవేణి స్వప్న హాజరయ్యారు. కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారి మృతికి కారకులైన వారిని శిక్షించాలని నినదించారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారం

**బిచ్కుంద మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ**

**బిచ్కుంద, ఫిబ్రవరి 25 (మనసులో మాట):**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులతో పేదల దశాబ్దాల కల నెరవేరుతోంది. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఆదేశాల మేరకు ఆరవ వార్డులో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముజీబ్, శాంతాబాయి, నౌషా నాయక్ పాల్గొని నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇళ్లు మంజూరు కావడంపై లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు ముజీబ్, నౌషా నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అన్ని వర్గాల వారికి సముచిత స్థానం లభిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం పేదలకు ఇళ్లు ఇవ్వకుండా సామాన్య ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి గ్రామంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని, ఇది కాంగ్రెస్ పాలన నిజాయితీకి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందేలా చూస్తూ, పేదరిక నిర్మూలన దిశనకు అడుగులు వేస్తున్నామని కౌన్సిలర్లు తెలిపారు. సంక్షేమ ఫలాల చేకూర్పునకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అధికార మదానికి బలైపోయిన పసిప్రాణం



## రూ.100 టికెట్ కోసం పసికందును తొక్కేసిన కిరాతకం!

### ఇది అధికార మదమా? వ్యవస్థ వైఫల్యమా?

## ప్రజాస్వామ్యం ఉన్నట్లా లేక బలిసినోళ్ల చుట్టమైనట్లా..?

"అమ్మ పొత్తిళ్లలో ఒదిగిపోయి, బాహ్య ప్రపంచం అంటే ఏంటో కూడా తెలియని ఆ రెండు నెలల పసికందు.. వ్యవస్థలోని అహంకారానికి, అధికార మదానికి బలైపోయింది. కుమ్మెర జాతరలో చోటుచేసుకున్న ఈ ఘటన కేవలం ఒక నేరం కాదు, మన సమాజం ఎంతటి దిగజారుడు స్థితిలో ఉందో చెప్పడానికి ఒక నిదర్శనం. నాగరిక సమాజం తలదించుకునే ఘటన. మానవత్వం మంటగలిసిన ఉదంతం. పాలమూరు గడ్డపై రెండు నెలల పసిగుడ్డు, అధికార బలంతో కళ్లు మూసుకుపోయిన రాక్షసుల చేతిలో ప్రాణాలు విడిచింది. కేవలం వంద రూపాయల టికెట్ లేదన్న సాకుతో, పసిపాప అని కూడా చూడకుండా కాళ్లతో తొక్కి విసిరి చంపడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పాలమూరు జిల్లా కుమ్మెర జాతరలో జరిగిన అమానుష ఘటనపై, మానవతా కోణంలో, వ్యవస్థాగత వైఫల్యాలను ఎండగడుతూ భక్తుల మనసులో మాట."



మేడవరపు రంగనాయకులు
తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం

### జాతరలో జంతు ప్రవృత్తి

కుమ్మెర జాతరలో భక్తి కంటే అహంకారమే రాజ్యమేలింది. వంద రూపాయల టికెట్ లేదన్న సాకుతో, అధికార పార్టీ అండదండలు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న తుకారాం రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధు రెడ్డి రాక్షసుల్లా ప్రవర్తించారు. సామాన్య భక్తులపై విరుచుకుపడ్డారు. టికెట్ లేదన్న చిన్న కారణంతో ఒక పసి ప్రాణాన్ని బలితీసుకోవడం వారి క్రూరత్వానికి పరాకాష్ట.

### వ్యవస్థ నిద్రపోతోందా? పాలకుల జవాబుదారీతనం ఎక్కడ?

ఈ ఘటన కేవలం వ్యక్తుల నేరం మాత్రమే కాదు, ఇది వ్యవస్థలోని లోపాలను కూడా ఎత్తిచూపుతోంది. జాతర వంటి రద్దీ ప్రదేశాల్లో భక్తుల భద్రతను పర్యవేక్షించాల్సిన బాధ్యత పోలీసులది. మరి అక్కడ శాంతిభద్రతలు ఏమయ్యాయి? పోలీసుల నిర్లక్ష్యం అడుగడుగునా కనిపిస్తుంది. అలాగే నిందితులకు అధికార పార్టీ అండ ఉందన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందా? లేక కేసును నీరుగారుస్తుందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గాయపడ్డ తల్లితో పాటు ఒక పసిపాప ప్రాణం పోయినా, పాలనా యంత్రాంగం స్పందించిన తీరు అత్యంత విచారకరం.

### సిద్ధాంతాల ముసుగులో నిజాలను దాచకండి

దురదృష్టవశాత్తూ, ఈ ఘోరకలిని కూడా కొందరు తమ రాజకీయ, సామాజిక సిద్ధాంతాలకు అనుగుణంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇది కులాల యుద్ధమో, లేక అకడమిక్ చర్చో కాదు. ఇది ఒక పసికందు హత్య. గతంలో ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు గొంతు చించుకున్న మేధావులు, ఇప్పుడు "సాఫ్ట్ నరేషన్"తో కాలం వెళ్లదీస్తున్నారు. పసిపాప రక్తం సాక్షిగా జరుగుతున్న ఈ రాజకీయ వ్యాపారం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా స్పందించే "సౌకర్యవంతమైన మౌనం" ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. న్యాయం జరగాల్సిన చోట "నిర్మాణాత్మక సమస్యలు", "సామాజిక నిర్మాణం" వంటి భారీ పదాలతో బాధ్యతను తప్పించుకోవడం నేరస్తులను కాపాడటమే అవుతుంది.

### మానవతా కోణంలో డిమాండ్లు

**తక్షణ అరెస్టులు:** రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిందితులందరినీ వెంటనే అరెస్ట్ చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష పడేలా చూడాలి.

**ప్రభుత్వ బాధ్యత:** బాధితులకు కేవలం సానుభూతి సరిపోదు. ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యత వహించి, ఆ కుటుంబానికి న్యాయం చేయాలి.

**అధికారుల పై చర్యలు:** జాతరలో భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించడంలో విఫలమైన అధికారులపై విచారణ జరిపించాలి.





### పసిపాప రక్తం సాక్షిగా అడుగుతున్నాం..

సామాన్యుడి ప్రాణానికి ఈ రాజ్యాంగంలో, ఈ ప్రభుత్వంలో రక్షణ లేదా? సిద్ధాంతాల కంటే ముందే మానవత్వం ఉండాలి. బాధితుడికి కావలసింది మీ ట్వీట్లు, హ్యాష్‌ట్యాగ్‌లు కాదు.. ఒక పసిపాప ప్రాణం పోతే, ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది? ఇది వ్యవస్థలోని లోపం కాదు, వ్యవస్థను నడుపుతున్న వ్యక్తుల అహంకారం.

### కనిపించే న్యాయం!

అంబేద్కర్ కలలుగన్న రాజ్యాంగం బాధ్యతను గుర్తు చేస్తుంది, అహంకారాన్ని కాదు. ఈ ఘటనపై మౌనం వహిస్తే, రేపు మరో పసిపాప బలికాక తప్పదు. సిద్ధాంతాల బురఖాలు వేసుకుని మానవత్వాన్ని మర్చిపోకండి. పసిపాప రక్తం అంటిన చేతులతో సామాజిక న్యాయం గురించి మాట్లాడటం హాస్యాస్పదం. ముందు న్యాయం జరగాలి.. ఆ తర్వాతే మీ వాదాలు! సమాజం గమనిస్తోంది.. ఈ మౌనం వెనుక ఉన్న ద్వంద్వ నీతిని ఎండగడుతూనే ఉంటుంది.

## దేవుడి దర్శనానికి టికెట్టు అవసరమా?

### హిందూ భక్తుడి నిలువు దోపిడీపై 'మనోవేదన'

"దైవ దర్శనం కోరి వస్తే.. ప్రతి అడుగుకీ ఒక ధర కట్టి భక్తుడిని నిలువునా దోచుకుంటారా?" అంటూ ఒక సామాన్య హిందూ భక్తులు పాలకులను, దేవదాయ శాఖను సూటిగా ప్రశ్నిస్తున్నారు. సనాతన ధర్మం గురించి గొప్పలు చెప్పుకునే పాలకులు, క్షేత్రస్థాయిలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసూలు చేస్తున్న రుసుములపై ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. దేవుడి దగ్గరికి భక్తితో వెళ్తే.. భక్తుడి జేబుకు చిల్లు పెడుతున్నారు! మన గుడిలోనే ఈ వ్యాపారం ఏంటి? దర్శనం కోసం గంటల తరబడి క్యూలో నిలబడి, అడుగడుగునా డబ్బులు కట్టి, చివరకు విసిగిపోయి బయటకు వచ్చే పరిస్థితి. ఇది దేవదాయమా? లేక భక్తుల ధర్మాదాయాన్ని దోచుకునే శాఖా? భక్తుడికి ఉచిత దర్శనం కల్పించలేనప్పుడు.. ఈ ఆర్భాటాలు ఎందుకు? ఆలోచించండి!"

దేవాలయాల్లో టికెట్ల రూపంలో జరుగుతున్న వసూళ్లపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ఒక క్రైస్తవుడు చర్చికి వెళ్లాలన్నా, ఒక ముస్లిం మసీదులో ప్రార్థన చేసుకోవాలన్నా ఎలాంటి ప్రవేశ రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ, ఒక హిందువు తన ఆరాధ్య దైవాన్ని దర్శించుకోవాలంటే మాత్రం వందలాది రూపాయలు ఎందుకు చెల్లించాలి?" అని వారు ప్రశ్నిస్తున్నారు. లౌకికత్వం పేరుతో ఇతర మతస్థుల యాత్రలకు సబ్సిడీలు ఇచ్చే ప్రభుత్వం, హిందూ భక్తుల కాశీ, ప్రయాగ వంటి యాత్రలకు ఎందుకు సహకరించడం లేదని నిలదీస్తున్నారు.

### అడుగుడుగునా వసూళ్ల పర్వం

పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతత కంటే ఆర్థిక భారమే ఎక్కువగా కనిపిస్తోందని భక్తులు వాపోతున్నారు.

**పాదరక్షల నుంచి ప్రసాదం వరకు:** చెప్పులు వదిలే చోట, మొబైల్ ఫోన్లు భద్రపరిచే దగ్గర, తలనీలాలు సమర్పించే చోట.. ఇలా ప్రతిచోటా వసూళ్లే రాజ్యమేలుతున్నాయి.

### దర్శనాల్లో రకాలు

ఉచిత దర్శనం పేరుకు మాత్రమే ఉందని, ప్రత్యేక దర్శనాలు, ప్యాకేజీల పేరుతో సామాన్యుడిని క్యూలైన్లలో గంటల తరబడి నిలబెట్టి నరకం చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వివక్ష ఎందుకు?



### ఆదాయమే పరమావధి

దేవదాయ శాఖ అంటే 'దేవుడి నుంచి ఆదాయం' పొందే శాఖగా మారిపోయిందని, భక్తుల భద్రత కంటే హుండీ కలెక్షన్ల మీదనే అధికారులకు శ్రద్ధ ఉందని విమర్శిస్తున్నారు.

### వీఐపీ సంస్కృతి - సామాన్యుడికి శాపం

దేవాలయాల్లో పాలక మండళ్లు, చైర్మన్లు, ప్రోటోకాల్స్ పేరుతో సామాన్య భక్తుడిని తోసివేస్తున్నారని, కనీసం నిండైన మనసుతో దైవ దర్శనం కూడా చేసుకోనివ్వడం లేదని భక్తులు వాపోతున్నారు. భక్తులు క్యూలైన్లలో ప్రాణాలు కోల్పోతున్నా కనీస స్పందన లేకపోవడం సిగ్గుచేటని మండిపడుతున్నారు.

"హిందూ ధర్మ ప్రచారం.. కేవలం ఆర్భాటాలకే పరిమితం కాకూడదు. భక్తులకు ఉచిత దైవ దర్శనం కల్పించలేనప్పుడు, ఆ శాఖ ఉండి ప్రయోజనం ఏమిటి?" అని భక్తులు నిలదీస్తున్నారు. ఇతర మతాల్లో భక్తులకు లభించే మర్యాద, వెసులుబాటు హిందూ దేవాలయాల్లో లేకపోవడం వల్లే కొందరు ఇతర మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని, ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలని హెచ్చరిస్తున్నారు. దేవుడి సాక్షిగా భక్తులను దోచుకునే వారికి పైనున్న దేవుడు, కిందున్న మానవుడు సమాధానం చెప్పే రోజు వస్తుందని చెప్పక తప్పదు.

# కాంగ్రెస్ పార్టీ పట్ల పెరుగుతున్న ప్రజా విశ్వాసం

**మలక్‌పేట్ నాయకురాలు కొమ్ము రోలు శివమ్మ**

**శ్రీ ఇమ్మండి సిద్ధేశ్వర్ స్వామీజీని సన్మానించిన కాంగ్రెస్ మహిళా నేతలు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (మనసులో మాట):**

కర్ణాటక నుంచి హైదరాబాద్‌కు విచ్చేసిన శ్రీ ఇమ్మండి సిద్ధేశ్వర్ స్వామీజీని గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు మక్కల ధనలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొమరొళ్ల శివమ్మ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వామీజీ వారిని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం నేతలు స్వామీజీ ఆశీర్వాదాలు అందుకున్నారు. మలక్‌పేట్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, ప్రముఖ సంఘసేవకురాలు కొమ్ము రోలు శివమ్మ స్వామీజీకి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో రోజురోజుకూ విశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఎంతో తోడ్పడుతున్నాయని వివరించారు. రాబోయే రోజుల్లో మిగిలిన అసెంబ్లీ స్థానాలను కూడా కాంగ్రెస్ పార్టీ గెలుచుకుని రాష్ట్రంలో మరింత తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశయాల నెరవేర్పునకు పార్టీ నాయకత్వం నిరంతరం శ్రమిస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని కొమ్ము రోలు శివమ్మ తెలిపారు.

# ఆంజనేయస్వామి ఆలయ ఆవుల అపహరణ.. పోలీసులకు ఫిర్యాదు

**ఆరు బయట మేతకు వెళ్లి అదృశ్యమైన 12 పశువులు**

**సుమారు 90 వేల రూపాయల విలువైన తొమ్మిది దూడలు మాయం**



**జుక్కల్, ఫిబ్రవరి 24 (మనసులో మాట):**

కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో గుర్తుతెలియని దొంగలు బరితెగించారు. స్థానిక ఆంజనేయస్వామి ఆలయానికి చెందిన మూడు పెద్ద ఆవులతో పాటు తొమ్మిది ఆవు దూడలను ఎత్తుకెళ్లారు. గత 20 రోజులుగా ఈ పశువులు కనిపించకపోవడంతో, అవి దొంగతనానికి గురైనట్లు భావించిన గ్రామస్తులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆలయ సంపదగా భావించే పశువులు మాయం కావడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ యువకుడు కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. అపహరణకు గురైన తొమ్మిది దూడల విలువ దాదాపు 90 వేల రూపాయల వరకు ఉంటుందని వెల్లడించారు. పశువుల జాడ కోసం పరిసర ప్రాంతాల్లో గాలించినా ఫలితం లేకపోవడంతో గ్రామ పెద్దలు, యువత కలిసి పోలీసులకు రాతపూర్వక ఫిర్యాదు అందజేశారు. ఈ దొంగతనం వెనుక ఉన్న వారిని తక్షణమే గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు సానుకూలంగా స్పందించి, కేసు దర్యాప్తునకు సిద్ధమయ్యారు. నిందితులను పట్టుకుని ఆలయ ఆవులను తిరిగి అప్పగించాలని స్థానికులు కోరుతున్నారు.

# కుమ్మెర జాతరలో పసిపాప మృతిపై బీసీ విద్యార్థి సంఘం ఆగ్రహం

**నిందితులపై హత్య కేసు నమోదు చేయాలని పుప్పాల మహిపాల్ డిమాండ్**

**కుల వివక్షతోనే చిన్నారి ప్రాణం పోయిందని ఆవేదన**

**బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని విన్నపం**

**గొల్లపెల్లి, ఫిబ్రవరి 24 (మనసులో మాట):**



నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతరలో కుల వివక్ష కారణంగా రెండు నెలల పసికందు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై బీసీ విద్యార్థి సంఘం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల మహిపాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దారుణానికి ఒడిగట్టిన నిందితులపై తక్షణమే హత్య కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం జగిత్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రజక కుటుంబానికి చెందిన చంద్రకళ తన కుటుంబంతో కలిసి మల్లన్న స్వామి దర్శనానికి వెళ్లగా అగ్రకులానికి చెందిన కొందరు వ్యక్తులు వారిని అడ్డుకోవడం హేయమైన చర్య అని మండిపడ్డారు.

**బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి**

దర్శన టికెట్ పేరుతో గొడవకు దిగి ఆ రెండు నెలల పసిపాపను కాలితో తొక్కడం వల్ల ఆ బిడ్డ ప్రాణాలు కోల్పోవడం అత్యంత దారుణమని మహిపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. కులం పేరుతో ఆలయ ప్రవేశాన్ని అడ్డుకోవడం రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని విమర్శించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కేవలం వివక్ష కేసుతో సరిపెట్టకుండా కఠినంగా శిక్షించాలని కోరారు. మృతి చెందిన పసిపాప కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే భారీ ఆర్థిక సాయం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కుల వివక్ష ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠినమైన చట్టాల అమలుకు శ్రీకారం చుట్టాలని మహిపాల్ పేర్కొన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆపబోమని ఆయన స్పష్టం చేశారు.

# ఉట్నూర్ ఐటీడీఏ చైర్మన్ పదవిపై ఉత్కంఠ

- జల్కే పాండురంగ్‌కు మద్దతు
- ఆదివాసీ బిడ్డకే ఐటీడీఏ బాధ్యతలు ఇవ్వాలని డిమాండ్
- ఆడే గజేందర్‌కు వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్ నాయకులు
- గిరిజన సమస్యలపై పాండురంగ్‌కు ఉన్న అవగాహనను కొనియాడిన నేతలు



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 24 (మనసులో మాట):**

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటీడీఏ చైర్మన్ పదవి అంశం ప్రస్తుతం జిల్లా రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అత్యంత కీలకమైన ఈ పదవిని ఆదివాసీ బిడ్డకే కేటాయించాలని పలువురు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బజార్ హత్నూర్ మండలం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ జల్కే పాండురంగ్‌కు ఈ బాధ్యతను అప్పగించాలని కోరుతూ బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు. గిరిజనుల సమస్యలను లోతుగా అర్థం చేసుకునే నాయకత్వం ప్రస్తుత తరుణంలో ఎంతో అవసరమని వారు అభిప్రాయపడ్డారు.

**అభివృద్ధి లక్ష్యంగా పాండురంగ్‌కు మద్దతు**

అడవి హక్కులు, భూమి సమస్యలు, విద్య, ఆరోగ్య రంగాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న సవాళ్లపై జల్కే పాండురంగ్‌కు పూర్తి అవగాహన ఉందని నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. ఆదివాసీ కుల సంఘాల తొమ్మిది తెగలకు మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నాయకత్వం వహించిన అనుభవం ఆయనకు ఉందని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి దిశానిర్దేశం చేసే ఈ పదవిలో ఆదివాసీ బిడ్డ ఉంటే ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరుతాయని, గిరిజనుల విశ్వాసం పెంపునకు ఇది ఎంతగానో దోహదపడుతుందని స్పష్టం చేశారు.

**ఉన్నత నాయకత్వ దృష్టికి సమస్యలు**

భూసమస్యల పరిష్కారం, ఉపాధి అవకాశాల సాధనలో పాండురంగ్ నిరంతరం పోరాటం చేస్తున్నారని నాయకులు వెల్లడించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఆడే గజేందర్ సానుకూలంగా స్పందిస్తూ, ఈ విషయాన్ని పార్టీ ఉన్నత నాయకత్వ దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లో పారదర్శకమైన పాలన అమలునకు, గిరిజన హక్కుల సాధనకు జల్కే పాండురంగ్ వంటి అనుభవం ఉన్న నేత అవసరమని పార్టీ కార్యకర్తలు నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

- మియాపూర్ పీఎస్ పరిధిలోని మదీనాగూడలో విషాదం
- రహదారి దాటుతుండగా ఢీకొట్టిన కూకట్పల్లి డిపో బస్సు
- ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయిన బాధితుడు



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 24 (మనసులో మాట):**

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మదీనాగూడలోని ప్రణామ్ ఆసుపత్రి ఎదురుగా ఓ వ్యక్తి రహదారి దాటుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నది. లింగంపల్లి నుంచి కూకట్పల్లి వైపు వెళ్తున్న కూకట్పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సదరు వ్యక్తిని బలంగా ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో తీవ్ర రక్తస్రావం కావడంతో బాధితుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు తదుపరి దర్యాప్తునకు శ్రీకారం చుట్టారు. మృతుడి వివరాల కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు.




# చందంపేట పాఠశాలలో విద్యార్థుల స్వయం పరిపాలన

## ఉపాధ్యాయులుగా మారిన చిన్నారులు

- డీఈఓ, ఎంఈఓ బాధ్యతలు చేపట్టిన సాత్విక్, అక్షిత
- ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేసిన హెచ్ఎం

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 24 (మనసులో మాట):**

చందంపేట ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా మారి పాఠశాల బాధ్యతలను ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల పెంపునకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు.

డీఈఓగా సాత్విక్, ఎంఈఓగా అక్షిత తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించి అధికారుల తీరును ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా లివాంత్ వ్యవహరించగా.. వేదశ్రీ, మోక్ష, ప్రతిష్ట, ప్రనోగ్న, సహస్ర, శ్రీనిధి, గణేష్, స్వామినాథ్, ప్రణీత్, నాగరాజ్ ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంచుకుని తరగతి గదుల్లో ఉపాధ్యాయుల వలె బోధించి అందరినీ ఆకట్టుకున్నారు.

ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించారు. ఉపాధ్యాయులు శ్రీధర్, శివప్రసాద్, సంతోష్, నవిత విద్యార్థులకు తగిన సూచనలు అందజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బోధనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు మెరుగునకు ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటామని ఉపాధ్యాయ బృందం తెలిపింది.

# నవజాత కవల శిశువులకు పునర్జన్మ

**పెద్దపల్లి మాతాశిశు ఆసుపత్రిలో అద్భుత చికిత్స**

**శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు ప్రాణదానం**

**సి.పి.ఏ.పి పరికరంతో మెరుగుపడిన శ్వాసక్రియ**

**వైద్య బృందం, ఎస్.ఎన్.సి.యు సిబ్బందిని అభినందించిన సూపరింటెండెంట్**



**పెద్దపల్లి, ఫిబ్రవరి 24 (మనసులో మాట):**

నెలలు నిండకముందే తక్కువ బరువుతో పుట్టి, శ్వాసకోశ ఇబ్బందులతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న కవల శిశువులకు పెద్దపల్లి మాతాశిశు ఆసుపత్రి వైద్యులు పునర్జన్మ ప్రసాదించారు. పట్టణానికి చెందిన ఒక మహిళ ఈ నెల 6న ప్రైవేటు ఆసుపత్రిలో కవలలకు జన్మనివ్వగా, వారు నెలలు నిండకుండానే పుట్టడం వల్ల ఊపిరి తీసుకోవడానికి తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. పరిస్థితి విషమించడంతో వెంటనే వారిని ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎస్.ఎన్.సి.యు విభాగంలో చేర్చి చికిత్స ప్రారంభించారు.

**వైద్యుల పర్యవేక్షణలో కోలుకున్న శిశువులు**

పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ వాసుదేవ రెడ్డి నేతృత్వంలో డాక్టర్ రవీందర్, డాక్టర్ అనూష రెడ్డి, డాక్టర్ రవి, డాక్టర్ సిరి చందన, డాక్టర్ మహేష్ బృందం శిశువులకు నిరంతరం వైద్య సేవలు అందించారు. శ్వాసక్రియ మెరుగుదల తీరునకు ప్రాధాన్యత ఇస్తూ సీ.పీ.ఏ.పీ అనే పరికరం ద్వారా నిరంతరం ఆక్సిజన్ అందించారు. ఇన్ఫెక్షన్ సోకకుండా పకడ్బందీ జాగ్రత్తలు తీసుకుంటూనే, అవసరమైన యాంటీబయాటిక్స్, గ్లూకోజ్ అందజేయడంతో శిశువులు క్రమంగా కోలుకున్నారు. ఆసుపత్రిలో లభించిన అత్యుత్తమ చికిత్స వల్ల చిన్నారుల ఆరోగ్యం నిలకడగా మారింది.

**బరువు పెంపునకు ప్రత్యేక శ్రద్ధ**

శిశువుల బరువు పెంపునకు తల్లి పాలు, కంగారూ మదర్ కేర్, మిల్క్ సప్లిమెంట్స్ వంటి ప్రత్యేక పద్ధతులను అనుసరించారు. దాదాపు 19 రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉన్న శిశువులు పూర్తి ఆరోగ్యంతో మంగళవారం డిశ్చార్జ్ అయ్యారు. ఆ తల్లికి చిన్నారుల సంరక్షణ తీరునకు సంబంధించిన పలు సూచనలను నర్సింగ్ సిబ్బంది అందజేశారు. ప్రతి నెల చెకప్ కోసం ఎప్పుడు రావాలో కూడా వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో కవల శిశువుల ప్రాణాలు కాపాడిన వైద్యులను, సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.

# సెమీస్‌లో ఇంగ్లాండ్

## టీ20 వరల్డ్ కప్ సూపర్-8లో పాకిస్తాన్‌పై ఇంగ్లాండ్ ఉత్కంఠ విజయం

**పాకిస్తాన్‌కు తప్పని నిరాశ**

**అద్భుత సెంచరీతో కదం తొక్కిన ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్**

**రెండు వికెట్ల తేడాతో గెలిచి సెమీ ఫైనల్‌లో అడుగు పెట్టిన తొలి జట్టుగా రికార్డు**

శ్రీలంకలోని పల్లెకెలె వేదికగా మంగళవారం (ఫిబ్రవరి 24) జరిగిన ఐసీసీ టీ20 వరల్డ్ కప్ సూపర్-8 మ్యాచ్‌లో పాకిస్తాన్ కు పరాభవం ఎదురైంది. ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో ఇంగ్లాండ్ రెండు వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. ఈ గెలుపుతో ఇంగ్లాండ్ జట్టు నేరుగా సెమీఫైనల్స్ లో అడుగుపెట్టిన తొలి జట్టుగా రికార్డు సృష్టించింది. ఛేదనలో ఆరంభంలోనే తడబడినప్పటికీ, ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ అజేయ సెంచరీతో చెలరేగి జట్టు గెలుపునకు ఒంటిచేత్తో మార్గం సుగమం చేశాడు.




**పల్లెకెలె, ఫిబ్రవరి 25:** టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్తాన్ నిర్ణీత ఇరవై ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి నూట అరవై నాలుగు (164) పరుగులు చేసింది. ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ కేవలం నలభై ఐదు బంతుల్లో అరవై మూడు పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. స్టార్ ఆటగాళ్లు బాబర్ ఆజం (25), ఫఖర్ జమాన్ (25) కాసేపు క్రీజులో నిలిచారు. చివర్లో షాదాబ్ ఖాన్ కేవలం 11 బంతుల్లో 23 పరుగులు చేసి ధాటిగా ఆడటంతో స్కోరు బోర్డు పరుగెత్తింది. ఇంగ్లాండ్ బౌలర్లలో లియామ్ డాసన్ మూడు వికెట్లు తీయగా.. జోఫ్రా ఆర్చర్, జేమీ ఓవర్టన్ తలా రెండు వికెట్లు పడగొట్టి పాక్ భారీ స్కోరు సాధించకుండా కట్టడి చేశారు.

### కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన బ్రూక్

లక్ష్య ఛేదనలో ఇంగ్లాండ్ జట్టుకు ఆరంభంలోనే భారీ షాక్ తగిలింది. పాక్ పేసర్ షాహీన్ అఫ్రిది (4/30) తన పదునైన బౌలింగ్‌తో ఇంగ్లాండ్ టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. యాభై ఎనిమిది పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన దశలో కెప్టెన్ హ్యారీ బ్రూక్ జట్టును ఆదుకున్నాడు. కేవలం యాభై ఒక్క బంతుల్లోనే పది ఫోర్లు, నాలుగు సిక్సర్లతో వంద పరుగులు చేసి చరిత్ర సృష్టించాడు. అతడికి తోడుగా విల్ జాక్స్ ఇరవై ఎనిమిది పరుగులు చేశాడు. బ్రూక్ ఆడిన ఈ వీరోచిత ఇన్నింగ్స్.. ఇంగ్లాండ్ జట్టు ఆత్మవిశ్వాస పెంపునకు ఎంతో దోహదపడింది. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో సెంచరీ సాధించిన తొలి కెప్టెన్‌గా బ్రూక్ రికార్డులకెక్కాడు.

### ఉత్కంఠగా చివరి ఓవర్లు

చివరి ఓవర్లలో పాక్ బౌలర్లు వరుసగా వికెట్లు తీసి మ్యాచ్‌ను మలుపు తిప్పే ప్రయత్నం చేశారు. బ్రూక్ ఔట్ అయిన తర్వాత ఇంగ్లాండ్ కాస్త తడబడింది. కానీ పంతొమ్మిదో ఓవర్ ముగిసేసరికి మ్యాచ్ ఉత్కంఠగా మారింది. ఆఖరి ఓవర్ మొదటి బంతికే ఆర్చర్ ఫోర్ కొట్టి లాంఛనం పూర్తి చేశాడు. ఈ విజయంతో ఇంగ్లాండ్ దర్జాగా సెమీస్‌కు చేరగా, పాకిస్తాన్ సెమీస్ ఆశలు సంక్లిష్టంగా మారాయి. తదుపరి మ్యాచ్‌లో శ్రీలంకపై తప్పక నెగ్గాల్సిన పరిస్థితుల్లోకి పాక్ నెట్టబడింది. ఇక ఇతర జట్ల (ముఖ్యంగా న్యూజిలాండ్) గెలుపోటములపై పాకిస్తాన్ భవితవ్యం ఆధారపడి ఉంది.

**సెమీస్ దారిని సంక్లిష్టం చేసుకున్న పాకిస్తాన్**






# బ్రిస్బేన్‌లో ఆసీస్ జయభేరి

## తొలి వన్డేలో తడబడ్డ భారత మహిళలు!

- ఆరు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఘనవిజయం
- 214 పరుగులకే కుప్పకూలిన టీమిండియా ఇన్నింగ్స్
- అర్ధ శతకాలతో ఆకట్టుకున్న మంధాన, హర్మన్‌ప్రీత్ కౌర్
- బంతితో మెరిసిన శ్రీ చరణి.. వన్డే సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఆసీస్

**బ్రిస్బేన్:** మహిళల టీ20 సిరీస్‌ను కైవసం చేసుకుని భీకర ఫామ్‌లో కనిపించిన భారత మహిళల జట్టు, వన్డే సిరీస్‌ను మాత్రం ఓటమితో ప్రారంభించింది. మంగళవారం (ఫిబ్రవరి 24) బ్రిస్బేన్‌లోని అలన్ బార్డర్ ఫీల్డ్ మైదానంలో జరిగిన తొలి వన్డేలో ఆతిథ్య ఆస్ట్రేలియా ఆరు వికెట్ల తేడాతో భారత్‌పై ఘనవిజయం సాధించింది. ఆలౌరౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన ఆసీస్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

### తడబడ్డ టాప్ ఆర్డర్.. మోసిన మిడిలార్డర్

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టుకు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే ఓపెనర్ ప్రతిక రావెల్ (0) డకౌట్‌గా వెనుతిరగ్గా, కాసేపటికే షఫాలీ వర్మ (4), జెమీమా రోడ్రిగెజ్ (8) కూడా పెవిలియన్ చేరారు. కేవలం 52 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ జట్టును వైస్ కెప్టెన్ స్మృతి మంధాన (58), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (53) బాధ్యతాయుతంగా ఆడి ఆదుకున్నారు. ఇద్దరూ అర్ధ శతకాలు సాధించి స్కోరు బోర్డును ముందుకు నడిపించారు. చివర్లో యువ ఆల్ రౌండర్ కాష్వీ గౌతమ్ (44 బంతుల్లో 43) మూడు సిక్సర్లతో చెలరేగడంతో టీమిండియా గౌరవప్రదమైన స్కోరు చేయగలిగింది. ఆసీస్ బౌలర్ల ధాటికి భారత్ 48.3 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా బౌలర్లలో ఆష్లే గార్డనర్ మూడు వికెట్లు తీయగా, మేగన్ షట్ రెండు వికెట్లు పడగొట్టింది. బ్యాటింగ్ చేస్తూ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మోకాలికి గాయం కావడం జట్టును కాస్త కలవరపెట్టింది.

### అలవోకగా ఛేదించిన ఆస్ట్రేలియా..

215 పరుగుల మోస్తరు లక్ష్య ఛేదనకు దిగిన ఆస్ట్రేలియాకు ఓపెనర్లు కెప్టెన్ అలిస్సా హీలీ (50), ఫోబ్ లిచ్ ఫీల్డ్ (32) శుభారంభం అందించారు. తొలి వికెట్‌కు 55 పరుగులు జోడించిన తర్వాత, భారత బౌలర్ శ్రీ చరణి వరుస బంతుల్లో లిచ్ ఫీల్డ్, జార్జియా వోల్ (0) వికెట్లు తీసి ఆసీస్‌ను కాస్త ఇబ్బంది పెట్టింది. అయితే ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన స్టార్ బ్యాటర్ బెత్ మూనీ (76) అద్భుతమైన ఇన్నింగ్స్‌తో అదరగొట్టింది. ఆమెకు తోడుగా అన్నాబెల్ సదర్లాండ్ (48 నాటౌట్) రాణించడంతో ఆసీస్ కేవలం 38.2 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 217 పరుగులు చేసి సునాయాసంగా గెలుపొందింది. బౌలింగ్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోయిన మిగతా భారత బౌలర్లు.. ఆస్ట్రేలియా బ్యాటర్లను కట్టడి చేయలేకపోయారు. అద్భుత ఇన్నింగ్స్ ఆడిన బెత్ మూనీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య రెండో వన్డే ఫిబ్రవరి 27న హోబార్ట్ వేదికగా జరగనుంది.

## మహిళల టీ-20 వరల్డ్ కప్

# షెడ్యూల్ విడుదల!

**జూన్ 12 నుంచి జులై 5 వరకు ఇంగ్లండ్ వేదికగా సమరం**

**తొలిసారిగా బరిలో పన్నెండు జట్లు.. పసికూన నెదర్లాండ్స్ ఎంట్రీ**

**జూన్ 14న దాయాది పాకిస్థాన్‌తో భారత్ తొలి పోరు**

**జులై 5న చారిత్రక లార్డ్స్ మైదానంలో ఫైనల్ మ్యాచ్**

అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఐసీసీ మహిళల టీ-20 వరల్డ్ కప్-2026 షెడ్యూల్ వచ్చేసింది. ఆతిథ్య దేశమైన ఇంగ్లండ్ వేదికగా జూన్ 12 నుంచి జులై 5 వరకు ఈ మెగా టోర్నీ జరగనుంది. ఈ మేరకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటించింది. గత టోర్నీలకు భిన్నంగా ఈసారి పన్నెండు జట్లు ట్రోఫీ కోసం పోటీ పడబోతున్నాయి.

### గ్రూపుల విభజన ఇలా..

మొత్తం పన్నెండు జట్లను ఐసీసీ రెండు గ్రూపులుగా విభజించింది. గ్రూప్-ఏలో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాతో పాటు భారత్, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ జట్లు చోటు దక్కించుకున్నాయి. ఈ మెగా టోర్నీలో ఆడడం నెదర్లాండ్స్ కు ఇదే తొలిసారి. ఇక గ్రూప్-బీలో ఆతిథ్య ఇంగ్లండ్ తో పాటు వెస్టిండీస్, న్యూజిలాండ్, శ్రీలంక, ఐర్లాండ్, స్కాట్లాండ్ జట్లు తలపడనున్నాయి.

### సమరం మొదలయ్యేది అక్కడే..

జూన్ 12న ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగే తొలి మ్యాచ్ లో ఆతిథ్య ఇంగ్లండ్ జట్టు శ్రీలంకతో తలపడనుంది. ఈ టోర్నీ కోసం ఇంగ్లండ్ లోని ఏడు ప్రతిష్టాత్మక మైదానాలను ఐసీసీ ఎంపిక చేసింది. ఎడ్జ్‌బాస్టన్, ఓల్డ్ ట్రాఫోర్డ్, హాంప్‌షైర్ బౌల్, హెడింగ్లే, బ్రిస్టల్ కౌంటీ గ్రౌండ్, ది ఓవల్, లార్డ్స్ మైదానాల్లో ఈ మ్యాచ్ లు జరగనున్నాయి.

### దాయాదితోనే టీమిండియా తొలి వేట..

భారత జట్టు తన తొలి మ్యాచ్ ను దాయాది పాకిస్థాన్ తో ఆడనుంది. జూన్ 14న ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత జూన్ 17న నెదర్లాండ్స్ తో, జూన్ 21న దక్షిణాఫ్రికాతో, జూన్ 25న బంగ్లాదేశ్ తో లీగ్ దశ మ్యాచ్ లు ఆడుతుంది. జూన్ 28న పటిష్టమైన ఆస్ట్రేలియాతో లార్డ్స్ వేదికగా భారత్ తన ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడుతుంది.

### భారత మ్యాచ్ ల పూర్తి షెడ్యూల్

జూన్ 14: భారత్ వర్సెస్ పాకిస్థాన్ (ఎడ్జ్‌బాస్టన్)
జూన్ 17: భారత్ వర్సెస్ నెదర్లాండ్స్ (హెడింగ్లే)
జూన్ 21: భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా (ఓల్డ్ ట్రాఫోర్డ్)
జూన్ 25: భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ (ఓల్డ్ ట్రాఫోర్డ్)
జూన్ 28: భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా (లార్డ్స్)




### సెమీస్, ఫైనల్ ఎక్కడంటే..

జూన్ 28తో లీగ్ దశ మ్యాచ్ లు ముగుస్తాయి. రెండు గ్రూపుల నుంచి పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన నాలుగు జట్లు సెమీ ఫైనల్ కు చేరుకుంటాయి. జూన్ 30న లండన్ లోని 'ది ఓవల్' మైదానంలో తొలి సెమీ ఫైనల్ జరుగుతుంది. జులై 2న అదే మైదానంలో రెండో సెమీ ఫైనల్ జరగనుంది. ఇక క్రికెట్ పుట్టినిల్లుగా భావించే 'లార్డ్స్' మైదానంలో జులై 5న విశ్వవిజేతను తేల్చే ఫైనల్ పోరు జరుగుతుంది.

